WWW.nindam.co.in
Andhrapradesh
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, ఫిబ్రవరి 08, 2024 | సంపుటి - 20 | సంచిక 151 | వెల - 6 | పేజీలు - 12

## 6,100 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

- 12వ తేదీ నుంచి పక్రియ ప్రారంభం
- 12వ నుంచి 22వ తేదీ మధ్య దరఖాస్తుల స్వీకరణ
- 24వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్
- వివరాలు వెల్లడిరచిన మంత్రి బొత్స

02

# 2.86 లక్షల కోట్లతో బడ్జెట్



### ఆఖరి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేన జగన్ ప్రభుత్వం

#### ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్ సభలో ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తన ఆఖరి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేసింది. ప్రస్తుతం సమావేశాల్లో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సభలో ప్రవేశ పెట్టారు. రెండు నెలల్లో ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రభుత్వ పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. ఇప్పటి వరకూ ఎవరూ చేయని పనులు వైసీపీ ప్రభుత్వం చేసిందని గర్వంగా చెబుతున్నానని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన అన్నారు.

- రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 30వేల 110 కోట్లు.
- మూలధన వ్యయం రూ.30వేల 530 కోట్లు.
- ద్రవ్యలోటు రూ.55వేల 817కోట్లు.
- రెవెన్యూ లోటు రూ.24వేల 758 కోట్లు.
- జీఎస్డీపీలో రెవెన్యూ లోటు 1.56శాతం
- జీఎస్డీపీలో ద్రవ్యలోటు 3.51శాతం.



**అమరావతి,ఫిబ్రవరి7(నినాదం న్యూస్):**

వార్షిక బ్జడెట్‌ను రూ.2లక్షల 86వేల 389కోట్లుతో సభ ముందుకు తీసుకొచ్చారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 30వేల 110 కోట్లుగా చూపించారు. మూలధన వ్యయం రూ.30వేల 530 కోట్లుగా చెప్పారు. ద్రవ్యలోటు రూ.55వేల 817కోట్లు ఉన్నప్పుట పేర్కొన్నారు. రెవెన్యూ లోటు రూ.24వేల 758 కోట్లు. జీఎస్డీపీలో రెవెన్యూ లోటు 1.56శాతం ఉంటే... జీఎస్డీపీలో ద్రవ్యలోటు 3.51శాతం ఉంది.

బడ్జెట్ ప్రసంగాన్ని మొదలుపెట్టే సమయంలో మహాత్మాగాంధీ సందేశంతో మొదలుపెట్టారు. గాంధీజీ, అబ్రహం లింకన్, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన ధ్యేయంగా జగన్ మోహన్ రెడ్డి పాలిస్తున్నారని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఏడు ప్రధాన లక్ష్యాలతో తమ ఐదేళ్ల పాలన సాగిందన్నారు. వాటిలో సాధించిన విజయాలను సభలో వివరించారు. ఐదేళ్లుగా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం తనకు దక్కిందన్న ఆయన.. మేనిఫెస్టోను సీఎం జగన్ పవిత్ర గ్రంథంగా భావించానన్నారు. సుపరిపాలన ఆంధ్ర, సామర్థ్య ఆంధ్ర, మహిళా మహారాణుల ఆంధ్ర, అన్నపూర్ణ ఆంధ్ర, సంక్షేమ ఆంధ్ర, సంపన్న ఆంధ్ర, భూభద్ర ఆంధ్రను సాధించామని చెప్పుకొచ్చారు. పాలనా పరమైన పునర్నిర్మాణంలో భాగంగా 13 కొత్త జిల్లాలు, 26 కొత్త రెవెన్యూ డివిజన్లు, పోలీసు డివిజన్లు ఏర్పాటు చేశామన్నారు. కొత్త రెవెన్యూ, పోలీసు డివిజన్లను కుప్పంలో కూడా ఏర్పాటు చేశామన్నారు. అందరికీ సమానంగా పాలన అందాలనే వికేంద్రీకరణ చేసినట్లు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.2356 కోట్లతో పనులు చేపట్టామన్నారు. సామర్థ్య ఆంధ్రా ద్వారా మానవ వనరులపై పెట్టుబడి పెడుతున్నామన్నారు. మానవ మూలధన అభివృద్ధికి గత ఐదేళ్లుగా

02

# ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబు

### పొత్తులపై పార్టీ నేతలతో భేటీ

**అమరావతి,ఫిబ్రవరి7(నినాదం న్యూస్):**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బుధవారం సాయంత్రం ఢల్లీకి చేరుకున్నారు. ఆయన బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో ఢల్లీ వెళ్లిన చంద్రబాబు.. అక్కడ విమానాశ్రయం నుంచి నేరుగా గల్లా జయదేవ్ నివాసానికి వెళ్లారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో భేటీ కానున్నారు. ఏపీలో రాజకీయ పరిస్థితులు, ఓటర్ల జాబితాలో అధికార పార్టీ చేస్తున్న అక్రమాలు, విపక్ష నేతలపై జరుగుతున్న దాడులు వంటి అంశాలపై చర్చ జరగనున్నట్లు సమాచారం.

02



## నేటినుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్
- కాళేశ్వర తదితర ప్రాజెక్టులపై చర్చించనున్న ప్రభుత్వం
- కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై ఎదురుదాడికి బిఆర్ఎస్ సిద్ధం
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- సమావేశాల నిర్వహణపై స్పీకర్ సమీక్ష
- మంత్రులు అందుబాటులో ఉండాలని సూచన

02



## రాజకీయ పట్టు పెంచుకుంటున్న షర్మిల

### వ్యూహాత్మకంగా ఎపి సమస్యలపై అడుగులు

- విభజన సమస్యలపై కేంద్రంతో పోరాడాలని సవాల్
- ఎపి సమస్యలపై తమతో కలసి రావాలంటూ పిలుపు
- అధికార, విపక్ష పార్టీలను నిలదీస్తూ లేఖలు
- ప్రత్యేక హోదాపై కలిసి డిమాండ్ చేద్దాం
- సీఎం జగన్, టీడీపీ అధినేతకు వైఎస్ షర్మిల లేఖ

**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజకీయ దూకుడు పెంచారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎపి రాజకీయాల్లో తన ప్రత్యేకతను చాటుకునే లా సమస్యలపై నిలదీస్తున్నారు. అందులో అధికార, విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతున్నారు. గత నెలలో పార్టీ బాధ్యతలు చేపట్టిన ఆమె.. ఒకవైపు పార్టీని పరుగులు పెట్టించడంతోపాటు, మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే.



05



## ఏపీ నుంచి అయోధ్యకు ప్రత్యేక రైలు

### జెండా ఊపి ప్రారంభించిన పురంధేశ్వరి

02

**అమరావతి:**

ఏపీలోని గుంటూరు రైల్వేస్టేషన్‌లో గుంటూరు నుంచి అయోధ్యకు వెళ్తున్న ప్రత్యేక రైలును ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి, జాతీయ కార్యదర్శి సత్య కుమార్, తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ఏపీ నుండి అయోధ్యకు వెళుతున్న మొదటి రైలు ఇదేనని.. వేలాది మంది భక్తులను అయోధ్యకు పంపిస్తున్న పుణ్యం ఏపీకి దక్కుతుందన్నారు. శ్రీరాముని చల్లని చూపు ఏపీపై ఉండాలన్నారు. అయోధ్యలో రాముని చరిత్ర ప్రతి ఒక్కరూ

# దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ కుయుక్తులు

### ఉత్తరం..దక్షిణం అంటూ విభేదాల సృష్టి

- మా రాష్ట్రం..మా టాక్స్..మా వనరులు అంటే ఎలా
- దేశంలో అస్థిరతను సృష్టించిందే కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్‌కు 40 సీట్లు రావాలని కోరుకుంటున్నా
- దేశాభివృద్ధితోనే రాష్టాల్ర అభివృద్ధి సాధ్యం
- రాష్టాల్రకు ఇతోధికంగా నిధులు అందిస్తున్నాం
- భారతరత్నను తమవాళ్లకే ఇచ్చుకున్న ఘనత వారిది
- రాహుల్ స్టార్టప్ పనిచేయదంటూ పరోక్ష వ్యాఖ్యలు
- గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత మాది
- రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం
- కాంగ్రెస్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ

05



## విశాఖ ఉక్కు... పోలవరం పడకేసినట్లే

- కేంద్రంతో ప్రత్యక్ష పోరుకు కదలని నేతలు
- పోలవరం నిధులపై నిలదీయలేని బేలతనం
- ప్రజా ఉద్యమాలను లక్ష్యంచేయని కేంద్రం

**విశాఖపట్టణం:**

ఎన్నికలకు మరో నెల మాత్రమే గడువు ఉంది. ఇప్పటికే రాజధాని రగడ అలాగే ఉండిపోయింది. పోలవరం పూర్తి కాలేదు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. అలాగే రాజధాని లేకుండా కాలం గడిపేశారు. దీనికితోడు విశాఖ ఉక్కు వ్యవహారంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మౌనం వహిస్తోంది. కేంద్రాన్ని నిలదీసే చర్యలకు పూనుకోవడం లేదు. అధికార, విపక్షాలు ఉమ్మడిగా కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నాయి. అందరిదీ అధికార యావ కావడంతో కేంద్రం విషయంలో గట్టిగా పోరాడలేకపోతున్నారు. ఈ విషయంలో కార్మికులు అలుపెరగని పోరాటం చేస్తున్నారు.

02

## ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి**

అలాగే, సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.కాగా, గత ఏడాది జులై 3న అమిత్ షా, జేపీ నడ్డాలతో చంద్రబాబు భేటీ అయ్యారు. 2018లో ఎన్డీయే నుంచి బయటికి వచ్చిన తర్వాత తొలిసారి గత ఏడాది జులైలో బీజేపీ పెద్దలతో భేటీ అయ్యారు చంద్రబాబు. ఇంతకాలం తరువాత మళ్లీ ఇప్పుడు ఆ ఇద్దరు కీలక నేతలతో టీడీపీ అధినేత భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. టీడీపీ, బీజేపీ కీలక నేతల భేటీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇరు పార్టీల మధ్య పొత్తు పొడుస్తుందన్న ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో ఈ భేటీపై అందరి దృష్టి పడిరది. ఇదిలావుంటే సీనియర్ నేతలతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బుధవారం ఉండవల్లి నివాసంలో సమావేశమయ్యారు. టీడీపీ ఏపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు రామానాయుడు, ఎమ్మెల్యే స్వామి తదితరులు అధినేతతో భేటీ అయ్యారు. చంద్రబాబు ఢల్లీ పర్యటన, బీజేపీతో పొత్తు తదితర అంశాలపై సీనియర్ నేతలతో టీడీపీ చీఫ్ చర్చించారు. ఇదే క్రమంలో సాయంత్రం చంద్రబాబు హస్తినకు పయనం అయ్యారు.

## ఏపీ నుంచి అయోధ్యకు ప్రత్యేక రైలు

**మొదటిపేజీ తరువాయి**

తెలుసుకోవాలన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం బీజేపీ కల అని.. దాన్ని నిజం చేసిన నాయకుడు ప్రధాని మోడీ అంటూ కొనియాడారు. ఎన్నో జన్మల పుణ్యఫలంతో ప్రధాని మోడీ ఈ ఆలయం నిర్మించగలిగారన్నారు. ఇదిలా ఉండగా.. పొత్తుల వ్యవహారం బీజేపీ అగ్రనాయకత్వం చూసుకుంటుందన్నారు. చంద్రబాబు ఎందుకు ఢల్లీ వెళ్తున్నారో మాకు తెలియదన్నారు. చంద్రబాబు ఢల్లీ వెళ్తున్నారనేది మీడియా చెబుతుంటే చూస్తున్నామన్నారు. ఎప్పుడు, ఎవరితో భేటీ అవ్వాలో పొత్తులు ఎవరితో పెట్టుకోవాలో బీజేపీ అగ్రనాయకత్వం చూసుకుంటుందని ఆమె వెల్లడిరచారు. జాతీయ స్థాయిలో జరిగే వ్యవహారాలపై మాకు అవగాహన ఉండదు%ౌ% అలాంటి విషయాలపై స్పందించడం సరికాదు, కొన్ని పరిమితులు ఉంటాయని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్య కుమార్ అన్నారు. రాష్ట్రంలో ఏం జరగబోతుందో మీరే చూస్తారని ఆయన మీడియాతో వెల్లడిరచారు. తినబోతూ రుచి అడగవద్దన్నారు. జరుగుతున్న ప్రచారాలు చూస్తే , మూడు నాలుగు రోజుల్లో పూర్తి క్లారిటీ వస్తుందన్నారు. రాష్ట్రం బాగుండాలి, రాష్ట్రంలో ప్రజా కంటక పాలన అంతం అవ్వాలి, ఆ నినాదంతోనే రాష్ట్ర బీజేపీ నాయకత్వం పనిచేస్తుందన్నారు.

## అద్భుతం జరిగేటప్పుడు అందరూ సహకరించాలి

### పవన్ కోసం నేను ఏమి చేయడానికైనా రెడీ

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

అమరావతి :

అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం అయ్యింది.. ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతం జరగబోతోంది.. అద్భుతం జరిగేటప్పుడు అందరూ సహకరించాలి.. పవన్ కల్యాణ్ కోసం నేను ఏమి చేయడానికి అయినా రెడీ అని ప్రకటించారు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు.. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గ జనసేన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైఎస్ జగన్, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర జాతికి ప్రమాదకరం అన్నారు. కరోనా వైరస్ తరువాత ప్రమాదకర వైరస్ వైసీపీనే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ వైరస్ కు జనసేన, టీడీపీయే అసలైన మందుగా అభివర్ణించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వ్యక్తిగత దూషణలు తప్ప.. ఈ ప్రభుత్వంలో అభివృద్ధి లేదని దుయ్యబట్టారు నాగబాబు.. భూ కబ్జాల కోసం రాజధాని అన్నారా..!? అని ప్రశ్నించారు. యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అద్భుతం జరిగేటప్పుడు అందరూ సహకరించాలి. పవన్ కోసం నేను ఏమి చేయడానికి అయినా రెడీ అని వెల్లడిరచారు. పవన్ కల్యాణ్ కు ఓటు వేసే ముందు మమ్మల్ని చూసి కాకుండా.. భావితరాల భవిష్యత్‌ను, మీ బిడ్డలను చూసి ఓటేయ్యండి అని పిలుపునిచ్చారు. అధికార, అహంకారంతో ఉన్న వైసీపీని గద్దె దించాల్సిందే అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్‌నే అక్కడ ప్రజలు ఓడిరచారు.. అలాంటిది ఎటువంటి అభివృద్ధి చేయని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారా? అని ప్రశ్నించారు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు.

## ఇడి కేసులో కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు

### 17న హాజరు కావాలని ఆదేశించిన రౌస్ ఎవెన్యూ కోర్టు

న్యూఢిల్లీ: ఎక్సైజ్ పాలసీ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఐదుసార్లు తమ సమన్లును బేఖాతారు చేశారంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన ఫిర్యాదుపై ఢల్లీ రౌస్‌ఎవెన్యూ కోర్టు బుధవారం నాడు ఆదేశాలిచ్చింది. ఫిబ్రవరి 17న హాజరుకావాలంటూ కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది. ఢల్లీ కోర్టు ఆదేశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. కోర్టు ఆదేశాలను అధ్యయనం చేస్తున్నామని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపింది. చట్టవిరుద్ధంగా ఈడీ ఇచ్చిన ఆదేశాలను కోర్టుకు వివరిస్తామని తెలిపింది. కాగా, అరవింద్ కేజ్రీవాల్ ఇంతవరకూ ఐదుసార్లు ఈడీ సమన్లు ఇచ్చినా గైర్హాజరయ్యారు. 2023 నవంబర్ 2, 2023 డిసెంబర్ 22, 2024 జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరి 2 తేదీల్లో ఈడీ ఈ సమన్లు ఇచ్చింది. కేజ్రీవాల్ గైర్హాజరుపై రౌస్ ఎవెన్యూ కోర్టుకు ఈడీ ఫిర్యాదు చేయడంతో అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా ఆ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని కేజ్రీవాల్‌కు తాజా సమన్లు పంపారు. రౌస్ అవెన్యూ కోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో కేజ్రీవాల్ ముందు రెండు ఆప్షన్లు ఉన్నట్టు చెబుతున్నారు. కోర్టు ఆదేశాలను సవాల్ చేయడం కానీ, వ్యక్తిగత హాజరు నుంచి కోర్టును మినహాయింపు కోరడం కానీ చేయాల్సి ఉంటుందని అంటున్నారు.

# 2.86 లక్షల కోట్లతో బడ్జెట్



**మొదటిపేజీ తరువాయి**

ప్రాధాన్యతా క్రమంలో పెట్టుబడి పెట్టినట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానాంశాలు పరిశీలిస్తే... ప్రభుత్వ నడవడానికి అనుకూలంగా ఉండేలా ఈ బడ్జెట్ తీసుకొచ్చారు.

పాలనా వికేంద్రీకరణ` గడప వద్దకే పాలన అన్న కాన్సెప్టులో ప్రజల సాధికారత, వికేంద్రీకరణ సుపరిపాలనకు ముఖ్యమైనవి. వీటిని ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు చాలా చర్యలు తీసుకున్నాం. గ్రామస్థాయి నుంచి పాలన పటిష్ట పరచడానికి చర్యలు తీసుకున్నాం. వికేంద్రీకరణలో భాగంగా పోలీసు, జిల్లా పునర్వవస్థీకరణెళి కాకుండా మరెన్నో చర్యలు తీసుకున్నాం అన్నారు. 2023`24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ వ్యయం కోస సంవరించిన అంచనాలు 2,28,237,77 కోట్లు అయితే మూల ధన వ్యయం కోసం 27,308.12 కోట్లు, రెవెన్యూ లోటు దాదాపు 31,534.94 కోట్లు, అదే కాలానికి ద్రవ్య లోటు దాదాపు 60,153.59 కోట్లు, ఇది జీఎస్‌డీపీలో వరుసగా 2.19 , 4.18 శాతంగా ఉన్నాయి. 2024`25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,86, 389 కోట్లతో ఓటాన్ అకౌంట్ బ్జడెట్‌ను ప్రవేశపెట్టింది. రూ. 2,30,110 కోట్లు రెవెన్యూ వ్యయం, రూ.30,530 కోట్ల మూలధన వ్యయంగా పేర్కొంది. రూ.24,758 కోట్ల రెవెన్యూ లోటు, రూ.55,817 కోట్ల ద్రవ్యలోటు ఉన్నట్లు తెలిపింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.51 శాతం ద్రవ్యలోటు, జీఎస్‌డీపీలో రెవెన్యూలోటు 1.56 శాతమని ఆర్థిక బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. లక్ష35వేల మంది ఉద్యోగాలతో గ్రామ సచివాలయాల ఏర్పాటు చేశామన్నారు. రెండున్నర లక్షల మంది వాలంటీర్లతో గడపగడపకూ పాలన అందుతుందన్నారు. ప్రతి విద్యార్థికి టోఫెల్ ధృవీకరణ పత్రం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, విద్యా ప్రమాణాల మెరుగు కోసం 9,52,927 ట్యాబ్‌లను పంపిణీ, 34.30లక్షల మంది విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచామన్నారు. వెయ్యి స్కూళ్లలో సీబీఎస్‌ఐ సిలబస్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్, వైస్సార్ లాంటి దార్శనికుల ఆలోచనతో ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. రాష్ట్ర ష్ట్ర సమస్యల్ని పాత, మూసపద్ధతులతో కాకుండా సరికొత్త విధానాల్ని అవలంభించామన్నారు. పాలనా వికేంద్రీకరణతో పౌరసేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. పాలనా విభాగాలను పునర్వవస్థీకరించి అన్ని వర్గాల వారికి సాధికారత అందించామని చెప్పారు. విద్యార్థులను ప్రపంచస్థాయి పోటీకి సిద్ధం చేసేలా పాఠశాల్లలో ఇంగ్లిష్ మీడియాన్ని ప్రవేశపెట్టామన్నారు. వెయ్యి పాఠశాలల్లోని 4,39,395 మంది విద్యార్థులను సీబీఎస్‌ఈ పరిధిలోకి తీసుకువచ్చినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ పాఠ్యప్రణాళిక, ప్రతీ విద్యార్థికి టోఫెల్ ధ్రువీకరణ పత్రాన్ని అందించేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొత్త పారిశ్రామిక విధానంతో సంపన్న ఆంధ్రా..రీసర్వే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాలతో భూభద్ర ఆంధ్రాగా ఆంధప్రదేశ్ మారిందని తెలిపారు. ఇప్పటి వరకూ ఎవరూ చేయని పనులు జగన్ ప్రభుత్వం చేసిందని పేర్కొన్నారు. సుపరిపాలన ఆంధ్ర, సామర్థ్య ఆంధ్ర, మహిళా మహారాణుల ఆంధ్ర, అన్నపూర్ణాంధ్ర, సంక్షేమాంధ్ర, సంపన్న ఆంధ్ర, భూభద్ర ఆంధ్రను సాధించామన్నారు. కొత్త రెవెన్యూ, పోలీస్ డివిజన్లను కుప్పంలోనూ ఏర్పాటు చేశామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.2356 కోట్లతో పనులు చేపట్టామన్నారు. సామర్థ్య ఆంధ్రా ద్వారా మానవ వనరులపై పెట్టుబడి పెడుతున్నామని, మానవ మూలధన అభివృద్ధికి ఐదేళ్లుగా ప్రాధాన్యతాక్రమంలో పెట్టుబడి ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ట్యాబ్‌లను అందించడం ద్వారా బోధన, అభ్యాస ఫలితాలు మెరుగయ్యాయన్నారు. నాల్గో తరగతి నుంచి 12వ తరగతి వరకు 34.30లక్షల మంది విద్యార్థులు మరింత ప్రతిభావంతులయ్యారన్నారు. నాడు నేడు ద్వారా ఐదేళ్లలో 99.81శాతం పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు అందించామన్నారు. మొత్తం రూ.7,163 కోట్లు ఖర్చు చేశామన్నారు. సంపూర్ణ పోషణ, గోరుముద్ద పథకాల ద్వారా పోషణా లోపాన్ని 2023 నాటికి 6.84 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. విదేశీ విద్యా దీవెన ద్వారా 1,858 మంది విద్యార్థులకు ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకున్నామని బుగ్గన వివరించారు.

### బిసి సంక్షేమానికి పెద్దపీట

**ఏకంగా రూ.71,740 కోట్లు కేటాయింపు**

2024`25 ఆర్థిక సంవత్సరానికిగాను అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఇందులో ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేస్తూనే అభివృద్ధికి కూడా భారీగా నిధులు కేటాయించింది. బీసీ సంక్షేమానికి ఏకంగా రూ.71,740 కోట్లు కేటాయించి రికార్డు సృష్టించింది. బీసీల కోసం ఇప్పటికే ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్లకు ప్రభుత్వం ఈ బ్జడెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించింది. రూ.20 వేల కోట్లతో రాష్ట్రంలో నాలుగు ఓడ రేవుల నిర్మాణం చేపట్టనున్నట్లు బ్జడెట్‌లో ప్రకటించారు. కొత్తగా నిర్మించనున్న ఈ ఓడ రేవుల ద్వారా 75 వేల మంది కొత్తగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో తాగునీటి పథకాలు ఏర్పాటు చేయనున్నారు. వీటికి గాను ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 10,107 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో10 కొత్త మెడికల్ కాలేజీలు, బోధనాస్పత్రులు, నాలుగు ఇతర ఆస్పత్రులు, మూడు నర్సింగ్ కాలేజీల ఏర్పాటుకు బ్జడెట్‌లో నిధులు కేటాయించారు.

### డోన్‌లో హార్టికల్చరల్ పుడ్ ప్రాసెసింగ్ పాలిటెక్నిక్ కాలేజ్

సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం ఉదయం సమావేశమైన రాష్ట్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 2024`25 ఆర్థిక సంవత్సరానికిగాను ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదించడంతో పాటు పలు ఇతర నిర్ణయాలు తీసుకుంది.

నంద్యాల జిల్లా డోన్‌లో కొత్తగా హార్టికల్చరల్ పుడ్ ప్రాసెసింగ్ పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. డాక్టర్ వైఎస్‌ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ ఈ హార్టీకల్చరల్ పాలిటెక్నికల్ కళాశాల పని చేయనుంది.

దీంతో పాటు డోన్‌లో వ్యవసాయం రంగంలో రెండేళ్ల డిప్లొమా కోర్సుతో వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ పరిధిలో ఈ కాలేజీ పనిచేయనుంది. ఆంధప్రదేశ్ ప్రైవేట్ యూనివర్సిటీస్ (ఎస్టాబ్లిస్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్ 2016కు సవరణలు చేయడం ద్వారా బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరిలో మూడు ప్రైవేట్ యూనివర్శిటీలకు కేబినెట్ అనుమతిచ్చింది.

అన్నమయ్య జిల్లా రాజంపేటలో అన్నమాచార్య యూనివర్శిటీ, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో గోదావరి గ్లోబల్ యూనివర్శిటీ, కాకినాడ జిల్లా సూరంపాలెంలో ఆదిత్య యూనివర్శిటీల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటు గవర్నర్ ప్రసంగానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

## ఢిల్లీ వేదికగా హీటెక్కిన కర్ణాటక రాజకీయం

న్యూఢిల్లీ: కర్ణాటక రాజకీయాలు దేశ రాజధాని ఢల్లీ వేదికగా హీటెక్కాయి. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం పక్షపాతం చూపిస్తోందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రభుత్వం ఆరోపించింది. దీంతో ఢల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ సారథ్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆందోళనలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేంద్రం తీరును ఎండగడుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. మరోవైపు కాంగ్రెస్‌కు కౌంటర్‌గా ఢల్లీ, కర్ణాటకలో బీజేపీ కూడా నిరసనలకు దిగింది. కేంద్రం ఇస్తున్న నిధులను కాంగ్రెస్ దుర్వినియోగం చేస్తోందని బీజేపీ ఆరోపించింది. సిద్ధరామయ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్నదాతలను ఆదుకోవడంలో సర్కార్ పూర్తిగా విఫలమైందని బీజేపీ నేతలు ధ్వజమెత్తారు. ఆందోళనలో భాగంగా బీజేపీ శ్రేణులు కర్ణాటకలో దూకుడుగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి కార్యాలయానికి తాళాలు వేసేందుకు ప్రయత్నించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆందోళనకారులను అదుపు చేసేందుకు వాటర్ ఫిరంగులు ఉపయోగించారు. ఈ సందర్భంగా బీజేపీ-పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు నిరసనలు తెలుపుతూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారని బీజేపీ ఆరోపించింది. ఇదిలా ఉంటే ఆర్థిక కేటాయింపులు, పన్నుల కేటాయింపుపై కేంద్రం-కాంగ్రెస్ సర్కార్ మధ్య గత రోజులుగా మాటల యుద్ధం నడుస్తోంది. నిరసనలు ఇంతటితో ముగుస్తాయా? లేదంటే సార్వత్రిక ఎన్నికల వరకు కొనసాగుతాయో వేచి చూడాలి.

## విశాఖ సెంట్రల్ జైలులో ఖైదీ అనుమానాస్పద మృతి

విశాఖ : విశాఖపట్నం సెంట్రల్ జైలులో ఓ గిరిజన ఖైదీ అనుమానాస్పద స్థితిలో మృతిచెందడం కలకలం రేపుతోంది.. మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు కుటుంబ సభ్యులు, బంధువులు.. అసలు పోలీసులే కొట్టి చంపారంటూ బంధువులు ఆరోపిస్తున్నారు.. తమకు న్యాయం చేయాల్సిందేనంటూ కేజీహెచ్ లో ఆందోళనకు దిగారు.. తమ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తమకు న్యాయం చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు గిరిజనులు.

## నేటినుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 7(నినాదం న్యూస్):**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటినుంచి అంటే ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు గవర్నర్ తమిళిసై ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. గవర్నర్ ప్రసంగానికి సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపింది. గవర్నర్ ప్రసంగం తర్వాత ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే ఇరిగేషన్ శాఖకు సంబంధించి ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయనుంది. అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణ నివేదిను సభలోఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు నీటి ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే అంశం సైతం ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల నిర్వహరణపై సభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ కమిటీ హాల్ లో ప్రభుత్వ విప్‌లతో చర్చరించారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇదిలా వుంటే కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై విపక్ష బిఆర్‌ఎస్ యుద్ధానికి సిద్ధం అవుతోంది. దీంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా సానున్నాయి. గత ప్రభుత్వ అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్ పెట్టనుంది. దీంతో కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ఇన ముందుకు తెచ్చి తిప్పికొట్టాలన్నది బిఆర్‌ఎస్ వ్యూహంగా ఉంది.

**కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**

గురువారం నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై శాసన సభ మీటింగ్ హాల్లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు త్వరితగతిన అందించాలని సూచించారు. సమావేశాల సమయంలో సంబంధిత అధికారులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మండలి షిఫ్టింగ్ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకునేలా శాసనసభ వ్యవహారాల మంత్రి తోడ్పాటు అందించాలని గుత్తా కోరారు. భద్రత, రక్షణ వ్యవహారాల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశాల సమయంలో ధర్నాలు, ర్యాలీల అనుమతి విషయంలో ఆచితూచి చర్యలు చేపట్టాలని సూచించారు.

ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమావేశాలు నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పట్లు ఆయా విభాగాల అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని అధికారులను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యుల ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ.. సమావేశాలు జరుగుతున్న సమయంలో మంత్రులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అసెంబ్లీ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మండలి, శాసన సభకు ఎన్నికైన నూతన సభ్యులకి ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలన్నారు. శాసనసభ సమావేశాల సమయంలో అన్ని విభాగాలను కోఆర్డినేట్ చేసేందుకు, త్వరితగతిన సమాధానాలు సభ్యులకు అందించేందుకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ సమావేశాల్లో మంత్రులకు సబ్జెక్టుల వారీగా బాధ్యతలు ఇస్తున్నామని, సభ్యుల ప్రశ్నలకు వీలైనంత త్వరగా సమాధానాలు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కు సూచించారు. ప్రోటోకాల్ విషయంలో తప్పిదాలు జరగవద్దని, గతంలో ప్రోటోకాల్ విషయంలో తాను కూడా బాధితుడిని అని మంత్రి శ్రీధర్ బాబు గుర్తుచేసుకున్నారు.

మండలిని అసెంబ్లీ ప్రాంగణంలో కు త్వరితగతిన షిఫ్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కారం చెయ్యాలని చీఫ్ సెక్రటరీ, అసెంబ్లీ సెక్రటరీని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కొత్త సభ్యుల కోసం సమావేశాల తర్వాత రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, భద్రతపై సమక్షలో.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, అసెంబ్లీ కార్యదర్శి నరసింహచార్యులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫైనాన్స్

# 6,100 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ :**

ఆంధప్రదేశ్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల అయ్యింది. మొత్తం 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను బుధవారం మధ్యాహ్నం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సచివాలయం నుంచి విడుదల చేశారు. ఈ నెల 12వ తేదీ నుంచి పక్రియ ప్రారంభం అవుతుందని.. ఏప్రిల్ 7వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. ఏపీ డీఎస్సీ నోటిఫికేషన్ వివరాల్ని మంత్రి బొత్స మీడియాకు వివరించారు. రాష్ట్రంలో 2024 డీఎస్సీని ప్రకటిస్తున్నాం. ఏడు మేనేజ్ మెంట్ల పరిధిలో 6100 పోస్టులతో డీఎస్సీని ప్రకటిస్తున్నాం. మెగా డీఎస్సీలో.. మొత్తం పోస్టుల్లో 2,299 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 2,280 ఎస్‌జీటీ పోస్టులు, 1,264 టీజీటీ పోస్టులు, 215 పీజీటీ పోస్టులు ఉన్నాయి. ఈ నెల 12వ తేదీ నుంచి డీఎస్సీ పక్రియ ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ 7వ తేదీతో ముగుస్తుంది. విద్య మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత. మా ప్రభుత్వం ఈ అయిదేళ్లలో రూ.73 వేల కోట్లు విద్య పై ఖర్చు చేసిందని మీడియాకు మంత్రి బొత్స తెలిపారు. నెల 12వ తేదీ నోటిఫికేషన్ రిలీజ్‌తో డీఎస్సీ పక్రియ ప్రారంభం అవుతుంది. ఆన్‌లైన్‌లో 12వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. 24వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్ రాసేందుకు అభ్యర్థులకు వీలు కల్పిస్తారు. మార్చి 5వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మార్చి 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రెండు సెషన్స్‌లో డీఎస్సీ పరీక్షలు ఉంటాయి. మార్చి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదల అవుతుందని.. ఏప్రిల్ 1వ తేదీన కీలో అభ్యంతరాలపై స్వీకరణ ఉంటుందని.. ఆ వెంటనే ఏప్రిల్ 2వ తేదీన ఫైనల్ కీ విడుదల చేస్తామని చెప్పారు. ఏప్రిల్ 7వ తేదీన డీఎస్సీ ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. మొత్తం ఖాళీల్లో ఎస్జీజీ`2280 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్`2299 పోస్టులు, టీజీటీ`1264 పోస్టులు, పీజీటీ`215 పోస్టులు, ప్రిన్సిపల్`42 పోస్టులు ఉన్నాయి. ఈసారి కొత్తగా 12ఏళ్ల క్రితం తొలగించిన అప్రెంటిస్‌షిప్ విధానాన్ని తీసుకురానున్నారు. రాత పరీక్షలో ఎంపికైన టీచర్లకు రెండేళ్లపాటు గౌరవవేతనానికి విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. రెండేళ్ల తర్వాత పూర్తిస్థాయి స్కేల్ వస్తుంది. కంప్యూటర్ ఆధారిత విధానంలో టెట్, డీఎస్సీ పరీక్ష నిర్వహించనున్నారు. అప్రెంటిస్‌షిప్ సమయంలో ఎవరైనా ఏపీ ఉద్యోగుల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ప్రభుత్వం భావిస్తే వారి అప్రెంటిస్‌షిప్ సమయాన్ని పెంచే అవకాశం ఉంటుంది.ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ టీసీఎస్‌తో ఒప్పందం కుదుర్చుకోనుంది. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు పేపర్`1, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పేపర్`2 విడివిడిగా టెట్ నిర్వహిస్తారు. ఎస్జీటీ పోస్టులకు డీఈడీ లేదా నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ చదివిన వారు మాత్రమే అర్హులు. టెట్ రాసేందుకు ఓసీలకు ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 45 శాతం మార్కులు ఉండాలి. స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులైన అభ్యర్థులకు డిగ్రీలో అర్హత మార్కులు 40 శాతంగా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీన్ని ఈ ఒక్కసారికే అనుమతించింది. గత ప్రభుత్వంలో 2018లో చివరిసారిగా డీఎస్సీ నిర్వహించారు. అప్పుడు మొత్తం 7,902 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా.. మొత్తం 6.08 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో ఎస్జీటీ పోస్టులకు బీఈడీ చేసిన వారికి అర్హత కల్పించినందున ఈ పోస్టులకు డీఎస్సీ, టెట్ కలిపి 100 మార్కులకు నిర్వహించారు. టీజీటీ వారికి ఆంగ్ల భాషలో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. ఈసారి టెట్, డీఎస్సీ విడివిడిగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. టెట్, డీఎస్సీ రెండిరటికి దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యేనాటికి ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. నాలుగు సంవత్సరాలుగా నోటిఫికేషన్ విడుదల చేస్తారని స్టడీ సెంటర్లలో ఉంటూ సన్నద్ధం అవుతున్నామని విద్యార్థులు ఆవేదన వెలిబుచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నారు. నోటిఫికేషన్ ఇవ్వని పక్షంలో వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఓడిరచేందుకు నిరుద్యోగులంతా ఏకమవుతారని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీని విడుదల చేయకుంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మెగా డీఎస్సీపై మంత్రి బొత్స సత్యనారాయణ రోజుకో మాట మాట్లాడుతున్నారని జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో హేతుబద్ధీకరణ పేరుతో 2000 స్కూళ్లను మూసివేసారని 15 వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేశారని వారు మండిపడుతున్నారు.తక్షణం మెగా డీఎస్సీ ఇవ్వాలన్నారు. ఏపీలో 40 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇటీవల కేంద్ర ప్రభుత్వం వెల్లడిరచడంతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

నినాదం



# తెల్ల రేసన్ కార్డుతో పథకాలకు లంకె

**ప్రభుత్వ తీరును తప్పు పట్టిన బిజెపి నేత బండి**

**బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిక**

కరీంనగర్ : తెల్ల రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఇప్పుడు మెలికలు పెడుతున్నారని మండిపడ్డారు. బుధవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు రాకముందే ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే.. పథకాలు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పథకాల అమలులో కొర్రీలు పెట్టకూడదన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గాలు చేసిందని.. ప్రజలను మోసం చేసిందని..కాంగ్రెస్ గత ప్రభుత్వంలా చేయొద్దని బండి సంజయ్ సూచించారు. ఇదే సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌పై బండి సంజయ్ మండిపడ్డారు. భాష పట్ల నేతలు హద్దుల్లో ఉండాలని సూచించారు. సీఎంను చెప్పుతో కొడతా అనడం తప్పని, ఇంతకంటే సిగ్గు చేటు ఉంటుందా అని ప్రశ్నించారు. ఈనెలలోనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వస్తోంది. ఈలోపే కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు బండి సంజయ్. షెడ్యూల్ వచ్చేదాకా జాప్యం చేసి తప్పించుకునే యోచనలో కాంగ్రెస్ ఉందంటూ ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు బండి. హామీల అమలుపై దృష్టి మళ్లించాలని కాంగ్రెస్ చూస్తుంటే.. గత ప్రభుత్వ తప్పిదాలు బయటకు రాకుండా ప్రజల దృష్టి మళ్లించాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కృషి

**800మందికి కారుణ్య నియామకాలు**

**మహాలక్ష్మితో ఆక్యుపెన్సీ పెరిగిందన్న పొన్నం**

హైదరాబాద్ : టీఎస్ ఆర్టీసీ ప్రజల సంస్థ అని, అందులో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద 800 మందికిపైగా నియామకాలు ఇవ్వడం జరుగుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్‌లో టీఎస్ ఆర్టీసీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం, ఆర్టీసీ ఎండీ వీ.సీ. సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇది నిరంతర ప్రక్రియ అని, అందులో భాగంగా ఈరోజు కొంతమంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్టీసీ సంస్థను తిరిగి తెలంగాణ ప్రజలకు నంబర్ 1 రవాణా సంస్థగా ఉంచే ప్రయత్నం జరుగుతోందన్నారు. గతంలో కరోనా, సమ్మె కారణంగా ఆర్టీసీకి పలు సమస్యలు ఏర్పడ్డాయని, వాటన్నిటిని అధిగమించడానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటుందని మంత్రి పొన్నం అన్నారు. నూతనంగా మహాలక్ష్మి కార్యక్రమం ద్వారా ఉచితంగా మహిళలకు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 14 న్నర కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. అక్యూపెన్సీ రేషియో బస్ స్టాండ్‌లు ఖాళీగా ఉన్న పరిస్థితి నుంచి బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణం చేస్తున్న సందర్భంలో నూతన బస్సుల కొనుగోలు, నూతన సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేబినెట్ సహకారంతో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మార్గదర్శకంలో ముందుకు వెళుతున్నామని, ప్రజలంతా సహకరించాలని కోరారు. ఆర్టీసీ మనందరిదని దానిని కాపాడుకోవాలన్నారు. ఆర్టీసీని ముందుకు తీసుకుపోవడంలో అందరి సలహాలు కోరుతూ ఆర్టీసీ సంస్థను ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్పులు చేర్పులు చేసే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# విజయసాయి ఓ రాజకీయ అజ్ఞాని

**మండిపడ్డ కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్**

హైదరాబాద్ : వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి.. పెద్ద రాజకీయ అజ్ఞాని అంటూ తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ఫైర్ అయ్యారు. ఎంపీ విజయసాయి రెడ్డి రాజ్యసభలో మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఆ పార్టీ ఎక్కువ రోజులు అధికారంలో ఉండదని అన్నారు. విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా అద్దంకి దయాకర్ స్పందిస్తూ.. తెలంగాణ ప్రభుత్వంపై ఇంత అక్కసు ఎందుకు విజయసాయిరెడ్డి.. దివాలాకోరువా?.. మోదీ బానిసవా? అంటూ మండిపడ్డారు. జగన్ ప్రభుత్వంపై మేం కూడా కామెంట్ చేయగలమని, షర్మిల వల్ల ఏపీలో కాంగ్రెస్ బలం పెరుగుతుందనే ఇంత అక్కసు వెల్లగక్కుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రం విడిపోకపోతే జగన్ ముఖ్యమంత్రి అయ్యేవాడా?.. బానిసత్వంతో మోదీని జొకడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే ఏపీకి సమస్యలు రాకుండా రేవంత్ చూసుకుంటారని దయాకర్ అన్నారు

# ఎయిర్‌పోర్టు తరహాలో సికింద్రాబాద్ అభివృద్ధి

**రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కిషన్ రెడ్డి**

హైదరాబాద్ : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ను అత్యంత అధునాతనంగా తీర్చి దిద్దుతున్నామిన, ఎయిర్‌పోర్టును తలదన్నేలా ఉంటుందని, అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రూ. 750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి జరుగుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయ తరహాలో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మల్టీ లెవల్ పార్కింగ్, విశ్రాంతి గదులు, రూఫ్ టాప్ రైల్వే ట్రాప్ ప్లాట్ ఫారమ్స్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. చాలా తక్కువ సమయంలో వేగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్ పోర్ట్ తరహాలో కొత్త స్టేషన్ రూపు దిద్దుకుంటుందని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేస్తున్నారన్నారు. 2025 నవంబర్ నాటికి పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, అది కూడా త్వరలోనే పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే ఆ ప్రాంతాల దగ్గర కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ 22 లిఫ్టులు 30కి పైగా ఎస్కలేటర్లు అందుబాటులోకి వస్తాయని, ప్రయాణికులు నేరుగా స్టేషన్‌లోకి రావడానికి బయటికి వెళ్ళడానికి గగనతలం నుండే ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందన్నారు.

# మేడారంలో జనజాతర సందడి



**కన్నెపల్లిలో గుడిమెలిగే పండగ ప్రారంభం**

**గిరి జాతరకు భారీగా తరలిరానున్న భక్తజనం**

ములుగు : ములుగు జిల్లా మేడారంలోని కన్నెపల్లిలో గుడిమెలిగే పండుగ ప్రారంభమైంది. మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలో సారలమ్మ ఆలయాల్లో పూజారుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారం మహాజాతర ప్రారంభానికి నాందిగా గుడిమెలిగే పండుగ చేస్తామని పూజారులు తెలిపారు. గుడిమెలిగే పండుగలో భాగంగా సమ్మక్క, సారలమ్మ ఆలయాల పైకప్పులను గడ్డితో పూజారులు కప్పారు. సమ్మక సారలమ్మ జాతర ఉండడంతో భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. భక్త జనసందోహంతో మేడారం సందడిగా మారనుంది. పెద్ద ఎత్తున్న బంగారాన్ని సమ్మక సారలమ్మకు భక్తులు సమర్పిస్తుంటారు. ప్రభుత్వం కూడా సదుపాయాలు కల్పించి, భక్తులకు ఇబ్బదులు రాకుండా చేస్తోంది. రెండేళ్ల కోమారు జరగే సమ్మక్క, సారలమ్మ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా ఘనతను చాటుకోనుంది. ఉత్తరాదిలో జరిగే కుంభమేళాకు తీసిపోని విధంగా ప్రజలు ఈ జాతరను ఆరాధిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తజనులు పోటెత్తుతున్న తీరు చూస్తుంటే మేడారంనకు ఉన్న ప్రత్యేకత వేరుగా చెప్పనక్కరలేదు. రెండేళ్లకు ఒకసారి వచ్చే జాతర కావడంతో పాటు తెలంగాణ గిరిజన జాతర కావడంతో ప్రపంచ గుర్తింపు దక్కింది..మేడారం ఉత్సవానికి జాతీయ హోదా రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటి నుంచే కృషి చేయాల్సి ఉంది. ప్రజల్లో ఎంతో భక్తి విశ్వాసం ఉంటే తప్ప ఈ జాతరకు ఇంతటి ఆదరణ దక్కదు. లక్షలాదిగా ప్రజలు నాలుగు రోజలుగా తరలి వచ్చి గద్దెలను దర్శించుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తారు. అన్నింటికి మించి ప్రభుత్వం ఇక్కడ చేసిన ఏర్పాట్లు అమోఘం. ముఖ్యంగా మంత్రులు సీతక్క, కొండా సురేఖలు అన్నీ తామై అధికారులను నడిపిస్తున్నారు. ఏటా లక్షలాదిగా తరలివచ్చిన భక్త జనం అమ్మవార్లను దర్శించుకుం టున్నారు. మొక్కులు, పూజలతో మేడారం ఆధ్యాత్మిక వనంగా మారుతోంది. ఇక్కడి రావడం ఎంతో అదృష్టమని అత్యధికులు ఆనందపారవశ్యం చెందుతారు. ఆ అనుభూతి మాటల్లో చెప్పలేమంటున్నారు. చిన్నపాటి కుగ్రామంలో లక్షలాది మందికి అధికారులు సకల ఏర్పాట్లు చేయడమంటే ఒక సవాలే. అయినా దానిని సక్రమంగా చేపట్టిన తీరు అభినందించకుండా ఉండలేం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక సౌకర్యాలు అనుకున్న స్థాయిలో లేకున్నా ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికారులు తమ ప్రతిభను, చిత్తశుద్దిని రెండేళ్లకోమారు చాటుకుంటున్నారు. అధికారులు కూడా అంకితభావంతో పని చేస్తారు. సమైక్య రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతరకు దక్కాల్సిన ప్రాముఖ్యం దక్కకుండా పోయింది. తెలంగాణ ఆత్మగౌరవానికి నిజమైన ఘన వారసత్వాన్ని అందించిన మహాతల్లుల జాతర ఏర్పాట్లకోసం ఈసారి దాదాపు 15కోట్లను కేటాయించారు. మేడారం సమ్మక్క`సారక్కలు ఆత్మగౌరవానికి, ధిక్కార సంస్కృతికి ప్రతీకలని చెప్పుకుంటారు. గిరిజనులు తమ ఆరాధ్యదైవాలను కొలిచే జాతర. నియంతృత్వ ధిక్కారానికి, పోరాట పటిమకు నిలువెత్తు ప్రతిరూపం. ఈ మహా జాతర ఘనంగా నిర్వహించాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం ప్రకటించింది. మేడారం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు ప్రకటించారు. ఈ మహాజాతర భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రపంచమే అబ్బుపడేరీతిలో ఏర్పాట్లు చేస్తాం అని మంత్రి సీతక్క చెప్పారు. ఇకపోతే జంపన్న వాగులో నీరు లేకపోవడం వల్ల లక్నవరం చెరువు నుంచి నీటిని విడుదల చేయాల్సి వస్తోంది. భక్తులు అత్యంత పవిత్రంగా జంపన్నవాగులో స్నానమాచరిస్తారు. ఆ వాగు కలుషితం కాకుండా చూడాల్సి ఉంది. భక్తులు జాతర జరిగే సమయం లోనే కాదు.. ఇక్కడికి వచ్చి నిరంతరాయంగా వచ్చి తల్లుల దీవెనలు పొందుతున్నారు. గద్దెలను దర్శించి మొక్కులు తీర్చుకుంటారు. ఇందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా గిరిజన సమాజమే కాదు మిగితా సమాజం తండోప తండాలుగా వచ్చి వెళ్తుంటారు. అందుకు అనుగుణమైన ఏర్పాట్లు చేస్తే భక్తులకు ఇబ్బందులు రావు. మేడారంలో నాలుగురోజులు జరిగే సమ్మక్క సారక్క మహాజాతర బుధవారం ప్రారంభమైంది. మేడారంలో గద్దెలపై కొలువుదీరిన వనదేవతలను దర్శించు కోవడానికి లక్షలాదిమంది తరలివస్తారు. భక్తితో మొక్కులు చెల్లించుకుంటారు. తల్లులిద్దరూ గద్దెలపై కొలువుదీరే నాటికి దర్శనానికి భక్తులు పోటెత్తుతారు.

# కృష్ణానదిలో పురాతన విష్ణు విగ్రహం లభ్యం

బెంగళూరు : కర్నాటకలోని రాయ్ చూర్ సమీపంలో కృష్ణా నది ఒడ్డున విష్ణుమూర్తి విగ్రహం ఒకటి పురావస్తు అధికారులకు దొరికింది. విశేషం ఏమిటంటే? ఈ విగ్రహం అయోధ్య రామాలయంలో ఇటీవల ప్రతిష్ఠించిన బాల రాముడి విగ్రహాన్ని పోలి ఉండటం. విష్ణుమూర్తి విగ్రహానికి చుట్టూ ఉన్న అమరికపై దశావతారాలు చెక్కి ఉన్నాయి. నల్లరాతిపై చెక్కిన విష్ణుమూర్తి విగ్రహం కొన్ని వందల ఏళ్ల క్రితం నాటిదని భావిస్తున్నారు. దీంతోపాటు ఒక శివలింగం కూడా లభించింది. రాయ్ చూర్ యూనివర్శిటీలో చరిత్ర, ఆర్కియాలజీ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ పద్మజ దేశాయ్ మాట్లాడుతూ అప్పట్లో ఈ విష్ణుమూర్తి విగ్రహం ఏదైనా ఆలయం గర్భగుడిలో ఉండి ఉండవచ్చనీ, ఆలయాన్ని ధ్వంసం చేసే ప్రమాదం ఉందని భావించి, విగ్రహాన్ని కృష్ణానదిలో నిమజ్జనం చేసి ఉండవచ్చనీ అభిప్రాయపడ్డారు. ఈ విగ్రహం 11 లేదా 12వ శతాబ్దానికి చెందినదై ఉండవచ్చని పురావస్తు శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రత

**అధికంగా ఉంటున్న పగటి ఉష్ణోగ్రతలు**

హైదరాబాద్ : తెలంగాణలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. గ్రేటర్‌లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే 4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. మంగళవారం నగరంలో 35.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటోంది. వేడిగాలులు వీస్తున్నాయి. రాత్రి పూట 22 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో చలి తీవ్రత తగ్గింది. గ్నేయ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని కారణంగా తెలంగాణ రాష్ట్రంలో రెండురోజులు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘాలు పట్టి ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 22 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 34 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 21.6 డిగ్రీలుగా నమోదైంది. 75 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. ప్రస్తుతం ఆంధప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఆగ్నేయ, నైరుతి దిశల్లో గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగానే ఉంటుందని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. తేలికపాటి నుంచి ఓ మోస్తరు పొగమంచు ఉంటుందని చెప్పారు. ఉత్తర కోస్తాంధ్రలో కూడా వాతావరణ పొడిగా ఉండనుంది. రాయలసీమలో కూడా వాతావరణం పొడిగానే ఉంటుందని వాతావరణ అధికారులు వెల్లడిరచారు. పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల ఉండే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ కోస్తాలో కూడా పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.

# శివబాలకృష్ణ కస్టడీ విచారణ పూర్తి

**ఆస్తులను మదింపు చేస్తున్న అధికారులు**

హైదరాబాద్ : హెచ్ఎండీఏ మాజీ లానింగ్ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారుల సోదాలు ముగిశాయని ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర వెల్లడిరచారు. శివబాలకృష్ణకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. సమీప బంధువులు, ఆయన స్నేహితులు, సహ ఉద్యోగుల ఇళ్లలో మొత్తం 17 ప్రదేశాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయన ఇంట్లో రూ. 84.60 లక్షల నగదు, 2 కిలోల బంగారం, 5.5 కిలోల వెండి, 32 లక్షలు విలువ చేసే వాచ్‌లు, 3 విల్లాలు, 3 ప్లాట్స్, 90 ఏకరాల భూమిని గుర్తించామని తెలిపారు. భూమి ఆయన పేరుతో పాటు బినామీల పేరుపై ఉన్నట్లు గుర్తించామన్నారు. మార్కెట్ వాల్యూ ప్రకారం భూముల విలువ సుమారు రూ. 60 కోట్లు ఉంటుంది. మొత్తం ఆస్తుల మార్కెట్ విలువ రూ. 75 కోట్లు ఉంటుందన్నారు. ఈ సోదాలు ఇంకో నాలుగు చోట్ల కొనసాగుతున్నాయి. శివ బాలకృష్ణపై కేసు నమోదు చేసి, రేపు న్యాయస్థానం ముందు హాజరు పరుస్తామన్నారు. తదుపరి కస్టడీకి తీసుకుంటాం.. కొన్ని విషయాలు ఆయన చెప్పలేదు.. మా విచారణకు సహకరించ లేదు. కస్టడీకి తీసుకుంటే మరిన్ని విషయాలు తెలిసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శివ బాలకృష్ణ అరెస్ట్‌తో హెచ్ఎండీఏలో పని చేస్తున్న మిగతా అధికారుల్లో టెన్షన్ నెలకొంది. హెచ్ఎండీఏ పరిధి ఏడు జిల్లాల్లో విస్తరించి ఉండగా.. గతంలో అనుమతుల ఇచ్చిన ఫైల్స్ అన్నింటిని పరిశీలించే యోచనలో ఏసీబీ ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో హైరేజ్ అపార్ట్‌మెంట్స్‌కు అనుమతుల్లో వారు భారీగా లంచాలు పొందినట్లుగా ఏసీబీ అధికారులు అనుమాని స్తున్నారు. ఎన్నికల కోడ్ రెండు రోజుల ముందు భారీ ఎత్తున లాండ్ కన్జర్వేషన్ జరిగిందని తెలుస్తోంది. ఉప్పల్‌లో శివ బాలకృష్ణ సోదరి ఇంట్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శివ బాలకృష్ణ సోదరి, ఇద్దరు కొడుకులు హెచ్ఎండీఏలో శివ బాలక్రిష్ణ దగ్గరే పని చేశారు. శివ బాలకృష్ణ సోదరి కొడుకులు ఇద్దరు శివ బాలకృష్ణ బినామీలుగా ఉన్నట్లుగా గుర్తించారు. హైరైస్ బిల్డింగ్ జోన్ పరిధిలోకి భూముల మార్పు జరిగిందని భావిస్తున్నారు. ఉస్మాన్ సాగర్ పరిధిలో సైతం భారీగా భూ మార్పిడి జరిగిందని సమాచారం.. ఆ రెండు రోజుల్లో రూ. 200 కోట్ల భూములు చేతులు మారినట్టు ఏసీబీ గుర్తించింది.

# అమెరికాలో దారుణ ఘటన

**హైదరాబాద్ విద్యార్థిపై దుండగుల దాడి**

చికాగో: అమెరికాలో హైదరాబాద్ విద్యార్థిపై దుండగుల దాడికి పాల్పడ్డారు. సయ్యద్ మజాహిర్ ఆలీ అనే హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి చికాగోలోని ఇండియన్ వెస్లీయన్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. విద్యార్థిపై నలుగురు దుండగులు విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. తల, ముక్కు, నోటిపై సయ్యద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దుండగుల దాడిలో తీవ్ర గాయాలైన సయ్యద్ మజాహిర్ ఆలీ.. తనని కాపాడాలంటూ ఇండియన్ ఎంబసీ అధికారులకి ఫోన్ చేశాడు. హైదరాబాద్‌లో విద్యార్థి తల్లిదండ్రులు సైతం కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ దృష్టికి కుటుంబం తీసికెళ్లింది. తమ కుమారుడిని కాపాడాలంటూ సయ్యద్ మజాహిర్ ఆలీ కుటుంబ సభ్యులు కేంద్ర మంత్రికి లేఖ రాశారు. అమెరికాలో ఇటీవల దుండగులు రెచ్చిపోయి దాడులు చేస్తున్నారు.

# నాకు రక్షణ కల్పించక పోవడం దారుణం

**నా చెడును కోరుకుంటున్నారనే అర్థం**

**సిఎం జగన్ తీరుపై మండిపడ్డ షర్మిల**

అమరావతి : తన భద్రత విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, తనకు రఓణ కల్పించకపోవడం అంటే తన చెడును కోరుకుంటున్నారని అర్థం అని ఏపీ సీఎం జగన్‌పై కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలసంచలన ఆరోపణలు చేశారు. తనకు వ్యతిరేకంగా ఏదో కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తనకు సెక్యూరిటీ కల్పించకపోవడం అంటే.. తన చెడు కోరుకుంటున్నారనేగా అర్థం అని అన్నారు. బుధవారం ఓ కార్యక్రమంలో మాట్లాడిన వైఎస్ షర్మిల.. భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ చీఫ్‌గా తాను ఆంధ్రప్రదేశ్‌లో తిరిగినప్పుడు తనకు భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. కానీ, అందుకు విరుద్ధంగా భద్రతను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఒక మహిళని అని కూడా చూడకుండా, ఒక పార్టీకి అధ్యక్షురాలిని అనే గౌరవం కూడా లేకుండా అవమానిస్తున్నారని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తనకు సెక్యూరిటీ కల్పించడం లేదంటే ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. 'మీకు సెక్యూరిటీ, మీ పెద్ద కోటలో మీరు ఉంటే సరిపోతుందా' అని సీఎం జగన్‌ను నేరుగా అటాక్ చేశారు. ప్రతిపక్షాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం లేదా? అని ్ర్aర్ అయ్యారు. అంతేకాదు.. తనకు సెక్యూరిటీ కల్పించకపోవడం అంటే.. తన చెడు కోరుకుంటున్నారనేగా అర్థం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రమాదం సంభవించడమే కాక, ప్రమాదం కల్పించే వారిలో కూడా మీవారు కూడా ఉంటారనేగా దాని అర్థం అంటూ సీఎం జగన్‌ను టార్గెట్ చేస్తూ వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.

# షర్మిల సెక్యూరిటీ గురించి తెలియదు: బొత్స

అమరావతి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఢల్లీ పర్యటనపై మంత్రి బొత్స సత్యనారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు ఢల్లీ పర్యటన పొత్తుల కోసమా?.... అది జరిగితే అప్పుడు స్పందిస్తా అంటూ కామెంట్స్ చేశారు. చంద్రబాబు ఎవ్వరితో వెళ్ళినా తమకు సంబంధం లేదని...తమ నాయకుడు ఒంటరిగానే వెళతాం అని అన్నారని చెప్పుకొచ్చారు. వైఎస్సార్సీపీ మాత్రం ఎవ్వరినీ వదులుకోదని మంత్రి స్పష్టం చేశారు. కాగా.. సెక్యూరిటీకి సంబంధించి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలపై బొత్స పొడిపొడిగా స్పందించారు. ఆమెకు ఎప్పుడు సెక్యూరిటీ పెంచారో.. ఎప్పుడు తగ్గించారో తెలియదన్నారు. తనకు కూడా గతంలో సెక్యూరిటీ తీసేశారని.. అప్పుడు తనకు ముప్పు లేదని భావించి మరింత స్వేచ్ఛగా తిరిగానని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఢోకా లేదు

**మరింత ముందుకు తీసుకుని వెళతాం**

**వచ్చే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

హైదరాబాద్ : హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఇబ్బంది లేకుండా ముందుకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అభివృద్ధిలో హైదరాబాద్‌ను మరింత సమున్నతంగా నిలుపుతామని అన్నారు. మూసీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు ఉంటాయని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ రివ్యూ మీటింగ్ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్ఎంసీలో అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడికి ఎలాంటి సమస్య లేదన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేశామని చెప్పారు. జీహెచ్ఎంసీలో రెవెన్యూ పెంచుకోవడానికి ప్రత్యేక పాలసీతో ముందుకు వెళ్ళబోతున్నామన్నారు.అర్బన్ అభివృద్ధి కోసం కేంద్రం సహకారం తీసుకునే ఆలోచనలో తమ ప్రభుత్వం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో తమకు ఎలాంటి విబేధాలు లేవని... అభివృద్ధిలో కేంద్రాన్ని కలుపుకొని వెళ్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిపై రోజూవారీగా సమీక్షలు ఉంటాయని... సమస్యలపై రిపోర్ట్ తయారీ ఉంటుందని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో అధికారులు అలెర్ట్‌గా ఉండాలని సూచన చేశామన్నారు. అప్పులు ` ఆస్తులు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం తరహాలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపు ఉంటుందన్నారు. జీహెచఎంసీ సమస్యలపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని ఆదేశించామన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లపై త్వరలోనే ప్రభుత్వం పాలసీ ప్రకటన చేస్తుందన్నారు. జీహెచ్ఎంసీ త్రాగునీటి అంశంలో రాజకీయ అపోహలు మాత్రమే అని... ఎలాంటి సమస్యలు లేవన్నారు. వచ్చే వేసవిలో సిటీలో త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాదన్నారు. అధికారుల సమన్వయం కోసం ప్రత్యేకంగా ఓఎస్‌డీని నియమిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడిరచారు. కోటికి పైగా జనాభాతో ఉన్న గ్రేటర్ హైదరాబాద్‌లో రానున్న ఎండాకాలం మంచినీటి ఎద్దడి తప్పదని పలువార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గత వానాకాలం వర్షాలు సరిగా కురవకపోవడంతో కృష్ణా, గోదావరి బేసిన్ ప్రాజెక్టులు అడుగంటుతున్నాయి. దీంతో నిజంగానే మంచినీటి కష్టాలు తప్పదేమోనని జనం ఆందోళన చెందుతున్నారు. దీనిపై హైదరాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ వివరణ ఇచ్చారు. ప్రస్తుతం కృష్ణ, గోదావరి, సింగూరు, మంజీరా ప్రాజెక్టుల నుంచి రోజూ దాదాపు 2000 మిలియన్ లీటర్ల నీరు నగరంలోకి సప్లై అవుతోంది. దీన్ని జలమండలి రిజర్వాయర్ల ద్వారా నగరవాసులకు పంపిణీ చేస్తోంది. గతేడాది సరైన వర్షపాతం నమోదుకాకపోవడం నాగార్జున సాగర్, గోదావరి బేసిన్ ప్రాజెక్టులు నిండలేదు. దీంతో ఆ ప్రాజెక్టులు డెడ్ స్టోరేజికి చేరుకుంటే గోదావరి, కృష్ణా పైప్ లైన్ల నుంచి నగరానికి వచ్చే మంచినీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ప్రచారాన్ని ఖండిరచారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రస్తుతం గోదావరి, కృష్ణా ప్రాజెక్టుల నీటి నిల్వలు బాగానే ఉన్నాయన్నారు. ఎండాకాలం లో కూడా నగరానికి తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండే స్థాయిలో నీటి నిల్వలు ఉన్నాయన్నారు. జీహెచ్ఎంసీ పై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంచినీటి సరఫరాతో పాటు డిమాండ్‌పై ఆయన జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి, ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎక్కడెక్కడ నుంచి నగరానికి నీరు వస్తుంది.ప్రాజెక్టుల పనులు ఎక్కడ పెండిరగ్‌లో ఉన్నాయని ఆరా తీశారు. ఎట్టిపరిస్థితుల్లో నగరవాసులకు నీటి సమస్య రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఏ నీటి ప్రాజెక్టులో అయినా మొదటి ప్రాధాన్యం తాగునీటికేనని.. తమ ప్రభుత్వం నీటి కష్టాలు రాకుండా చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజి ఉన్నా 437 అడుగుల లోతులో నీరు ఉన్నా నగరానికి మంచినీటిని తీసుకొని వచ్చేలా సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని.. సెప్టెంబర్ నాటికి ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడి రానుందని కొంత రాజకీయ అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి పొన్నం అన్నారు. ఎట్టిపరిస్థితుల్లో నగరంలో నీటి సమస్య రాదని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని మంత్రి నగరవాసులకు భరోసా ఇచ్చారు.



## సంపాదకీయం

# గత పాలకుల పాపాలను ఎండగట్టాల్సిందే !

వేసవి ప్రారంభానికి సూచికగా శివరాత్రికి ముందే సూరీడు మెల్లగా వేడెక్కుతున్నాడు. ఎండలు బాబోయ్ అనేలా సూర్యగమనం మొదలయ్యింది. ఇక ఈయేడు కూడా ఎండలు మండించనున్నాయి. ఇదే క్రమంలో ఎన్నికల వేడి కూడా అంటుకుంటోంది. ఏప్రిల్‌లో ఎండలు సుర్రుమనేనాటికి ఎన్నికల వేడి కూడా తారా స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. తాజాగా తెలంగాణలో ఈ వేడి మరింత రాజుకునే అవకాశం ఉంది. ఓ వైపు పార్లమెంట్ ఎన్నికలకు ముందే తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అయినప్పటికీ, ఇప్పటికే శ్వేతపత్రాలతో గత కెసిఆర్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగట్టింది. ఇప్పుడు మరోమారు కాళేశ్వరం సహా అనేక ప్రాజెక్టుల్లో అవినీతి, ధరణి వంటి సమస్యలను ప్రస్తావించడం ద్వారా బిఆర్‌ఎస్‌ను ఎండగట్టడానికి సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో కృష్ణాప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడంపై ఎదురుదాడికి బిఆర్‌ఎస సిద్ధం అవుతోంది. దీంతో ఈ సమావేశాలు వాడీవేడీగా సాగనున్నాయి. కెసిఆర్ అసెంబ్లీకి హాజరవుతారని అంటున్నారు. విపక్షం రేవంత్‌ను రెచ్చగొట్టి ట్రాప్‌లో పడేయాలని చూస్తుంది. అలాంటి ట్రాప్‌లో పడకుండా రేవంత్ రెడ్డి హుందాగా ఉండాలి. ఎందుకంటే రెచ్చగొట్టి రెచ్చిపోయేలా మాట్లాడించేలా చేస్తారని గుర్తించాలి. అయితే ఎన్నికల సమయంలో ఎలాంటి భాష వాడినా, ఎలాంటి విమర్శలు చేసినా చెల్లుతుంది. అధికారంలోకి వచ్చినందున సిఎం రేవంత్ రెడ్డి భాష విషయంలో సంయమనం పాటించాల్సిందే. హుందాగా ఉండాల్సిందే. మాటలను కూడా పరుషంగా వాడినా..అందులో అసభ్యత లేకుండా చూసుకోవాలి. రేవంత్ రెడ్డి రెండు నెలల పాటు సంయమనంగా ఉండగలిగారు. కానీ ఇప్పుడు ఆయన కొద్దగా మాటలతో కట్టు తప్పుతున్నారు. దారుణమైన భాషతో కేసీఆర్ పై ,బీఆర్‌ఎస్ పై విరుచుకపడుతున్నారు. ఆ భాష గతంలో కేసీఆర్ వాడిందేనని సమర్థించుకుంటున్నారు. రాజకీయాలు హుందాగా ఉండాలి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ప్రజల ముందుంచాలి. తప్పు ఎవరిది ఒప్పు ఎవరిది అనేది.. నిజాలన్నీ ప్రజల ముందు పెడితే అర్థం చేసుకుంటారు. అందుకు అసెంబ్లీని వేదికగా చేసుకోవాలి. ఇంద్రవెల్లిలో నిర్వహించిన తెలంగాణ పునర్ నిర్మాణ సభలోనూ రేవంత్ రెడ్డి మాటలు తూలారు. ప్రభుత్వాన్ని పడగొడతామని మాట్లాడున్నారని వారిని పండబెట్టి తొక్కుతామని కట్టేసికొడతామని హెచ్చరికలు జారీ చేశారు. అయితే రెచ్చగొట్టేందుకు బిఆర్‌ఎస్ సిద్ధంగా ఉంది. వారి ట్రాప్‌లో పడి రెచ్చిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎంగా రేంవత్ రెడ్డిపై ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అనేది ఎప్పుడూ ప్రభుత్వాలను ఇరుకున పెట్టడానికే ప్రయత్నిస్తుంది. కెసిఆర్ అధికారంలో ఉండగా ప్రతిపక్షాలకు మాట్లాడనిచ్చే అవకాశం ఇవ్వలేదు. అసెంబ్లీలో ఏది మాట్లాడినా మైక్ ఇవ్వలేదు. ఇప్పుడు స్వేచ్ఛ ఇచ్చారు గనక బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు చాన్స్ వస్తే వదులుకోరని అందరికీ తెలుసు. తన ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన పని సీఎం మీదనే ఉంటుంది. కానీ మాటలు జారడం వల్ల ప్రతిపక్షానికి దొరికిపోతారు. విలువల పతనం కొనసాగుతుందన్న ఆందోళన ప్రజాస్వామ్య వాదుల్లో వినిపిస్తోంది. ముఖ్యమంత్రి స్థానానికి ఓ గౌరవం ఉంటుంది. దాన్ని కాపాడాల్సిన బాధ్యత.. ఆ సీటులో కూర్చున్న వారికే ఉంటుంది. నాడు కేసీఆర్ అలా చేశారని ఈ రోజు రేవంత్ రెడ్డి అంతకు మించి చేస్తే..రేపు వచ్చే వాళ్లు మరింత దిగజారుస్తారు. అప్పుడు పోయేది ఆయా వ్యక్తుల పరువు కాదు.. సీఎం హోదా పరువని గుర్తించుకోవాలి. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు కక్ష సాధింపులకు పాల్పడతారని అందరూ అనుకున్నారు. కానీ ఆయన అలాంటి కక్ష సాధింపులకు ఇంకా పాల్పడలేదు. అలాంటివేమీ ఉండవని ఆయన చెప్పారు. రెండు నెలలపాటు అలాగే పరిపాలనచేశారు. ఎందుకంటే కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఎక్కువ. తెలంగాణలో కూడా అదే పరిస్థితి. కానీ రేవంత్ చాలా సున్నితంగా వ్యవహారాలను చక్కదిద్దుకుంటూ వెళ్తున్నారు. ఐఎఎస్,ఐపిఎస్, దిగువ స్థాయి పోలీసు అధికారుల పోస్టింగ్‌లు, పదోన్నతులు, భూముల వివాదాలు వంటి విషయంలో ఎక్కడా పార్టీ నేతల్ని కూడా నొప్పించకుండా.. అలాగని పైరవీలకు తలొగ్గకుండా పని చేసుకుంటూ పోతున్నారు. విధాన పరమైన నిర్ణయాల విషయాల్లో కూడా ఆయన తొందరపాటు ప్రదర్శించడం లేదు. పరిస్థితుల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలిస్తున్నారు. నిధుల అందుబాటును బట్టి రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ లౌక్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను గవర్నర్ తమిళిసై అంగీకరించేలా చేయడంలో ఆయన అంతులేని లౌక్యాన్ని ప్రదర్శించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గతంలో తమిళిసై ప్రభుత్వ ప్రతిపాదనలు అనేకం పెండింగ్‌లో పెట్టారు. ఎంఎల్‌సిలుగా ప్రొ.కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎంపిక సులభమయ్యేలా సఫలీకృతమయ్యారు. తర్వాత కోర్టు స్టేటస్ కో విధించింది. అది వేరే విషయం. కేంద్రంతో కూడా ఘర్షణ పూరిత వైఖరి కాకుండా సయోధ్యతో వ్యవహరిస్తూ మెహదీపట్నంలో ప్రధాన సమస్యగా ఉన్న స్కైవాక్ నిర్మాణానికి ప్రధాన ఆటంకంగా ఉన్న రక్షణ శాఖ భూములను అప్పగించేలా చేయడంలో విజయ వంతమయ్యారు. మెట్రో రెండో దశ విస్తరణ లోనూ ఆయన రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు పెద్దపీట వేయలేదు. లోక్‌సభ ఎన్నికలు జరిగే ఏప్రిల్‌లోపు, ఎన్నికల కోడ్ వచ్చేలోపు మరికొన్ని హామీలు అమలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసం పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో గత ప్రభుత్వ తప్పిదాలను కూడా ఎండగట్టాల్సిందే. అప్పుల పైనా నిలదీయాల్సిందే. అందుకు తగు విధంగా సన్నద్దం కావాలి. విపక్షాన్ని దోషిగా నిలబెట్టాల్సిందే. తెలంగాణను అభివృద్ధి చేశామన్న ముసుగులో అప్పులు చేసిన బిఆర్‌ఎస్‌ను ప్రజలముందు దోషిగా నిలబెట్టే క్రమంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు సమిష్టిగా పోరాడాలి.

# గ్రామాలలో కోతుల బెడద తగ్గేదెలా



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని గ్రామాలలో కోతుల బెడద తీవ్ర రూపం ధాల్చు తుంది. ముక్యముగా ఉమ్మడి వరంగల్ జిల్లాలలో కోతుల భాధ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వున్నాయి. అధికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో కోతులు విపరీతంగా తమ సంతతిని పెంచుకుని నానా రభస చేస్తున్న సంఘటనలు కోకొల్లలు.ప్రతి యేట ఈ వానరముల ధాటికి తట్టుకో లేక పలు గ్రామాల ప్రజలు వలస పోతున్న సందర్భాలు కూడా వున్నాయి.గ్రామాలలో ఉదయం లేచింది మొదలు రాత్రి పూట పడుకునే దాక ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఆట పట్టిస్తున్నాయి.గుంపులు గుంపులుగా రోడ్ల వెంబడి తిరుగుతూ దారిన నడచి వెళ్ళే వారిని కూడా వదలడం లేదు.అనేక గ్రామాలలో వ్యవసాయ దారులు తమ జీవనోపాధి కోసం వ్యవసాయ పనులకు వెళ్లినా, కూరగాయలు,ఆకుకూరలు సాగు చేయడానికి సిద్ధం అయి విత్తనములు వేసినా ,అవి మొలచి కాయలు పడే సందర్బములో కోతులు అక్కడికి చేరి ఆ కూరగాయలు,ఆకుకూరలను సుష్టుగా తింటున్నాయి. గ్రామములలో పత్తి కాయలు తినడం,కోతకు వచ్చిన వడ్లు,మొక్క జొన్న కంకులు,చిరు ధాన్యాల పంటలు వేటిని వదలకుండా రుచి మరిగి ఆరగిస్థున్నాయి.వీనిని తరుముధామని ప్రయత్నం చేస్తే మాత్రం మీద పడి కరిచిన సంఘటనలు,మృత్యువాత పడిన సంధార్బాలు వున్నాయి.ఇంటి ముందు స్వచమయిన గాలి కోసం నాటిన చెట్ల మీద నివాసం ఏర్పాటు చేసుకోని రాతిరి వేళలో వింత అరుపులు చేస్తూ ప్రజలకు నిద్రాభంగం కల్గించడం జరుగుతుంది.నిత్యావసరాల వస్తువుల కోసం కిరాణము షాప్ వెళ్లి వచ్చే సమయంలో దారి కాచీ వానిని లాగేసుకుని చెట్ల మీదికి పరుగులు పెడుతున్నాయి.పూరీ గుడిసెల మీద గడ్డిని తొలగించి అందులోనుండి ఇంటిలోకి దూరి వండిన అన్నం,పప్పులు ,యేవి దొరికితే అవి తిని చిందర వందర చేస్తున్నాయి.పెంకుటి ఇళ్ల పరిస్థితి కూడా ఇంతే.చిన్న పిల్లలు మాత్రం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెల్ల ధీస్థున్నారు.పిల్లల తల్లిదండ్రులు కూడా తమ వ్యవసాయ పనులకు వెల్లక చిన్న పిల్లలను పట్టుకుని ఇంటి దగ్గర కావలి కాస్తున్నారు.ఇంటి తలుపులు తీసి వుంటే అంతే సంగతులు.నేరుగా ఇంటి లోకి వచ్చి భేధిరించి వంట పాత్రలను పట్టుకొని చెట్ల మీదికి వెళ్లి తల దాచుకుంటున్నవి.వీనిని కొడితే ఆ భగవంతుడ్ని కొట్టినట్లు గా భావించి వీని ఆగడాలు చూసి ఏమి అనలేక పోతున్నారు.ఆయా గ్రామ పంచాయితీ సిబ్బంది కోతుల నిర్మూలనకు కొండెంగలను తీసుకు వచ్చినా వాటిని కూడా తరుముతున్నాయి.ప్రభుత్వం స్పందించి అన్ని జిల్లాల్లోనూ కోతులు వున్న గ్రామాలను గుర్తించి కోతులను పట్టే వారికి వాటిని పట్టే పని అప్పగించి దూరంలో గల అటవీ ప్రాంతంలో వదిలి పెట్టేలా చర్యలు తీసుకోవాలి అని కోరుచున్నాము. కోతులు పట్టే వారికి జీవనోపాధి కల్గుతుంది. గ్రామాలలో పండ్ల మొక్కలు,ఆకుపచ్చని కూరగాలు, ఆకుకూరలు అందరికి అందుబాటులో వుంటాయి. కాని గుంపులుగా తిరుగుతూ గ్రామాలలో నానా బీభత్సం సృష్టించి ఆయా గ్రామాల ప్రజలకు తీవ్ర స్థాయిలో ఇబ్బంది ని కల్గిస్తూ వున్నాయి. గుడిసెలు, గూనల ఇంట్లోకి మీది నుండి దూరి నిత్యావసర వస్తువులను,వండిన భోజన పధార్థాలను ఆరగిస్తూ వున్నాయి.వీని భాధ భరించ లేక అనేక గ్రామాలలో గుడిసెలు,పెంకుల ఇల్లు కూల గొట్టి అప్పు చేసి మరీ శ్లాబు ఇల్లు కట్టుకున్న సంధార్బాలు కోకొల్లలుగా ఉన్నాయి. అనేక గ్రామాలలో వీని జనాభా గ్రామ ప్రజల జనాభా కన్న రెట్టింపయింది.చల్లని గాలి కోసం,నీడ కోసం పెంచుకున్న చెట్లను కూడా ప్రజలు కొట్టి వేస్తూ వున్నారు.కారణం ఆ చెట్ల మీద నే వుండి వింత ధ్వనులు చేస్తూ రభస చేయడం,ఒక వేళ తలుపులు తీయగానే యింటి లోకి దూరి ఇంటి కుటుంబ సభ్యులను భేధిరించడం,మీద పడి కొరకడం లాంటివి చేస్తూ వున్నాయి.ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి కోతులు వున్న గ్రామాలను సర్వే చేసి గ్రామ పంచాయితీ లకు ప్రత్యేక నిధులు కేటాయించి కోతులను పట్టే వారికి వానిని పట్టుకునే భాధ్యత ను అప్పగించి గ్రామాలలో కోతుల భాధ లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది....

**కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా.. 9848445134.**

# నిజాం లొంగుబాటులో కె ఎం. మున్షీ అసమాన ప్రతిభ



నిజాం కబంధ హస్తాల నుండి హైదరబాదు సంస్థానం విముక్తి పొందడానికి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ ఉక్కు సంకల్పం గురించి తెలియని తెలంగాణ వారుండరు. తెలంగాణ విమోచన లేదా విలీన ప్రక్రియ వెనక మరో మేధావి, కార్యసాధకుని అకుంఠిత కృషి గురించి చాలా మందికి తెలియదు. ఆయనే కె. ఎం. మున్షీ. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇచ్చిన సమయంలో ... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితు ల్లో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునా ఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణకాండకు తెగ బడ్డారు. ఈ క్రమంలోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, కె. ఎం. మున్షీకి హైదరాబాద్ రాచరిక రాష్ట్రంలో ట్రేడ్ ఏజెంట్ (ఏజెంట్-జనరల్) పదవి ఇవ్వ బడింది. మున్షీ జనవరి 5, 1948న హైదరాబాద్‌కు రావడంతో హైదరాబాద్ స్టేట్ రిసెప్షన్ మరియు బోలారమ్‌లోని ఇండియన్ ఆర్మీ యూనిట్ల గౌరవ గార్డుతో ఘనంగా జరిగింది. ఈ సమయంలో నిజాం తన రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్ నుండి స్వతంత్రంగా ఉంచడానికి ప్రయత్ని స్తున్నాడు, సహాయం కోసం కొత్తగా సృష్టించబడిన పాకిస్తాన్‌కు రహస్య సంకేతాలను కూడా పంపాడు. ఇటువంటి కుట్రలు భారత యూనియన్‌కు ఎదురయ్యే అనివార్యమైన ప్రమాదాన్ని తెలుసుకున్న డాక్టర్ మున్షీ, నిజాం చేస్తున్న చర్యల గురించి సర్దార్ పటేల్‌కు తెలియజేసేవారు. భారత గూఢచార దళం అంత పటిష్టంగా లేక. నిజాం సైనిక దళాలను గురించి సరైన అంచనా వేయలేక పోయారు. ఈ పనిని ఏజెంట్ "జనరల్ కే.ఎం. మున్షీ" సుగమం చేశారు. వారు, హైదరా బాద్ సైన్యంలోని ఒక అధికారిని లోబరచుకొన్నారు. అతని ద్వారా హైదరాబాద్ సైన్యపు వివరాలను స్పష్టంగానూ %--% ఖచ్చితంగానూ తెలిశాయి. ఈ సమాచారం భారత సైన్యానికి ఎంతో ఉపకరించింది. అంతే కాదు "జే.ఎన్. చౌదరి"కి హైదరాబాద్ సునాయాసంగా జయించగలం అన్న సంపూర్ణ విశ్వాసం ఏర్పడింది. కె.ఎం. మున్షీ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త మరియు భారతీయ విద్యాభవన్ స్థాపకుడు ప్రజాదరణ పొందిన నవలా రచయిత. కన్నయలాల్ మాణిక్‌లాల్ మున్షీ (డిసెంబరు 30, 1887 – ఫిబ్రవరి 8, 1971) డిసెంబరు 30, 1887న ఇప్పటి గుజరాత్ రాష్ట్రంలోని బారుచ్‌లో జన్మించారు. బారుచ్, వడోదరలలో అభ్యసించి జాతీయో ద్యమంలో ప్రవేశించారు. 1937లో బొంబాయి రాష్ట్ర మంత్రిగా పదవి నిర్వహించారు. అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీలో సభ్యుని గా మున్షీ డా. అంబేద్కర్‌తో కలిసి 'ప్రాథమిక హక్కుల' సూత్రాన్ని వ్యక్తీకరించిన ముసాయిదాను సంయుక్తంగా రాయడం ద్వారా తన ముద్రను వేశారు. సంస్థానాల విలీనీకరణ సమయం లో మొండికేసిన హైదరాబాదు నిజాంపై చర్యలు తీసుకోవడానికి భారతప్రభుత్వ దూతగా వచ్చిన మున్షీ సమస్యను చక్కగా పరిష్కరించి ప్రసిద్ధి చెందారు. భారత రాజ్యాంగ రచనలో కూడా భాగస్వాము లైనారు. ఆ తర్వాత జవహార్‌లాల్ నెహ్రూ మంత్రివర్గం లో ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా, ఉత్తరప్రదేశ్ గవర్నరుగా పని చేశారు. చివరి దశలో కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి రాజగోపాలచారితో కల్సి స్వతంత్రపార్టీని స్థాపించారు. సాహితీవేత్తగా రాణిస్తూ భారతీయ విద్యాభవన్‌ను ప్రారంభించారు. 1948 ఫిబ్రవరిలో నిజాం ప్రభుత్వాన్ని హస్తగతం చేసు కోవడానికి ప్రణాళికకు "పోలో" అని నామకరణం చేశారు. హైదరాబాద్ "పోలో" అనే ఒక క్రీడకు ప్రసిద్ధి. అందువల్ల దానికి "పోలో" ఆటలా సైనిక చర్య జరుపుతామని ఆ పేరు పెట్టారు. 1948 జూలై నెల చివరికంతా "ఆపరేషన్ పోలో" ఏర్పాట్లు - ప్రణాళిక సర్వమూ సిద్ధమ య్యాయి. 22వేల సైన్యానికి 22 రోజులకు సరిపడా ఆహార పదార్థాలు సిద్ధమయ్యాయి. మేజర్ "జనరల్ జయంత్ నాథ్ చౌదరి" ఈ సైనిక చర్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా నియమితులయ్యారు. పోలీసు చర్య ఐదు రోజుల్లో ముగిసింది. భారత సైన్యం 10 మంది సైనికులను కోల్పోయింది.1373 మంది రజాకార్లు హతమయ్యారు. మరో 1911 మంది బందీలుగా పట్టుబడ్డారు. హైదరాబాదు సైన్యంలో 807 మంది చనిపోగా, 1647 మంది పట్టు బడ్డారు. తాను ఓటమి అంచుల్లో ఉన్నట్లు గమనించి నిజాం నవాబు దిక్కుతోచని స్థితిలో లేక్‌వ్యూ అతిథి గృహంలో బంధించిన భారత ఏజెంట్ మున్షీని కలిసి లొంగిపోతున్నట్లు ప్రకటించాడు. దీనితో ఆపరేషన్ పోలో విజయవంతమైంది. సెప్టెంబర్ 13న జె.ఎన్.చౌదరి నాయకత్వాన ప్రారంభమైన దాడి సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగిపోవడంతో పూర్తయింది. ఆతని ప్రధానమంత్రి మీర్ లాయిక్ ఆలీ, రజాకార్ల నాయకుడు ఖాసిం రజ్వీ అరెస్టయ్యారు. సెప్టెంబర్ 23న భద్రతా సమితిలో తన ఫిర్యాదును నిజాము ఉపసంహరించు కున్నాడు. హైదరాబాదు భారతదేశంలో విలీనం అయినట్లుగా ప్రకటించాడు. మున్షీ 56 గ్రంథాలను రాశారు. వెర్నీ వసూలత్, స్నేహసంభ్రమ, భగ్న పాదుక, తపస్విని ఈ నవలలను మన దేశ భాషలకే కాక ఇతర దేశ భాషల్లోకి అనువదించారు. కాంగ్రెస్ పార్టీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ , మహాత్మగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ లాంటి ప్రముఖుల అభిమానాన్ని చూరగొన్నారు. 1971ఫిబ్రవరి 8న మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

# పాత్రికేయ దిగ్గజం పొత్తూరి
# పొత్తూరి వెంకటేశ్వరరావు జయంతి

పొత్తూరి వెంకటేశ్వరరావు... తెలుగు పత్రికా పాఠకులకు సుపరిచితమైన పేరు. అయిదు దశాబ్దాలకు పైగా పత్రికా రంగంలో మమేకమై, తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన తెలుగు జర్న లిజానికి సాధికారిక గుర్తు ఆయన. విలువలకు ప్రాదాన్యత ఇచ్చి, కట్టుబడి, ఎన్నడూ రాజీ పడని అరుదైన వ్యక్తిత్వం ఆయనది. ఒక ట్రెండ్ సెట్టర్ గా నేటి తరానికి అచ్చమైన స్వచ్ఛమైన మార్గదర్శి పొత్తూరి. 1934 ఫిబ్రవరి 8వ తేదీన గుంటూరులో జన్మించిన డాక్టర్ పొత్తూరి వెంకటేశ్వరరావు 1957లో ఆంధ్ర జనతా పత్రికలో తొలిసారిగా ఆయన పాత్రికేయుడిగా, తొలి అడుగు వేశారు. ధృఢ చిత్తులై, వృత్తి నిబద్ధత, నిజాయితీ, బాధ్యతల విషయంలో ఎన్నడూ వెనకడుగు వేయనే లేదు. ఈనాడు, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, వార్త దినపత్రికల్లో ఎక్కడ పని చేసినా తన ప్రత్యేక ముద్రలు వేశారు. పొత్తూరి ఐదు దశాబ్దాలకు పైగా తెలుగు పత్రికా రంగంలో అనేక యాజ మాన్యాలను, సంఘటనలను, సందర్భాలను, పరిణామాలను, మార్పులను గమనించారు. తనదైన ప్రత్యేక శైలి సంపాదకీయాలు రాశారు. పొత్తూరి అంటే ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమి అధ్యక్షుడిగా వ్యవహరించారు. తెలుగు భాషా వికాసానికి, సాహిత్యాభివృద్ధికి నిరంతర కృషి చేశారు. ఎందరో సాహితీ వేత్తలకు వెన్నుదన్నుగా నిలిచి నిలిచి భాషాభ్యున్నతికి చేయూత అందించారు. దాదాపు నూట యాభై యేళ్ళ తెలుగు పత్రికా చరిత్ర గురించి సంపూర్ణ అవగాహన కలిగి, స్వయంగా ఒక సకల విషయ సంగ్రహ నిధిగా నిలిచారు. పత్రికా రచనల పట్ల, తెలుగు సాహిత్యం పట్ల ఆయన అంకిత భావం సాటిలేనిది. అందుకే తెలుగు పత్రికా రంగంలో మేటి సంపాదకులుగా పొత్తూరి గుర్తింపు పొందారు. సాహిత్య, సాంస్కృతిక, సాంఘిక, చమత్కార, జ్ఞాన, విజ్ఞాన, రాజకీయ ఒక్కటేమిటి పాత్రికేయులకు ఉండాల్సిన అన్ని అంశాలలో అపారమైన జ్ఞాన సంపన్నులుగా అసమాన ప్రతిభ కనబరిచారు. "నాటి పత్రికలు విలువలు పాటించేవి. సంపాదకులు నడిపించేవారు. నేడు పరిస్థితి వేరు. యజమానులే నడిపిస్తున్నారు. పత్రికల ప్రతులు ఎక్కువ సంఖ్యలో అమ్ముకోవడానికి తాపత్రయ పడుతున్నారు. విలువలు పడి పోయాయని" తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుండేవారు. యాజమాన్యాల భావజాలాలు అనుగుణంగా కాకుండా, సర్వ స్వతంత్రులుగా వ్యవహరించేవారు. కొన్ని సందర్భాలలో యాజమాన్యం ఆంక్షలు విధించితే, రాజీ పడక, రాజీనామా చేసి వెళతానని నిక్కచ్చిగా చెప్పేవారు పొత్తూరి వెంకటేశ్వరరావు. ఆయన వ్యాస పరంపర ఎంతో విలువైన సమాచారాన్ని విలువ కలిగిన సమాచార యుక్తంగా సామాన్య భాషలో, సూటిగా ఆకర్షణీయంగా ఉండేవి. తుదిశ్వాస వరకు జర్నలిజం విలువలకు కట్టుబడి తనదైన విలక్షణ వ్యక్తిత్వానికి దర్పణంగా నిలిచిన ధన్యజీవి పొత్తూరి.నాటి పత్రికల మేటి విలువలు , చింతన, చిరస్మరణీయులు, కాశీనాధుని నాగేశ్వరరావు, పారమార్థిక పదకోశం తదితర రచనలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నక్సలైట్లతో జరిపిన చర్చల్లోపౌర స్పందన వేదిక సభ్యుడిగా పొత్తూరి క్రియాశీల పాత్ర పోషించారు. పొత్తూరి వెంకటేశ్వరరావు బ్రిటీష్ లైబ్రరి సభ్యత్వం కలిగి ఉన్న అపురూప గౌరవం దక్కించు కున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పొత్తూరి రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక రాష్ట్ర వాదనకు ఆయన మద్దతు తెలిపారు. 2020 మార్చి 5న పొత్తూరి లోకాన్ని వదిలి వెళ్లారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**9440595494**

# మత సామరస్యత ప్రపంచ ప్రగతికి సోపానం

మత సామరస్యత అంతరించింది
మానవత్వం మాయమైంది
రాక్షసత్వం రాజ్యమేలుతుంది
ఉగ్రవాదం ఉరకలేస్తుంది
అగ్రవాధం అగ్రులు చాస్తుంది
అహంకారం అలంకరణమైంది
ఆధిపత్యం ఆభరణమైంది
అంతర్జాతీయ ఉద్రిక్తతలు
ఉరకలు వేస్తునాయి
అంతర్జాతీయ చట్టాల అమలు
విస్మరణకు గురై యుద్ధ
వాతావరణం నెలకొన్నది
కులతత్వం మతతత్వం
సమాజ జీవనశైలియై
స్వార్థం సంకుచితత్వం
అక్రమాలు అరాచకాలు
అవినీతి దోపిడీ
నేరమయ రాజకీయాలు
వర్ధిల్లుతున్నాయి ధనం మూలం జగత్ అనే
నానుడి మానవజీవన విధానమైంది
మానవ సంభంధాలు
స్వార్థపరత్వానికి బలౌతున్నాయి
రక్తసంభంధాలు పగలు ప్రతీకారాలలో
భంధీ అవుతున్నాయి
అవినీతి సమాజ నీతి అయ్యింది
ప్రేమానురాగాలు అంతరించాయి
ధయ కరుణ క్షమాగుణం కనుమరుగైనాయి
ప్రార్థించే చేతుల కన్న
సాయంచేసే చేతులు మిన్న
సూక్తి స్ఫూర్తితో
ప్రకృతి విపత్తులు యుద్ధాలలో
అవసరానికి ఆపన్న హస్తం అందించాలి
నిస్వార్థ సేవా సానుభూతి సంఘీభావం
మానవతా సూత్రాలకు మార్గ నిర్దేశం కావాలి
అంటువ్యాధుల నివారణలో
ప్రమాదకరమైన సేవలు చేసిన వైద్యులు
సైనికులు మానవీయతకు
నిజమైన అంభాడిస్సర్లు
కరోనా మానవత్వాన్ని మరిపించింది
సాటి మనిషిని ప్రేమించే
ఆప్యాయత అనురాగాలుచూపే
సంస్కృతి కొరవడింది
భౌతిక దూరంతోబాధ్యతలు
విస్మరించే మనుషుల సంఖ్య పెరిగింది
భౌతిక దూరం మానవతను తుంచింది
కరోనా కాలంలో డాక్టర్లు నర్సులు ప్రాణాధాతలై
పారిశుధ్య కార్మికులు
కరెంట్ కార్మికులు సామాజిక సైనికులై
మీడియా జర్నలిస్టులు
బాధ్యతాయుత మల్లెలై
రోడ్డు పొడువునా ధాతృత్వంతో
చేయందించిన మహోన్నతుల
మానవత్వం కావాలి ఆకలి
పేదరికం నిరక్షరాస్యత నిరుద్యోగం
బాలకార్మిక వ్యవస్థ మహిళలపై
అత్యాచారాలు మాదకద్రవ్యాల వినియోగం
ప్రకృతి పర్యావరణ రక్షణ హక్కుల రక్షణ
ప్రపంచ ఉగ్రవాదాన్ని అరికట్టే
మానవీయత కుపెద్ద పీటవెయ్యాలి
సహనం సంయమనం
సంఘీభావం సామరస్యత
విశ్వ మానవ సౌభ్రాతృత్వంతో
జగతి పులకరింపగ
మానవత్వపు కుసుమాలు
పరిమళాలు వెదజల్లగ
మానవీయతను తట్టి లేపే
కరుణ సహకారం సౌభ్రాతృత్వ
ఆశావహ దృక్పథంతో
సమాజ ఉజ్వల భవిష్యత్ నిర్మాణంతో
చీకటిలో ఆశాజ్యోతిని వెలిగిద్దాం
వసుదైక కుటుంభం నిర్మిదాం
మానవీయత పరివ్యాప్తితో
మత సామరస్యాన్ని పాటిద్దాం
మతసహనం సద్భావన
సౌభ్రాతృత్వం సంఘీభావంతో
మానవీయ పరిమళాలు వెదజల్లుతూ
ప్రపంచ ప్రగతికి పురోగతికి పాటుపడుధాం

**నేదునూరి కనకయ్య**
**కరీంనగర్ 9440245771**

# విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ

దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. తమకు అన్ని రాష్ట్రాలు సమానమే అని పేర్కొ న్నారు. కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచిందన్నారు. ఇందులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. ఈ కారణంగానే జీ20 భేటీలను దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రాలకు కావాల్సినన్ని నిధులు ఇస్తామని, ఫెడరలిజానికి తమ మద్దతు ఉంటుందన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే పనిచేశానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. నిధులు రావడం లేదని ఢిల్లీలో ఒక రాష్ట్రం ధర్నాకు దిగడం తనకు బాధకలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. తమకు రాష్ట్రాలపై వివక్ష లేదన్నారు. దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా అని ప్రశ్నించారు. 'బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా? మా రాష్ట్రం.. మా ట్యాక్స్ అంటారు.. ఇదక్కడి వితండవాదం. దేశం అంటే దేహం లాంటిది.. అన్ని ప్రాంతాలను సమానంగా చేస్తాం. రాష్ట్రాల హక్కులను అన్నిస్థాయిలో కాపాడుతాం' అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మన దేశ భూభాగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువులకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి మాకు పాఠాలు చెబుతోందని ప్రధాని మోడీ మండిపడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోదీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం. తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మాత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు. 1990లో కేంద్రంలో మా మద్దతుతో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను 'భారతరత్న'తో సత్కరించిందని మోదీ గుర్తుచేశారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ నుంచి కాంగ్రెస్‌కు ఓ సవాల్ ఎదురైందని పరోక్షంగా మమతా బెనర్జీ వ్యాఖ్యలను ప్రస్తావించారు. హస్తం పార్టీ 40 స్థానాలు కూడా సాధించలేదని అన్నారు. కనీసం మీరు 40 సీట్లయినా గెలవాలని నేను కోరుకుంటున్నా అని ప్రధాని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభలో ఇటీవల ఖర్గే చేసిన ప్రసంగాన్ని కూడా ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో మాకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని నేను ఆశ్చర్యపోయా. బహుశా ఆ రోజు వారి స్పెషల్ కమాండర్లు ఇద్దరు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌ను ఉద్దేశిస్తూ ఆ రోజు సభకు రాలేదేమో అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తి ని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్టప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ, ఆయన కనీసం దేన్నీ స్టార్ట్ చేయడు అని ఎద్దేవా చేశారు. రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా ఎందుకు మీరు మార్చ లేదు? వార్ మెమోరియల్ ఎందుకు ఏర్పాటు చేయలేదు? ప్రాంతీయ భాషలపై ఎందుకు దృష్టి పెట్టలేదు? అని మోదీ ప్రశ్నించారు. కులగణన అంటూ కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్‌పై మోదీ మాట్లాడుతూ, దళిత్-పిచ్చా-ఆదివాసీలకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఆరోపించారు. ఒకప్పుడు వాళ్లే కాదనుకున్న ఈ డిమాండ్‌ను ఇప్పుడు వాళ్లే ప్రస్తావిస్తున్నారని ఎద్దేవా చేశారు. శామ్ పిట్రోడాను ప్రధాని ప్రస్తావిస్తూ, ఇటీవల ఆయన రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ అబేంద్కర్ పాత్రను తక్కువ చేస్తూ, నెహ్రూ చాలా కీలక పాత్ర పోషించారంటూ చెప్పారని అన్నారు.

# ఆపన్న హస్తం అందించేది భారత దేశమే

ఎక్కడ జాంబియా, ఎక్కడ భారత్. ఆఫ్రికా ఖండంలో ఉన్న దేశమే జాంబియా. బ్రిటీష్ పాలనలో నుండి 24, అక్టోబర్ 1964న స్వతంత్రం పొందింది. జాంబియా దేశం రాజధాని లుసాకా. మతం క్రైస్తవం. బాష ఆంగ్లం సహజ వనరులు ఉన్న దేశం. పౌరులు సంస్కారవంతులు, మంచి క్రమశిక్షణ ఉన్న వారు. ఇతరులకు సహాయ పడే వారు అనే పేరు ఉంది. జాంబియాలో మొత్తం పది ప్రొవిన్స్‌లు (రాష్టాలు ) ఉన్నాయి. జాంబియా అభివృద్ధిని చూసి ప్రపంచ బ్యాంకు "అత్యంత వేగంగా, త్వరిత గతిన సంస్కరణలు గల దేశాలలో ఒకటి "అని కితాబు ఇచ్చింది. అయితే పరిస్థితుల దృష్యా గత ఏడాది అక్టోబర్ నుండి నేటి వరకు 'కలరా వ్యాపించి దేశ ప్రజలను, చిన్నారులను ఇబ్బందులకు గురి చేసింది. ఈ కలరా తో వైద్యశాలలు కిట కిటలాడుతున్నాయి. ఈ వ్యాదితో ఇప్పటి వరకు దాదాపు ఆరు వందలకు పైగా మృతి చెందారు. మరో పదహారు వేల మంది ఇన్ఫెక్షన్ తో తీవ్రంగా బాధపడుతున్నారు. కలరా వ్యా ధి జాంబియా లో తొమ్మిది రాష్టాలలో ప్రభలింది. ఈ కలరా వ్యాధి అరికట్టుటకు ప్రజలకు వ్యాక్షినేషన్ వేస్తున్నారు. అయినా కలరా ఒక కొలిక్కి రావడం లేదు. ప్రస్తుతం జాంబియా విపత్కర పరిణామాలను ఎదుర్కొంటోంది. శుద్ధి చేసిన నీరు చాలడం లేదు. మందుల కొరత కూడా ఉంది. అది చూసి చలించిన భారత్ జాంబియా కు సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. విశ్వంలో ఏ దేశమైన, అది శత్రు దేశమైన సహాయ, సహకారాలు అందించేది భారత్ ఒక్కటే అదే మన విదేశాంగ లక్షణం. భారత్, జాంబియాకు క్లోరిన్ మాత్రలు, ఓ. ఆర్. ఎస్ పాకెట్స్, నీటి శుద్ధి యంత్రాలు అందిస్తోంది. ఎక్కడ ఆఫ్రికా ఖండం, ఎక్కడ ఆసియా ఖండం. ఈ విశ్వం లోనే భారత్ కు మంచి పేరు ఉంది. జాంబియా కు సహాయం చేయటంలో భారత్ చిత్త శుద్ధి ప్రదర్శించింది. సాయం కూడా పెద్ద ఎత్తున చేస్తోంది. జాంబియా కూడా సహకరిస్తూ భారత్ ను ప్రశంసిస్తోంది. వ్యాది నిర్మూలనకు జాంబియా విశ్రాంతి వైద్య సిబ్బందిని కూడా వినియోగిస్తోంది. వారు కూడ భారత్ చేస్తున్న సహాయం మరువలేనిది అని చెప్పడం గమనార్హం. జాంబియా లో కలరా వ్యాది అరికట్టుటకు, అక్కడ మాములు పరిస్థితులు వచ్చే వరకు భారత్ సహాయం చేస్తున్నే ఉంటుంది. భారత్ చేస్తున్న సహాయం చూసి కొన్ని దేశాలు భారత్ కు వస్తున్న మంచి పేరు పట్ల కినుక వహిస్తూ ఉంటాయి. అయినా భారత్ వెనక్కి తగ్గదు. భారత్ వి దేశంగా లక్షణం ఏమిటంటే ప్రధమ ప్రధాని పండిట్ జవహర్ నెహ్రూ కాలం నుండి నేటి ప్రధాని నరేంద్ర మోదీ వరకు ఒక్కటే ఆపత్కాలంలో ఆదుకునేది భారత్ ఒక్కటేనని. ఆనాటికి, ఈనాటికి మా విధానం మారదు అని స్పష్టంగా చెప్పిన దేశం భారతే.

**కనుమ ఎల్లారెడ్డి, ఆస్టిన్, టెక్సస్ స్టేట్,**
**అమెరికా, 93915 23037**

# మయన్మార్‌లో క్షీణిస్తున్న శాంతిభద్రతలు

**రఖైన్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు**

**అటువైపు వెళ్లొద్దని భారతీయులకు ప్రభుత్వం హెచ్చరిక**

న్యూఢిల్లీ : మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రంలో భద్రతా పరిస్థితులు క్షీణిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక అడ్వైజరీ జారీ చేసింది. హింసాకాండ పెరిగిపోతుండడంతో భారతీయ పౌరులు ఎవరూ ఆ రాష్ట్రానికి వెళ్లొద్దని సూచించింది. హింసాత్మక పరిస్థితులతోపాటు టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో అంతరాయం, నిత్యావసర వస్తువుల కొరత వంటి దారుణ పరిస్థితులు నెలకొన్నాయని వివరించింది. ఇలాంటి పరిస్థితుల కారణంగా అక్కడికి వెళ్లొద్దని, ఇప్పటికే అక్కడ ఎవరైనా ఉంటే తక్షణమే ఆ రాష్ట్రం నుంచి వెళ్లిపోవాలని భారతీయులను కోరింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక అడ్వైజరీని విడుదల చేసింది. కాగా మయన్మార్‌లో ఫిబ్రవరి 1, 2021న సైనిక ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ప్రజాస్వామ్యం పునరుద్ధరణకు డిమాండ్ చేస్తూ తీవ్రస్థాయిలో హింసాత్మక నిరసనలు జరుగుతున్నాయి. రఖైన్ రాష్ట్రంతో పాటు పలు ఇతర ప్రాంతాల్లో గతేడాది అక్టోబర్ నుంచి సాయుధ జాతి సమూహాలు, మయన్మార్ మిలిటరీ మధ్య తీవ్రమైన ఘర్షణలు జరుగుతున్నాయి. ఫలితంగా అక్కడ హింసాకాండ నెలకొంది. ఈ హింస గతేడాది నవంబర్ నాటికి కీలకమైన మయన్మార్ పట్టణాలతో పాటు భారతదేశ సరిహద్దు సమీప ప్రాంతాలకు విస్తరించాయి. మయన్మార్ సైన్యం తన ప్రత్యర్థులు, సైనిక పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు చేస్తోంది. ఈ పరిణామం మణిపూర్, మిజోరాం రాష్ట్రాల్లో శాంతిభద్రతకు ముప్పుగా పరిణమించే అవకాశాలున్నాయి. అందుకే ఈ పరిణామాలపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాగా భారత్‌కు మయన్మార్ వ్యూహాత్మక పొరుగు దేశాలలో ఒకటిగా ఉంది. మిలిటెన్సీ ప్రభావిత రాష్ట్రాలైన నాగాలాండ్, మణిపూర్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాలతో మయన్మార్ 1,640 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటోంది. అందువల్ల అక్కడ ఇప్రభావం మన ప్రాంతంపై పడకుండా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుంది.

# బిజెపి,బిఆర్ఎస్‌ల మధ్య లోపాయకారి ఒప్పందం

**త్వరలోనే బట్టబయలు అవుతుంది**

**అందుకే పార్టీని వీడానన్న బిఆర్ఎస్ ఎంపి**

న్యూఢిల్లీ : బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయకారి ఒప్పందం కారణంగానే తాను బిఆర్ఎస్‌ను వీడడి కాంగ్రెస్‌లో చేరానని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ అన్నారు. ఈ రెండు పార్టీల మధ్య రాజకీయ అవగాహన ఉందన్నారు. అంతర్గతంగా ఏ రకంగా ఒప్పందాలు జరుగుతున్నాయో రానున్న కాలంలో మీడియా మిత్రులు, అందరూ గమనిస్తారని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ అన్నారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్నటువంటి రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్ గెలిచే స్థానాలలో బీజేపీ అంతర్గతంగా మద్దతు ఇస్తుందని... అలాగే బీజేపీ గెలిచే స్థానాలలో బీఆర్ఎస్ అంతర్గతంగా మద్దతు ఇస్తుందని భావిస్తున్నానని అన్నారు. తాను పార్టీ మారడానికి కారణాలు ముందే వివరించానని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఎంపీ సమాధానం ఇచ్చారు. తన నియోజకవర్గానికి సేవ చేయడం కోసం 18 ఏళ్ల సర్వీస్ వుండగానే రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానని వెంకటేష్ తెలిపారు. తొలుత కాంగ్రెస్‌లో చేరి చెన్నూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయానని, తర్వాత టీఆర్ఎస్ నుంచి పెద్దపల్లి ఎంపీగా గెలిచానని చెప్పారు. ఈరోజు బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న పరిణామాల కారణంగా ఆ పార్టీకి రాజీనామా చేశానన్నారు. పెద్దపల్లి ఎంపీగా రాష్ట్ర సమస్యలపై గళం బలంగా వినిపించానని, ఐదేళ్లు బీజేపీతో యుద్ధం చేసిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అదే పార్టీతో చేతులు కలపడం తనకు నచ్చలేదని.. బాధించిందన్నారు. అందుకే తనకు రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. దేశాన్ని జాతి, మతం, కులం ఆధారంగా విభజిస్తున్న బీజేపీని వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో వంటి కార్యక్రమాలు తనను ప్రేరేపించాయని వెంకటేష్ తెలిపారు.

# పాక్‌లో వరుస పేలుళ్లు.. 22 మంది మృతి

బలూచిస్థాన్ : పాకిస్థాన్‌లోని నైరుతి ప్రావిన్స్‌లోని బలూచిస్థాన్‌లోని ఎన్నికల అభ్యర్థుల కార్యాలయాల సమీపంలో బుధవారం రెండు పేలుళ్లు సంభవించాయని స్థానిక అధికారులు తెలిపారు. ఈ పేలుళ్లలో 22 మంది మృతి చెందారు. గురువారం పాకిస్థాన్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. భద్రతపై ఆందోళనలు తలెత్తాయి. ఇటీవలి నెలల్లో పెరుగుతున్న తీవ్రవాద దాడులు, ఆర్థిక సంక్షోభం, అణ్వాయుధ దేశాన్ని దడపుట్టిస్తున్న ఇతర కష్టాలు ఉన్నప్పటికీ పాకిస్థాన్ ఎన్నికలకు వెళ్తోంది. తాజాగా గత ఎన్నికల్లో గెలిచిన మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైలు శిక్ష మధ్య పాక్ ఈ డిసిషన్ తీసుకుంది. పిషిన్ జిల్లాలో స్వతంత్ర ఎన్నికల అభ్యర్థి కార్యాలయంలో మొదటి దాడి జరిగింది. ఈ దాడుల్లో 12 మంది మృతి చెందారు. ఆఫ్ఘన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఖిల్లా సైఫుల్లా పట్టణంలో రెండవ పేలుడు జమియాత్ ఉలేమా ఇస్లాం (%జీఖI%) కార్యాలయం సమీపంలో జరిగింది. ఈ దాడుల వెనుక ఎవరున్నారనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఇస్లామిస్ట్ మిలిటెంట్ పాకిస్తానీ తాలిబాన్, బలూచిస్తాన్ నుంచి వచ్చిన వేర్పాటువాద గ్రూపులతో సహా అనేక గ్రూపులు పాకిస్థాన్ రాజ్యాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవలి నెలల్లో దాడులు చేశాయి.పిషిన్‌లో పేలుడు జరిగిన ప్రదేశానికి దగ్గరగా ఉన్న ఖాన్‌జాయ్ ఆసుపత్రిలో మరణించిన వారి సంఖ్య 12గా ఉంది. ఈ పేలుడులో దాదాపు 25 మందికి పైగా గాయపడినట్లు పిషిన్ జిల్లా డిప్యూటీ కమిషనర్ జుమ్మా దాద్ ఖాన్ తెలిపారు. ఎన్నికల ముందు రోజు రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ప్రశాంతంగా ముగిసిన తర్వాత ఈ దాడులు జరిగాయి. జైలు శిక్ష అనుభవిస్తోన్న పాక్ మాజీ ప్రధాని ఖాన్, ఓటు వేసిన తర్వాత పోలింగ్ బూత్‌ల వెలుపల వేచి ఉండాల్సిందిగా తన మద్దతుదారులను కోరారు. బూత్‌ల దగ్గర ఖాన్ మద్దతుదారులు పెద్ద ఎత్తున గుమిగూడడం ఉద్రిక్తతలను పెంచుతుందని అతని పార్టీ ప్రచారంపై నిషేదం విధించారు. రాజకీయాల్లో జోక్యం చేసుకోవడాన్ని సైన్యం ఖండిరచింది.

# నిలోఫర్ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

హైదరాబాద్ :
లోఫర్ ఆసుపత్రి మొదటి అంతస్తు ల్యాబ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఆసుపత్రి లోపల దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో పిల్లలు, తల్లిదండ్రులు, అస్పత్రి సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. తక్షణమే ఈ ప్రమాదంపై అధికారులు స్పందించారు.

# దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ కుయుక్తులు



**న్యూఢిల్లీ:**

దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దుయ్యబట్టారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరికొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. వారు నా మాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే చివరి సమావేశాలు కావడంతో దేశాభివృద్ధి సహా, పొలిటికల్ అంశాలను సైతం టచ్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ తీరును తూర్పారబట్టడంతో పాటు దక్షిణాది రాష్ట్రాలపైనా మాట్లాడారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. తమకు అన్ని రాష్ట్రాలు సమానమే అని పేర్కొన్నారు. కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచిందన్నారు. ఇందులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. ఈ కారణంగానే జీ20 భేటీలను దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రాలకు కావాల్సినన్ని నిధులు ఇస్తామని, ఫెడరలిజానికి తమ మద్దతు ఉంటుందన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే పనిచేశానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. నిధులు రావడం లేదని ఢిల్లీలో ఒక రాష్ట్రం ధర్నాకు దిగడం తనకు బాధకలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. తమకు రాష్ట్రాలపై వివక్ష లేదన్నారు. దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా అని ప్రశ్నించారు. 'బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా? మా రాష్ట్రం.. మా ట్యాక్స్ అంటారు.. ఇదక్కడి వితండవాదం. దేశం అంటే దేహం లాంటిది.. అన్ని ప్రాంతాలను సమానంగా చేస్తాం. రాష్ట్రాల హక్కులను అన్నిస్థాయిలో కాపాడుతాం' అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మన దేశ భూభాగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువులకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి మాకు పాఠాలు చెబుతోందని ప్రధాని మోడీ మండిపడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోదీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం. తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మాత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు. 1990లో కేంద్రంలో మా మద్దతుతో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను 'భారతరత్న'తో సత్కరించిందని మోదీ గుర్తుచేశారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ నుంచి కాంగ్రెస్‌కు ఓ సవాల్ ఎదురైందని పరోక్షంగా మమతా బెనర్జీ వ్యాఖ్యలను ప్రస్తావించారు. హస్తం పార్టీ 40 స్థానాలు కూడా సాధించలేదని అన్నారు. కనీసం మీరు 40 సీట్లయినా గెలవాలని నేను కోరుకుంటున్నా అని ప్రధాని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభలో ఇటీవల ఖర్గే చేసిన ప్రసంగాన్ని కూడా ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో మాకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని నేను ఆశ్చర్యపోయా. బహుశా ఆ రోజు వారి స్పెషల్ కమాండర్లు ఇద్దరు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌ను ఉద్దేశిస్తూ ఆ రోజు సభకు రాలేదేమో అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తి ని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్టప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ, ఆయన కనీసం దేన్నీ స్టార్ట్ చేయడు అని ఎద్దేవా చేశారు. రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా ఎందుకు మీరు మార్చలేదు? వార్ మెమోరియల్ ఎందుకు ఏర్పాటు చేయలేదు? ప్రాంతీయ భాషలపై ఎందుకు దృష్టి పెట్టలేదు? అని మోదీ ప్రశ్నించారు. కులగణన అంటూ కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్‌పై మోదీ మాట్లాడుతూ, దళిత్ 'పిచ్చా' ఆదివాసీలకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఆరోపించారు. ఎలాంటి రిజర్వేషన్లను, ముఖ్యంగా ఉద్యోగాల్లో కోటాకు తాను వ్యతిరేకమని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అప్పటి ముఖ్యమంత్రులకు లేఖ రాసారని, ఈ వర్గాలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇస్తే పని ప్రమాణాలు తగ్గిపోతాయని నెహ్రూ భావనగా ఉండేదన్నారు. ఒకప్పుడు వాళ్లే కాదనుకున్న ఈ డిమాండ్‌ను ఇప్పుడు వాళ్లే ప్రస్తావిస్తున్నారని ఎద్దేవా చేశారు. శామ్ పిట్రోడాను ప్రధాని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ మార్గదర్శకులలో ఒకరు అమెరికాలో కూర్చుంటారని, ఇటీవల ఆయన రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ అబేంద్కర్ పాత్రను తక్కువ చేస్తూ, నెహ్రూ చాలా కీలక పాత్ర పోషించారంటూ చెప్పారని అన్నారు. కేంద్రంలో తమ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడానికి ఇంకెంతో దూరం లేదని ప్రధాని మోదీ అన్నారు. కొందరు దీనిని మోదీ 3.0 అని అంటున్నారని చెప్పారు. మోదీ 3.0లో వికసిత్ భారత్‌ను మరింత పటిష్టం చేస్తామని, రాబోయే ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు పెరుగుతాయని, అనేక మంది డాక్టర్లు వస్తారని, చికిత్స ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. యోడీ ప్రసంగిస్తున్నంతసేపు అధికార పార్టీ ఎంపిలు బల్లలు చరిచి సంతోషం వ్యక్తం చేశారు.

# జపాన్‌లో రికార్డు స్థాయిలో హిమపాతం

హక్కైడో : జపాన్‌లో ఇటీవల రికార్డు స్థాయి హిమపాతం మొదలు కావడంతో అరుదైన కిల్లర్ వేల్స్‌కు ప్రాణాల మీదకు వచ్చింది. ఉత్తర జపాన్‌లోని హక్కైడో తీరంలో గల రౌస్ అనే ప్రదేశానికి కిలో మీటరు దూరంలో గడ్డకట్టిన నీటి మధ్య చిన్న ఖాళీ ప్రాంతంలో దాదాపు 10 కిల్లర్ వేల్స్ చిక్కుకున్నాయి.ఇవి కదలడానికి జాగా లేకపోవడంతో.. తలలను నీటి బయటపెట్టి శ్వాస తీసుకునేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నాయి. దీనికి సంబంధించిన ఫోటోలను జపాన్ జాతీయ టెలివిజన్ ఛానెల్ ప్రసారం చేసింది. ఆ మూగజీవాలు గాలి ఆడకపోవడంతో నానా అవస్థ పడుతున్న తీరు చూసి జంతుప్రేమికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ప్రాంతాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. కిల్లర్ వేల్స్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏటా రౌస్ దగ్గరకు పెద్ద ఎత్తున పర్యటకులు వెళ్తుంటారు.అయితే, ఈ దృశ్యాలను చూసిన కొందరు మత్స్యకారులు అధికారులను అలర్ట్ చేశారు. ఆర్కాస్‌ను రక్షించేందుకు అక్కడకు చేరుకోవడం కోస్టుగార్డ్ సిబ్బందికి తీవ్ర ఇబ్బందిగా మారింది. అక్కడి నీరు మొత్తం గడ్డ కట్టిపోయింది. మంచు కరిగిపోయే వరకు తాము ఏమీ చేయలేమని అధికారులు తెలిపారు. అలాగే, 2005లో కూడా ఇలానే మంచులో ఆర్కాస్ చిక్కుకుపోయి ప్రాణాలను కోల్పోయాయి. ఆ ఘటన కూడా రౌస్ సమీపంలోనే జరిగింది. ఉత్తరార్థ గోళంలో లోతట్టు ప్రాంతంగా హక్కైడోను పేర్కొంటారు. గతంలో ఇక్కడ భారీగా మంచు గడ్డకట్టి ఉండేదని శాస్త్రవేత్తలు చెబుతుంటారు.

# ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో భగవద్గీతపై ప్రమాణం చేసిన ఎంపీ

న్యూయార్క్ : ఆస్ట్రేలియన్ పార్లమెంట్ ఇవాళ ఒక చారిత్రాత్మక ఘట్టానికి సాక్షిగా భారత సంతతికి చెందిన బారిస్టర్ వరుణ్ ఘోష్ భగవద్గీతపై చేయి వేసి ప్రమాణ స్వీకారం చేశారు. ఆస్ట్రేలియన్ పార్లమెంట్‌లో ఈ ఘనత సాధించిన తొలి సభ్యుడిగా ఆయన నిలిచారు. అతను పశ్చిమ ఆస్ట్రేలియాకు చెందిన వ్యక్తి.. ఫెడరల్ పార్లమెంట్ సెనేట్‌లో ఆస్ట్రేలియా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడానికి లెజిస్లేటివ్ అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ అతన్ని ఎన్నుకున్నాయి. అనంతరం నేడు ఆయన ప్రమాణ స్వీకారం చేశారు.ఇక, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ ట్విట్టర్‌లో ఈ విషయాన్ని వెల్లడిరచారు. పశ్చిమ ఆస్ట్రేలియా నుంచి మా కొత్త సెనేటర్ వరుణ్ ఘోష్‌కు స్వాగతం.. భగవద్గీతపై ప్రమాణం చేసిన మొదటి ఆస్ట్రేలియా సెనేటర్ సెనేటర్ ఘోష్ అని తెలిపాడు.. సెనేటర్ ఘోష్ తన కమ్యూనిటీకి, వెస్ట్ ఆస్ట్రేలియన్ల కోసం బలమైన గొంతుకగా ఉంటారని కోరుతున్నాను అని పేర్కొన్నారు.అయితే, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కూడా వరుణ్ ఘోష్‌కు స్వాగతం పలికారు. అయితే, పెర్త్‌లో నివాసం ఉంటున్న వరుణ్ ఘోష్ వృత్తిరీత్యా న్యాయవాది.. అతను వెస్ట్రన్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం నుంచి ఆర్ట్స్ అండ్ లా లో పట్టా పొందాడు.. గతంలో న్యూయార్క్‌లో ఫైనాన్స్ అటార్నీగా, వాషింగ్టన్‌లోని ప్రపంచ బ్యాంకులో సలహాదారుగా పని చేసిన అనుభవం ఉందని ఆస్ట్రేలియా ప్రధాని తెలిపారు.

# తమిళనాట బిజెపి బలోపేతంపై దృష్టి

**పార్టీలో చేరిన 15 మంది మాజీ ఎమ్మెల్యేలు, ఓ ఎంపి**

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల ముంగిట తమిళనాడులో పార్టీ బలోపేతంపై భాజపా దృష్టి సారించింది. ఈ క్రమంలో రాష్ట్రానికి చెందిన 15 మంది మాజీ ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ బుధవారం పార్టీలో చేరారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు అన్నామలై సమక్షంలో కేంద్ర మంత్రులు రాజీవ్ చంద్రశేఖర్, ఎల్. మురుగన్‌లు పార్టీలో చేరినవారికి కండువా కప్పి ఆహ్వానించారు. వీరిలో ఎక్కువ మంది అన్నాడీఎంకే కు చెందినవారు కావడం..ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బగా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నాయకుల చేరికతో తమిళనాడులో భాజపా మరింత బలోపేతమవుతుందని, ప్రధాని మోదీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నామలై ధీమా వ్యక్తం చేశారు.

# విశాఖ ఉక్కు..పోలవరం పడకేసినట్లే

**మొదటిపేజీ తరువాయి**

ప్రజా సంఘాలు, లెఫ్ట్ పార్టీలు మాత్రమే వారికి మద్దతుగా పోరాడుతున్నాయి. కేంద్రం తీరును ఎండగట్టడంలో సిఎం జగన్ ఎందుకనో భయపడుతున్నారు. . విశాఖ ఉక్కుపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సిఎం జగన్ ప్రధాని మోడీకి లేఖ రాసి చేతలు దులుపుకున్నారు. కేంద్రాన్ని ఇలదీసేంత బలం లేదని ఒప్పు కున్నారు. కేంద్రంలో మైనార్టీ ప్రభుత్వం ఉంటే తప్ప మనం నిలదీయలేమని రోక్షంగా అంగీకరించారు. అధికారంలో ఉన్నందున కేంద్రాన్ని నిలువరించే బాధ్యత నుంచి ఆ పార్టీ కూడా తప్పుకోజాలదు. నిజానికి దివంగత రాజశేఖర్ రెడ్డి లాంటివారు ఉండివుంటే ఇలా జరిగేదా అన్న ప్రశ్న వస్తోంది. ప్రధాని మోడీయే కాదు..సోనియాను కూడా ఎదరించే సత్తా ఉన్న నేత దివంతగ వైఎస్ మాత్రమే. ఆయన తనయుడిగా జగగన్ ఆ సత్తా చాటలేకపోతున్నారు. కార్యనిర్వాహక రాజధాని పేరిట విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ పునాదులను మరింత పటిష్ఠం చేసుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విశాఖ స్టీల్ సవాల్ కానుంది. విశాఖకు రాజధానిని తరలిస్తున్నట్లు చెబుతున్న సిఎం జగన్ విశాఖకు మకుటాయమానంగా ఉన్న విశాక ఉక్కు విషయంలో నిర్లిప్త ధోరణిలో ఉన్నారు. అయినా విశాఖకు రాజధాని తరలించలేక పోయారు. ఇప్పటికైనా వివిధ అంశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్రంపై ఒత్తిడి పెంచితేనే జగన్‌పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. కేంద్ర నిర్ణయాన్ని ప్రతిఘటిస్తారా? లేక రాజీ పడిపోతారా? అన్నది తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.. ప్రత్యేక హోదాను అటకెక్కించినట్టుగా విశాఖ ఉక్కు విషయంలో కూడా మౌనంగా ఉండిపోతే జగన్‌కు నష్టమే తప్ప లాభం లేదని గుర్తించాలి. ముఖ్యమంత్రి జగన్ బాటలోనే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు కూడా కేంద్ర పెద్దలకు భయపడి విశాఖ ఉక్కు విషయంలో మెతక వైఖరి అవలంబిస్తే టిడిపికి కూడా పుట్టగతులు ఉండవు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల పక్షాన ముందుండి పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా తెలుగుదేశంపై అధికంగా ఉంది. విశాఖ ఉక్కును కాపాడుకోవడానికైనా రాజకీయ పార్టీలు విభేదాలు పక్కనపెట్టి ఉమ్మడి పోరాటాలకు సిద్ధం కావాలి. రాజధాని కూడా లేకుండా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని కోసం రైతులు తమ భూములను త్యాగం చేస్తే, ఇప్పుడు వారిని ఎగతాళి చేస్తున్నారు. రాజధాని అమరావతి అంటే 29 గ్రామాల ప్రజల సమస్యగానే చూస్తున్నారు. అలాగే అదేదో చంద్రబాబు భూ సమస్యగా చూస్తున్నారు. దీంతోపాటు కేంద్రంతో ఢీకొనలేని స్థితిలో సిఎం జగన్ ఉన్నారు. రాజధాని ఉన్నా లేకపోయినా ఒక్కటే అన్న ధోరణి కనిపిస్తోంది. దీంతో అమరావతి అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారింది. భూములిచ్చిన రైతులు చేస్తున్న పోరాటం అధికార పార్టీని కదిలించలేక పోతోంది. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా రాజధాని వ్యవహారం తమది కాదన్నట్లుగా ఉదాసీనంగా ఉంటున్నారు. అమరావతి తర్వాత పోలవరం ప్రాజెక్టు కూడా ఈ జాబితాలో చేరిపోయింది. పూర్తిస్థాయిలో రిజర్వాయర్ నిర్మించడానికి అవసరమైన నిధులు ఇవ్వడానికి కేంద్రం ససేమిరా అంటున్నా, రాష్ట్ర ప్రభుత్వం కూడా నోరెత్తలేక పోతోంది. మొన్నటి బడ్జెట్‌లో సవరించిన అంచనాలపై మాటమాత్రంగా అయినా ప్రస్తావించలేదు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం అని చెప్పు కోవడమే తప్ప నేతలు అలా భావిస్తున్నట్టుగా లేదు. అమరావతికి, పోలవరానికి పట్టిన గతి తెలిసి కూడా ప్రజల్లో కనీసం చైతన్యం లేకపోవడాన్ని గమనించిన కేంద్రం ఇప్పుడు విభజన హామీలపై పెద్దగా స్పందించడం లేదు. బీజేపీ నాయకులకు కూడా ప్రధాన సమస్యలపై కేంద్రంతో పోరాడే ధైర్యం చాలడం లేదు. త్యాగాల పునాదుల మీద నిర్మించిన విశాఖ ఉక్కును అమ్మేస్తామని చెబుతున్నా బిజెపి నేతలు నోరు మెదపడం లేదు. కేందప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విశాఖ ఉక్కు ఉద్యోగులు, వివిధ కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్నా పట్టించుకోవడం లేదు. జనసేన సహకారంతో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబు సవాలు విసురుతున్న తరుణంలో ఈ మూడు ప్రధాన సమస్యలపై ఎలాంటి వైఖరి తీసుకోబోతున్నారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్య ఉంది.

# రాజకీయంగా పట్టు పెంచుకుంటున్న షర్మిల

ఈ క్రమంలో ఇటీవల పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రత్యేక హోదా సహా పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన సీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధుల అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రధానికి లేఖ రాశారు. అనంతరం.. ఢిల్లీలోని ఏపీ భవన్ కేంద్రంగా నిరసన కూడా వ్యక్తం చేశారు. ఇక, ఇప్పుడు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏపీ విభజన చట్టంలోని అంశాలను అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలని కోరుతూ..ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు లేఖలు సంధించారు. వేర్వేరుగా రాసిన ఈ లేఖల్లో విషయం ఒక్కటే అయినా షర్మిల.. రాష్ట్ర సమస్యలను ప్రస్తావించారు. వీటిపై ఇప్పుడే స్పందిం చాలని.. ఎన్నికల వేళ కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని ఆమె సూచించారు. ఏపీ సీఎం జగన్‌కు, టీడీపీ అధినేత చంద్రబాబుకు రాసిన లేఖల్లో షర్మిల.. పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రత్యేక హోదా సహా విభజన హామీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లుగా చేసిన ద్రోహం అసెంబ్లీ వేదికగా చర్చించి హామీలన్నింటినీ వెంటనే అమలు చేసేందుకు అసెంబ్లీలో ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కుల తీర్మానాన్ని వెంటనే ఆమోదించి కేంద్రానికి, రాష్ట్రపతికి పంపాలని సీఎం జగన్‌కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం గడిచిన పదేళ్లలో అటు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో మొదటి ఐదేళ్లు టీడీపీ, ఇప్పుడు వైసీపీ పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్నా పునర్విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం, అత్యంత బాధాకరమని షర్మిల పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటులో భాగంగా ప్రత్యేక హోదా సహా పోలవరానికి జాతీయ హోదా వంటి ముఖ్యమైన హామీలు పొందుపరిచారు. కానీ విభజన అనంతరం కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీ ఆ హామీలను పూర్తిగా పక్కనపెట్టేసింది. నాడు బీజేపీతో అప్రకటిత పొత్తులో ఉన్న మీ పార్టీ.. ఐదున్నర కోట్ల ప్రజల ఆశలను, ఆశయాలను తీర్చే హామీలను సాధించుకోవడానికి పోరాటం చేయలేదని తన లేఖలో షర్మిల ప్రస్తావించారు. జరిగిన అన్యాయాన్ని సరిచేస్తామనే వాగ్దానంతో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కానీ పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడైనా విభజన సమస్యలపై స్పందించాలని షర్మిల సూచించారు. 2014లో అధికారంలోకి వచ్చాక కేంద్రంలోని బీజేపీతో పొత్తులో ఉండి కూడా ప్రత్యేక హోదా సాధించలేకపోయాం. అటు పోలవరం పునరావాసంతో కలిపి వ్యయం భరిస్తూ కేంద్రం కట్టాలని చట్టంలో ఉన్నా నేటికీ ప్రాజెక్టు నిర్మాణం ముందుకు కదలట్లేదు. అయినా విభజన హామీలపై టీడీపీ నిలదీసే ప్రయత్నం చేయడం లేదు. హోదా కావాలని ఒకసారి, హోదా అవసరం లేదని మరోసారి మాట మారుస్తూ ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆశలపై నీళ్లు చల్లిన మీరు ఇప్పటికైనా కళ్లు తెరవాలని టీడీపీ అధినేత చంద్రబాబుకు సూచించారు. విభజన జరిగి పదేళ్లయినా ఇప్పటికీ ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు నైరాశ్యంలో ఉండి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏంటని అల్లాడిపోతున్నారు. తమ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే విభజన హామీల అమలు కోసం ఎదురు చూస్తున్నారు. ఆనాడు సిరి సంపదలు, సంక్షేమం, అభివృద్ధితో పాటు దేశానికే అన్న పూర్ణగా ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం, నేడు అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురవుతున్న విషయాన్ని మీరు గమనిస్తూనే ఉన్నారు. ప్రత్యేక హోదా అన్నిటికీ సంజీవని అని చెప్పిన మీ పార్టీ.. మళ్లీ మాతో కలిసి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పోరు ఉధృతం చెయ్యాలని మేము కోరుకుంటున్నాం అని షర్మిల తెలిపారు. ప్రజల గొంతుకగా, వారి ఆశలకు దర్పణంగా, నిబద్ధతతో విభజన హామీలపై కలిసి పోరాడదామని కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిల పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ప్రతిపక్షాలన్నీ ఏకమై, రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రంకోసం నిలబడి, కలబడాలని పిలుపునిస్తున్నాము. అఖిల పక్షాన్ని తీసుకువెళ్లి ఢిల్లీలో మన రాష్ట్ర గళం విప్పాలని ప్రతిపక్షాలన్నీ కలిసికట్టుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని, ఒత్తిడి తీసుకురావాలని, దీనికోసం మీరు మాతో కలిసిరావాలని విజ్ఞప్తి చేస్తున్నము. దీనికి మీరు చొరవ చూపితే, కాంగ్రెస్ అన్నివిధాలుగా సహకరిస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు తరవాతే మాకు ఏదైనా అని కాంగ్రెస్ పార్టీ తరపున తెలియజేస్తున్నామని షర్మిల పేర్కొన్నారు.

**ప్రత్యేక హోదాపై కలిసి డిమాండ్ చేద్దాం**

ఏపీలో రాజకీయాలు నోటిఫికేషన్ కంటే ముందే వేడెక్కుతున్నాయి. ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేలుస్తున్నారు. అయితే తాజాగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి వైఎస్ జగన్, టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రత్యేక లేఖ రాశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలపై స్పందించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా, విశాఖ కేంద్రంగా నూతన రైల్వే జోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధులు, కడపలో ఉక్క కర్మాగారం, కొత్త రాజధాని నగర నిర్మాణానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేలా అందరం కలిసి డిమాండ్ చేయాలన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటించాలని పేర్కొన్నారు. మరోసారి ప్రజల గొంతుకగా రాష్ట్ర ప్రయోజనాల కోసం వారి ఆశలకు దర్పణంగా, నిబద్ధతతో కలిసి పోరాడుదామని కోరారు. అధికార, ప్రతిపక్షాలన్నీ ఏకమై రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగాలని అన్ని పార్టీలకు విజప్తి చేస్తున్నట్లు రాసుకొచ్చారు. నాడు తెలంగాణ ఏర్పాటులో భాగంగా విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరుగకుండా అభివృద్ధి, పునర్నిర్మాణం అత్యంత వేగంగా జరగాలనే ఉద్దేశ్యంతో ఈ లేఖను రాస్తున్నట్లు తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి, రాష్ట్రపతికి పంపటానికి కృషిచేయాలన్నారు. దీనికోసం అన్నిపార్టీలు ఏకమై తమ గళాన్ని వినిపించాలని కోరారు.

## ఇల్లందులో బీజేపీ గావ్ చలో కార్యక్రమం..



**ఇల్లందు,ఫిబ్రవరి7(నినాదం న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు ఎల్బీఎస్ నగర్ బూత్ నెంబర్ 83 లో బీజేపీ గావ్? చలో(పల్లెకు పోదాం)అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్తీని పరిశీలించి పలు సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఏరియాలో ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, రైల్వే స్టేషన్ రోడ్డు మార్గాన శిథిలమైన డ్రైనేజీ, శాఖ గ్రంథాలయ అప్డేటెడ్ సమాచారం లేకపోవడం,పక్కనే ఉన్న బాలికల హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థినిలకు ప్రయోగశాల,పారిశుద్ధ సమస్యలు పరిష్కరించడంలో విఫలం పై ఖండించారు.ఒకే ఏరియాలో ఇన్ని సమస్యలుంటే తెలంగాణ రాష్ట్రంలో ఇల్లందు మున్సిపాలిటీకి ఉత్తమ మున్సిపాలిటీగా గుర్తింపు ఎలా వచ్చిందో అర్థం కావడం లేదన్నారు.తక్షణమే సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం కొరకు కృషి చేయాలని తాసిల్దార్,మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రం అందజేశారు.జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు బోడ సురేందర్ నాయక్,జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్,నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ,పట్టణ అధ్యక్షులు కొల్లి సంజీవరెడ్డి,ఉపాధ్యక్షులు శివకుమార్,ప్రధాన కార్యదర్శి నాగరాజు,కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సుచిత్ర పాసి,సునీత,పట్టణ యువమోర్చా నాయకులు సందీప్,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల నిర్వహణపై గ్రామసభలు

- గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర కార్యదర్శులదే: ఎంపీడీవో



**కారేపల్లి, ఫిబ్రవరి 07 (నినాదం న్యూస్):** కారేపల్లి మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామ సభలో ప్రత్యేక పారిశుధ్య పనులు, శిథిలావస్థలో ఉన్న భవనాల కూల్చివేత, ప్లాస్టిక్ ని నిర్మూలించడం, ఉపాధి హామీ పనులపై చర్చించి తీర్మానించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర కార్యదర్శులదే అని తెలిపారు. ప్రతి రోజు పనులను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందిని సూచించారు.

## మేడారం జాతరకు తరలివెళ్తున్న భక్తులు

- మొదలైన మేడారం సమ్మక్క సారలమ్మ మొక్కులు



**కారేపల్లి, ఫిబ్రవరి 07 (నినాదం న్యూస్):** మేడారం సమ్మక్క సారలమ్మ మొక్కులు బుధవారం అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. అమ్మవార్లు గద్దెల మీద కొలువు తీరేందుకు మరో రెండు వారాలు గడువున్న భక్తులు మాత్రం ముందస్తు వేడుకల్లో నిమగ్నమయ్యారు. నిలువెత్తు బంగారం (బెల్లం) జోకించుకునేందుకు కిరాణా దుకాణాల వద్ద బారులు తీరారు. అనంతరం ఎత్తు బంగారాలతో ప్రైవేట్ వాహనాలలో మేడారం బయలుదేరి వెళ్లారు. ఇప్పటినుండే మేడారం జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివెళుతున్నారు.

## బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

- సిఐటియు మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నరసింగరావు



**మల్కాజిగిరి, పిబ్రవరి 7(నినాదం న్యూస్):** బీసీడబ్ల్యూ ఓల్డ్ సఫిల్ గూడ అడ్డ వద్ద సంతకాల సేకరణ CITU. ఫిబ్రవరి 16 నా దేశవ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా ఓల్డ్ సఫిల్ గూడ బీసీ డబ్ల్యూ అడ్డా వద్ద బుధవారం సిఐటియు మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దామన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జి షీట్ ప్రకటిద్దాం. అనే నినాదంతో ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చి పదేళ్లు గడుస్తున్న నిరుద్యోగం 50% పెరిగిపోయిందని కార్మికులకు ఉపాధి అమలు కావడం లేదన్నారు. అడ్డ కూలీలకు పట్టణ ఉపాధి పథకాన్ని రూపొందించి 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. ప్రతి అడ్డా కార్మికునికి బిఓసి గుర్తింపు కార్డులు ఇవ్వాలి.సంక్షేమ పథకాలు అమలు జరపాలి. 60 సంవత్సరాలు పైబడిన ప్రతి కార్మికునికి, కార్మికురాలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ఫిబ్రవరి 16న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం లో కార్మికులు, కర్షకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సంతకాల సేకరణలో భవన నిర్మాణ కార్మికులు 70 మంది తో సంతకాల సేకరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ డబ్ల్యూ సంతోష్ మాత అడ్డా ఓల్డ్ సఫిల్ కూడా అధ్యక్ష కార్యదర్శులు ఏ. కృష్ణ, జె. రాజేష్, కమిటీ నాయకులు నారాయణ, వెంకటేష్, సంపత్, ప్రసాద్, గణేష్, ఏడుకొండలు, కోటయ్య, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ దళారుల దందా

- ఊర్లు దాటుతున్న దళారులు
- ముష్టిగింజల కొనుగోలుపై దళారుల కన్ను
- రాత్రికి రాత్రి అమ్మకాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 7 నినాదం న్యూస్:** ఏజెన్సీలోని ఆదివాసుల అడవి తల్లి నుండి సహజ సిద్ధముగా అడవిలో దొరికే ముష్టి గింజలను చెట్టు చెట్టు తిరిగి వాటిని సేకరించి ఆదివాసుల కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన గిరిజన సహకార సంస్థలో జీసిసి కొనుగోలు చేయాల్సి ఉండగా స్థానికంగా అటవీ ఉత్పత్తులు ముష్టి గింజలను ఆళ్లపల్లి మండలంలోని కొందరు ప్రవేట్ వ్యక్తులు కిరాణా షాప్ డీలర్లు దళారులు వారి స్వలాభం కోసం ఏజెన్సీ ప్రాంతంలోని అమాయక గిరిజనులైనటువంటి వారి దగ్గర నుండి తక్కువ రేటుకు కొనుగోలు చేస్తు ప్రభుత్వానికి గండి కొడుతూన్నారు. ప్రభుత్వం ఎన్నోసార్లు ఆటవి ఉత్పత్తులను జిసిసిలో మాత్రమే అమ్మకాలు జరపాలని చెప్తున్నప్పటికీ దళారులు వారి మాటలను లెక్కచేయకుండా గ్రామాలలోని కొంతమంది అండదండలతో కొనుగోలు జరుపుతూ రాత్రికి రాత్రి వాటిని ఊర్లు దాటిస్తూ పెద్ద మొత్తంలో వాటి అమ్మకాల ద్వారా వేళల్లో దళారులు లాభాలు దండుకుంటున్నారు... వాటిపై నిగావుంచవలసిన అధికారులు అటువైపు చూడకపోవడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా కొనసాగిస్తున్నారని పలువురు పరోపణలు ఇంత జరుగుతున్న స్థానిక అధికారులు గానీ గిరిజన సహకార సంఘం అధికారులు ఏజెన్సీ గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడం ఏమిటో అని ఆదివాసులు కొందరు అరోపిస్తున్నారు.



## పట్టుదలతో చదివి మంచిపేరు తీసుకురావాలి

- మెటీరియల్ పంపిణీలో ఎస్సై రామారావు

**కారేపల్లి, ఫిబ్రవరి 07 (నినాదం న్యూస్):** కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ మెటీరియల్ బుధవారం ఎస్సై పుష్పాల రామారావు పంపిణీ చేశారు. కారేపల్లి మోడల్ స్కూల్, కస్తూర్బా, విశ్వనాథపల్లి జిల్లా పరిషత్, గేటు కారేపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన మొత్తం 250 మంది విద్యార్థులు స్టడీ మెటీరియల్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. భవిష్యత్తు ఇంగ్లీష్ లో ఉంచుకొని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి



తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు అక్తర్, ఝాన్సీ సౌజన్య, ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు, సొసైటీల పరిశీలన

**పాలేరు జనవరి 07(నినాదం న్యూస్)**
మండలంలోని నేలకొండపల్లి గ్రామంలో ఎరువుల దుకాణాలు, సొసైటీలను, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, మండల వ్యవసాయ అధికారి అరుణ కుమారి, బుధవారం పరిశీలించారు. ఫెర్టిలైజర్ షాపులలో ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టంలో భాగంగా మండలంలోని గ్రోమోర్ సెంటర్, శ్రీనివాస,శ్రీరామ,తిరుమల, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, దుకాణాలను, తనిఖీ చేశారు. దుకాణదారులకు ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా రైతు ఆధార్ కార్డు నెంబర్ వేసి రైతు వేలిముద్రలతో అమ్మాలని, బిల్లు రాసి రైతు, సంతకం తీసుకొని అమ్మాలని, సూచించారు. ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ రాసి గౌడన్ నిలువలను సరిపోయేట్లుగా చూసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎరువుల నిర్నిత ధరలకే అమ్మాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సొసైటీల యందు యూరియా మరియు ఇతర ఎరువులను ఎప్పుడు నిల్వ ఉండేలా చూడాలని



అన్నారు. రైతులు ఎరువులు పంటలకు మోతాదు కన్నా నిర్ణీత మోతాదులో వినియోగించాలని సూచించారు. అధికంగా యూరియా వాడటం వలన పురుగులు తెగుళ్లు అధికమయ్యే ప్రమాదం ఉందని అందువలన మోతాదులో ఎరువులను వినియోగించి పంట పెట్టుబడి తగ్గించాలని తెలిపారు.

## గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య సమస్యలపై దృష్టి

- ప్రత్యేక పాలనలో అధికారులు, ప్రజాప్రతినిధులు

**పెనుబల్లి ఫిబ్రవరి 7(నినాదం న్యూస్):** పెనుబల్లి మండల పరిధిలోని గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు గ్రామసభలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతి గ్రామంలో 7 వ తేదీ బుధవారం నుండి 14వ తేదీ వరకు జరిగే గ్రామాల్లోని పారిశుధ్య కార్యక్రమాలపై గ్రామ సభలలో చర్చించారు. బుధవారం ఏడవ తేదీ మొదటి రోజున గ్రామాల్లో అలాగే వియం బంజర్ పంచాయతీలో ప్రత్యేక అధికారిగా డి శ్రీనివాస్, స్థానిక ఎంపిటిసి వంగాఝాన్సీ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుధ్య సమస్యల గుర్తింపుకు పాదయాత్ర చేపట్టారు.అలాగే వరుసగా గురువారం గ్రామాల్లోని మురికి కాలువలు, డ్రైనేజీలు శుభ్ర పరచాలి. శుక్రవారం థాంగ్యూ వ్యాధి దోమల నివారణకు ఫ్రైడే డ్రై డే గా పాటించాలి. శనివారం గ్రామాల్లోని పాడుబడిన బావులు, పనికిరాని బోరు బావులను గుర్తించి పూడ్చివేయాలి. ఆదివారం ఉపయోగములేని వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించే విధంగా అవగాహన



కల్పించాలి. సోమవారం గ్రే వాటర్ నిర్మూలనకు స్టాక్ ఫిట్లను ఏర్పాటు చేయాలి. మంగళవారం ఇళ్లలోని మరుగుదొడ్ల వద్ద రెండవ గుంతను ఏర్పాటు చేయవలెను. ఇట్టి పారిశుధ్య నిర్మలన అంశాలపై గ్రామ సభల్లోని చర్చించి కచ్చితంగా అమలుపరిచే విధంగా ప్రత్యేక అధికారులకు, కార్యదర్శులకు ఆదేశాలు జారీ అవ్వడంతో గ్రామసభలు నిర్వహించి గ్రామాల్లో జరిగే శానిటైజేషన్ పనులను ఫోటోలు తీసి సంబంధిత అధికారులకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

## తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతిని జయప్రదం చేయండి



- యంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్

**మియాపూర్ - నినాదం న్యూస్:** కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా నిర్వహించ తలపెట్టిన ర్యాలీ, రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ పిలుపునిచ్చారు.బుధవారం యం.ఏ నగర్ లో జరిగిన యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనం సుధాకర్ కామ్రేడ్ హాజరై కార్యక్రమ కరపత్రాన్ని విడుదలచేసి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి బహుజనుల బంధువు,పేదల పెన్నిధి తాండ్రకుమార్ అని అన్నారు.ఆయన ద్వితీయ వర్ధంతి సందర్భంగా మియాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల తాండ్ర కుమార్ భారీ స్థూపం నుండి యం.ఏ నగర్ వరకు ర్యాలీ,అనంతరం యంసిపిఐ (యు) కార్యాలయం వద్ద కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, పాసిస్ట్,వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నమని,ఈ కార్యక్రమానికి యంసిపిఐ (యు)అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్,పొలిట్ బ్యూరో సభ్యుడు కాటం నాగభూషణం, వల్లపు ఉపేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి,రాష్ట్ర నాయకులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ శ్రేణులను పెద్ద ఎత్తున పాల్గొంటున్నారన్నారు. ఇందులో అందరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు యార్లగడ్డ రాంబాబు గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కుంభం సుకన్య, వి.తుకారాం నాయక్,గాదె మల్లేష్,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శి తుడం అనీల్ కుమార్,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ నాయకులు తాండ్ర కళావతి,అంగడి పుష్ప,ఇ. దశరథ్ నాయక్,,కర్ర దానయ్య, పల్లె మురళి,దేవనూరి లక్ష్మి,బి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో కాయిన్స్ మేళా నిర్వహిస్తున్న యూనియన్ బ్యాంక్ అధికారులు




**పాలేరు జనవరి 07(నినాదం న్యూస్):** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేలకొండపల్లి బ్రాంచ్, కరెన్సీ చెస్ట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో బుధవారం నేలకొండపల్లిలోని ఖమ్మం కోదాడ ప్రధాన రహదారి ప్రక్కనగల పెట్రోల్ బంకు వద్ద నిర్వహించిన కాయిన్స్ మేళ విజయవంతమైంది. ఈ కాయిన్స్ మేళాలో రూ. 1, రూ.2, రూ.5 కాయిన్స్ ఎక్స్చేంజ్ రూపంలో బ్యాంకు ఖాతాదారులకు ప్రజలకు అందించారు. ఈ అవకాశాలను బ్యాంకు ఖాతాదారులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేలకొండపల్లి బ్రాంచ్ మేనేజర్ రాజేశ్వరరావు, బ్యాంకు అధికారి వంగవీటి లక్ష్మణ్ కుమార్, బి వాసు, కరెన్సీ చెస్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లాభపేక్ష కోసం కాకుండా ప్రజల కోసం పని చేసేది ఆర్టీసీ

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**శేరిలింగంపల్లి - నినాదం న్యూస్:** లాభాపేక్ష కోసం కాకుండా ప్రజల కోసమే పనిచేసే ఏకైక సంస్థ ఆర్టీసీ అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ తెలిపారు. కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్ లో ఆర్టీసీ కానిస్టేబుల్ ట్రైనింగ్ పాసింగ్ అవుట్ పెరేడ్ కి పొన్నం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ప్రజలతో పాటు ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం పైన కూడా దృష్టి సారించడం జరుగుతుందనీ అందులో భాగంగా విధి నిర్వహణలో మృతి చెందిన 813 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్టీసీని ప్రథమ స్థానంలో నిలిపేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 15 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ప్రయాణించినట్లు మంత్రి వివరించారు. తమ ప్రభుత్వం రవాణాశాఖ ఉన్న ఖాళీ ఉద్యోగులు భర్తీ చేయడం తోపాటు ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్సులను తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ మాట్లాడుతూ ఆర్టీసీని బలోపేతం చేయడం తోపాటు నూతన బస్సులు కొనుగోలు చేయాలని దృక్పథంతో ఉన్నట్లు చెప్పారు. బడ్జెట్లో 900 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగిందని అన్నారు 2300 బస్సులు కొనుగోలు చేయడానికి ఏర్పాటు చేస్తున్నట్లు సజ్జనార్ వివరించారు.

## పారిశుధ్య వారోత్సవాలు



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 7 నినాదం న్యూస్:** మండల వ్యాప్తంగా 12 గ్రామ పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు భాగంగా మొదటి రోజు గ్రామసభలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు, ఎంపీఓ శ్రీనివాస్, జడ్పిటిసి హనుమంత్, ఎంపీపీ మంజు భార్గవి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత అనేది అందరి బాధ్యత పరిశ్రమలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎలాంటి అంటువ్యాధులు శోకవని విషజ్వరాలు దరిచేరవని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ బాబు, కార్యదర్శి నాగరాజు, ప్రవీణ్, పడిగ సమ్మయ్య, శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా ప్రాజెక్ట్‌ను వెనక్కి తెచ్చేంత వరకు మా పోరాటం ఆగదు..

- మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
ఈనెల 13న నల్గొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను ఎట్టి పరిస్థితులోనూ విజయవంతం చేస్తామని జిల్లా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు రవీందర్ సింగ్, డాక్టర్ చెరుకు సుధాకర్, సైదిరెడ్డి లతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు నూరైనా సభను నిర్వహించి తీరుతామని, తెలంగాణ రైతన్న హక్కుల సాధనకు పేగులు తెగేదాకా కొట్లాడుతామన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్ర చేతుల్లో పెట్టి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయ తలపెట్టిన కాంగ్రెస్ నేతలను వదిలేది లేదన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన



కోసం పెద్ద పెద్ద రాకాసురులతోనే పోరాడినోళ్ళం.. మాకు ఈ చిన్న చిన్న రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డిలు ఒక లెక్క కాదన్నారు. పోలీస్ యాక్ట్‌లు, నిర్బంధాలు, సంకెళ్లు మాకు కొత్త ఏమి కాదని అన్నారు. మేము ఉద్యమ పోరాట యోధులమని... తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల పట్ల కాంగ్రెస్ నాయకుల వైఖరిని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. సాగర్ ఎడమ కాలువలో నీరు లేక ఆయకట్టు రైతాంగం తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని చేజేతులా సాగునీటి ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పిన నీచులు కాంగ్రెస్ నాయకులని విమర్శించారు. చేసేంత వారే చేసి మళ్లీ తమ పట్ల ఎదురుదడి చేస్తూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రం నుండి ఏదో ఆశించే కాంగ్రెస్ వాళ్లు ప్రాజెక్టులను అప్పగించారని, సాగర్ డ్యాం పై కేంద్ర బలగాలు మొహరించాయని ఇంతకన్నా దారుణం మరొకటి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్యాం పైకి ఒక్కరిని కూడా కాలు పెట్టనివ్వకుండా కాపలా కాస్తున్నారన్నారు. ఉత్తం లాంటి వ్యక్తికి ఇరిగేషన్ శాఖను అప్పగించారని అతనికి ఆ శాఖపై ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు.. విజ్ఞానం లేని వాళ్లంతా కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవులు వెలగబెడుతున్నారని, ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మతి స్థిమితమే లేదని, పోలీసులతో రాజ్యం నడపాలని చూస్తే పతనం తప్పదని, నాటకాలు ఆడితే ప్రజలు ఉడికించి కొడతారని హెచ్చరించారు.

## పల్లపు దివ్య కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**చింతపల్లి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన పల్లపు దివ్య ఇటీవల హైదరాబాదులో హత్యకు గురైన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బుధవారం అమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్ద దిక్కులేని ఆ కుటుంబ సభ్యులను చూసి ఆయన చెల్లించి పోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా చేయవలసిన సహకారాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట దేవరకొండ మాజీ జెడ్పి టి సి రేణుక,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## రాజ్యాంగాన్ని తిరగరాసే దమ్ము ఎవరికీ లేదు

- ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
రాజ్యాంగాన్ని తిరగరాసే దమ్ము ఎవరికీ లేదని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామంలో ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేతరి శోభాఏసుబాబు అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది తమ స్వార్ధ రాజకీయాల కోసం రాజ్యాంగాన్ని తిరగ రాస్తామని ప్రగల్బాలు పలకడం మూర?త్వమని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితంగానే చిన్న చిన్న రాష్ట్రాలు ఏర్పడ్డాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీలు సమాజంలో ఒక స్థాయిలో నిలబడ్డారని ఆయన అన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి. కొండూరు భవాని పవన్ కుమార్, సూర్యాపేట ఎ సి పి.నాగేశ్వరరావు, డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



అంగిరేకుల నాగభూషణం, పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గుండ్లపల్లి నరసింహా రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్య, ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం, నల్ల బాలు, పి ఎ సి ఎస్. ఛైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,పార్టీ నాయకులు ముచ్చర్ల యాదగిరి, వాంకుడోత్ రవి, జటావత్ హరిలాల్, జంగిటి నరసింహ, కొండూరు పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, ఉప్పు శ్రీశైలం ,ఆర్ఎన్ ప్రసాద్, ముద్దం రవీందర్ గౌడ్, పోలగోని రామస్వామి గౌడ్, పోలగోని వినోద్ గౌడ్, ఎరుకల వెంకటయ్య గౌడ్, పోల అశోక్ గౌడ్, మేతరి ఏసుబాబు, ఎంపీడీవో రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు...




**పరకాల, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ మండల ఎంపీ ఓ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఏడవ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రతిరోజు పారిశుధ్యం పై రోజు ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ గ్రామస్థాయి అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు పల్లెలు పచ్చదనంగా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చెత్త చెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త కుండీలలో వేసేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. గ్రామం ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలంటే ప్లాస్టిక్ ను నిషేధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని రోటిగడ్డ తండ లో పదిహేను లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేయడమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామాలలో రానున్న వేసవి లో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. అంతకుముందు ఆయన గ్రామంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్,ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఇస్లావత్ పద్మాపూల్ సింగ్ నాయక్, ప్రత్యేక అధికారి లావణ్య కుమారి, గ్రామ కార్యదర్శి కవిత, పాఠశాల హెడ్మాస్టర్ మల్లికార్జున్, మాజీ సర్పంచ్ నేనావత్ లక్ష్మీ, నేనావత్ రవీందర్ , శీను, డి సి సి. ఉపాధ్యక్షుడు డి. సంజీవ



రెడ్డి, ఎంపిటిసి పొగాకు శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నరసింహా రెడ్డి, మాజీ సర్పంచ్లు ముచ్చర్ల యాదగిరి, కేశగోని రవీందర్ గౌడ్, గడ్డం పురుషోత్తం రెడ్డి, దొంతం దోతి రెడ్డి, మాజీ ఎంపిపి రవి నాయక్, హరి నాయక్,జంగిటి నరసింహ, అంగిరేకుల గోవర్ధన్, కో ఆప్షన్ సభ్యులు ఎండి జహంగీర్, కాసారం శ్రీనివాస్, పోలగొని వినోద్ గౌడ్, హరిప్రసాద్ , ఇస్సు, లాలు నాయక్ ,ఫక్కీర, కైలాష్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కొండంత అండ

**మునగాల, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**



మునగాల మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన జిల్లెపల్లి రమేష్ ప్రమాదవశాత్తు గాయపడటంతో ఆ కుటుంబానికి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్టు వెంకన్న ఆధ్వర్యంలో మునగాల మండల వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబులు బుధవారం ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుకు కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ,వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేటందుకు ఎల్లవేళలా అందుబాటులో పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

- మ్మెల్యే రేవూరికి వినతిపత్రం...

**పరకాల, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్ లో కనీస మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల సంఖ్య పెరిగేలా అవగాహన కల్పించాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీను తో కలిసి పాఠశాల ఉపాధ్యాయ బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాఠశాలను సందర్శించి మీరు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను పెంచాలని బాల బాలికలకు మూత్రశాల బాలికలకు విశ్రాంతి గది మహారి గోడ తరగతి గదులు డైనింగ్ హాల్ ప్రధాన ఉపాధ్యాయుల కార్యాలయం



లైబ్రరీ రూమ్ సైన్స్ ల్యాబ్ మైనర్ రిపేరింగ్ చేయించాలని ఎమ్మెల్యే వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరుసురేందర్, ఉపాధ్యాయులు కాసం శశికళధర్, గౌరిశెట్టి శ్రీధర్, కొయ్యాడ శ్రీనివాస్, చిన్నాల గోనాథ్. పాల్గొన్నారు.

## మిర్చిపంట సాగుపై క్షేత్ర ప్రదర్శన..

**పరకాల, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
నడికుడ మండల కేంద్రంలో ఎస్సార్ కంపెనీ వారి ఆధ్వర్యంలో మిర్చి పంట రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ రవీందర్ రావు మరియు కంపెనీ సీఈవో మైఖేల్ బ్రేబియా సిపిఓ శంభు ఆనందరాజన్ ప్రతినిధి హానిష్ ఆధ్వర్యంలో మిర్చి పంటను పరిశీలించి పంట సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికూడ గ్రామ



సర్పంచ్ ఊర రవీందర్ రావు , ఎస్సార్ కంపెనీ ప్రతినిధి రామారావు ,సుమన్ రావు,కిరణ్ రావు,రైతులు శ్రీధర్ రావు,తిరుమల రావు,తిరుపతి రావు,శ్రీనివాస్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి గద్దెల వద్ద సమర్పించు బంగారం సేవలను ప్రారంభించిన మంత్రి

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
తెలంగాణ సమాజం మహిమాన్విత శక్తులుగా కొలిచే శ్రీ సమ్మక్క సారక్కల గద్దెల వద్ద నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించడాన్ని భక్తులు ఎంతో పవిత్రమైన కార్యంగా భావిస్తారని, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జాతరకు వెళ్ళలేని భక్తులు తమ నిలువెత్తు బంగారాన్ని అమ్మవారి గద్దెల వద్ద సమర్పించే సేవలను బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి ప్రారంభించారు. తన మనవడు కొండా మురళీకృష్ణ పేరును మీ సేవ వెబ్ సైట్ లో నమోదు చేసి, బరువు ప్రకారం డబ్బులు చెల్లించి అమ్మవారి గద్దెల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సౌకర్యాన్ని మంత్రి సురేఖ పొందారు. వివిధ కారణాలతో సమ్మక్క, సారలమ్మలను దర్శించుకోలేని భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఐటి శాఖ సహకారంతో దేవాదాయ శాఖ అమలు చేస్తున్న ఈ సేవలు నేటి నుంచే ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. మీ సేవ ఆన్ లైన్, ఆఫ్ లైన్, టి యాప్ ఫోలియో ఆన్ లైన్, పోస్టల్ డిపార్ట్మెంట్ల ఆఫ్ లైన్ ద్వారా ఎవరి పేరు మీదైతే బంగారం సమర్పించాలనుకుంటున్నారో, వారి బరువును అనుసరించి డబ్బులు చెల్లించి ఈ సేవలను బుక్ చేసుకునే వెసులుబాటును దేవాదాయ శాఖ అందిస్తున్నది. రాష్ట్రంలోని దాదాపు 5 వేల మీ సేవా సెంటర్లు, దేశంలోని దాదాపు 1.5 లక్షల పోస్టల్ కేంద్రాలు తెలంగాణలో 6 వేల కేంద్రాలు ఈ సేవలను అందిస్తాయి.దేవాదాయ శాఖ సంవత్సరం పొడవునా బంగారం సమర్పణ సేవలను అందిస్తుంది. బంగారం సమర్పణతో పాటు, అమ్మవారి ప్రసాదం కావాలనుకునే వారు కూడా పోస్టల్ డిపార్ట్ మెంట్, టి యాప్, మీ సేవా కేంద్రాల ద్వారా డబ్బులు చెల్లించినట్లైతే, పోస్టల్ డిపార్ట్ మెంట్ కొరియర్ ద్వారా వారికి ప్రసాదాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమంలో



దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, పలువురు దేవాదాయ శాఖ అధికారులు, పోస్టల్ డిపార్ట్ మెంట్, మీ సేవ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు సీపీని ఆహ్వానించిన పూజారులు



**పరకాల, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ లో నిర్వహించబడే సమ్మక్క సారక్క జాతరకు విచ్చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆలయ పూజారులు,అధికారులు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లతోపాటు జాతరకు సంబంధించిన పోలీస్ బందోబస్తు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీసు మరియు ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్ల పై దృష్టి సారించాల్సిందిగా పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ ఆహ్వానించిన వారిలో ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ రవి రాజ్, ఆలయ అధికారి శేషగిరి, పూజారులు సాంబశివ రావు, వెంకన్న, సారంగపాణి,భాస్కర్, విశ్వనాథ్, స్థానిక నాయకులు రమేష్, స్వామి పాల్గొన్నారు.

## సమాజంలో గుర్తింపు కోల్పోతున్న కుమ్మరులు

- 50 సంవత్సరాలు దాటిన వృత్తి దారులకు పెన్షన్ అందించాలి



మునగాల, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)
కుమ్మర బంధు పథకం కుమ్మరుల జీవితాలలో వెలుగులు నింపాలని సామాజిక కార్యకర్త తెలంగాణ రాష్ట్ర కుమ్మర యువసేన మొగిలిచర్ల నాగరాజు బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తరాలు మారినా కుమ్మరుల జీవితాలు మారడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి పరంగా, రాజకీయ,ఆర్థిక పరంగా రోజు రోజుకు కుమ్మరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రపంచానికి నాగరికత నేర్పిన కుమ్మరన్న నేడు కుల వృత్తిని నమ్ముకుని జీవించే పరిస్థితిలేదన్నారు. 50 సంవత్సరాలు దాటిన కుల వృత్తి దారులకు నెలకు రు.5 వేల రూపాయలు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలనీ, డెబ్భై ఆరేళ్ళ స్వతంత్ర దేశంలో ఏ ప్రభుత్వం కూడా సమాజంలో కుమ్మర కులం ఉందని కూడా గుర్తించలేకపోవడం చాలా బాధాకరమన్నారు. కుల వృత్తిపై ఉన్న మమకారం వదలలేక, ఆర్థిక ఇబ్బందులతో వృత్తిని కొనసాగించలేక అనేక ఇబ్బందులతో ఇతర ప్రాంతాలకు బతుకు జీవుడా అంటూ వలసలు వెళ్లి జీవనాన్ని వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా పెరిగిన నూతన టెక్నాలజీకి అనుగుణంగా కుమ్మర వృత్తి సామాగ్రిని ఉచితంగా అందించి వృత్తి దారులను మరింత ప్రోత్సహించాలన్నారు. కుమ్మరులు ఆర్థికంగా రాజకీయంగా వృత్తి పరంగా ఎదిగేందుకు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనైనా కుమ్మరులను గుర్తించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్పాట్ అడ్మిషన్లకు ఫిబ్రవరి 10 చివరి తేదీ

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
2023 -24 విద్యా సంవత్సరానికి తెలంగాణ స్టేట్ ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్ల ప్రారంభమైనట్లు కోదాడ లక్ష్య ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ భుధ వారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. అకాడమీ లో కోర్సులు ల్యాండ్ సర్వేయర్6నెలలు, ,బ్యూటిషన్ 3 నెలలు, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్9నెలలు ,కోర్స్ కోర్సులకు విద్య సంవత్సరానికి అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి పాసైన వారు, ఆ పై చదివిన వారందరికీ అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ల్యాండ్ సర్వేర్ కోర్సులకు బ్యూటిషన్ మరియు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. స్వల్పకాలిక వృత్తి విద్య కోర్సులకు ప్రవేశాలు విడుదల ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు పొందవచ్చున్నారు. అడ్మిషన్ కావాలనుకున్నవారు అడ్మిషన్ల కి చివరి తేదీ ఈ నెల 10వరకు స్పాట్ అడ్మిషన్లు వున్నవి మరిన్ని వివరాలకు లక్ష్యా డిస్టెన్స్ అకాడమీ నయానగర్ ,కోదాడ ,బ్రిలియంట్ స్కూల్ పక్కన ఫోన్ నెంబర్లకు 9542107771 , 7981528312 సంప్రదించాలని కోరారు.

## అడ్వాంటా సీడ్స్ కంపెనీ వారి మిర్చి క్షేత్ర ప్రదర్శన



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి గ్రామంలో అడ్వాంటా సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో గోల్డెన్ వండర్ హార్ట్ మిర్చి రకాన్ని మాచర్ల శ్రీశైలం రైతు చేనులో ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు సుమారు 150 మంది రైతులు తిలకించారు ప్రస్తుతం ఉన్న వాతావరణంలో అన్ని రకాల చీడపీడలను తట్టుకొని పచ్చదనంతో తోట ఏపుగా పెరిగి మంచి కాపు వచ్చిందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాన్ని ఎంచుకోవాలని అధిక దిగుబడి పొందడానికి సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు డీలర్లు చీమల రాజయ్య. కవ్వాల చంద్రశేఖర్ గట్టు సమ్మయ్య కొత్త రాజేందర్. లక్ష్మణ్ మరియు కంపెనీ ప్రతినిధి తోట సమ్మయ్య పాల్గొన్నారు.

## కెరీర్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- కార్పొరేట్ ఇన్స్టిట్యూషనల్ ట్రైనర్ కృష్ణ ఆర్. కృష్ణ ప్రసాద్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
బ్లూ రెబ్బెన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో కెరీర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం సందర్భంగా కార్పొరేట్ ఇన్స్టిట్యూషనల్ ట్రైనర్ ఆర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు డిగ్రీ పూర్తయిన తర్వత కెరీర్ పై శ్రద్ధ చూపిస్తున్నారని, విద్యార్థులు విద్యార్థి దశ సమయంలోనే కెరీర్ పై శ్రద్ధ వహించాలని అలాంటప్పుడే విద్యార్థిని విద్యార్థులు దేశ విదేశాలలో తమ ఉద్యోగాలతో పాటు అభివృద్ధిని సైతం సాధించగలుగుతారని వివరించారు. 6వ తేదీ ఉదయం 10 నుండి 12 గంటల వరకు అన్ని ఫైనల్ ఇయర్ బీఎస్సీ లైఫ్ సైన్స్, ఫిజికల్ సైన్స్ విద్యార్థులకు 7 వ తేదీన మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు అన్ని బి ఎ, బీకాం కాంబినేషన్ కోర్స్ విద్యార్థులకు ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, క్రిటికల్ క్రియేటివిటీ థింకింగ్, పాజిటివ్ ఆటిట్యూడ్, లీడర్షిప్, కమ్యూనికేషన్ స్కిల్స్, టైం మేనేజ్మెంట్ మోటివేషన్, తదితర అంశాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించామని జిల్లా బ్రాంచ్ నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు నైపుణ్యాలు కలిగి ఉంటారని దేశ విదేశాలలో స్థిరపడే అవకాశాలు బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ప్రోగ్రాం దోహదపడుతుందని ఆయన అన్నారు. అవగాహన కార్యక్రమానికి రెండు రోజులు సుమారు 150 నుండి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు నివృతి చేస్తూ జవాబులు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతనికి అవ్వడానికి సహకరించిన సీఈఓ సంతోష్, కళాశాల యజమాన్యానికి , ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కెరీర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడేలా ఉందని ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు కళాశాలలో నిర్వహించాలని వాటికి పూర్తి సహాయ సహకారాలు మా కళాశాల తరపున ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంగ్లీష్ హెచ్వోడి స్వామి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ జనార్ధన్‌ను సన్మానించిన బీజేపీ జిల్లా నాయకులు భూక్యా గోపి కృష్ణ



**డోర్నకల్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
గ్రామ పంచాయతీకి ఉత్తమ సేవలు అందించినందుకు గాను మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జనార్ధన్ ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా నాయకులు భూక్యా గోపి కృష్ణ నాయక్ సాల్వతో సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించారని,24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో భాగం పంచుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వడ్ల రవి పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థుల కోసమే స్థాపించబడింది రేయాన్స్ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల..

- రియాన్ హెూటల్ మేనేజ్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ జగన్ అనుప, డైరెక్టర్ మహేందర్ గడ్డం




**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కౌన్సిల్ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను ప్రారంభించినట్లు రియాన్ హెూటల్ మేనేజ్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ జగన్ అనుప, డైరెక్టర్ మహేందర్ గడ్డం లు అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా ది గ్రేట్ ఖలీ (వరల్డ్ హెవీ వెయిట్ ఛాంపియన్ ఇన్ హిస్టరీ), గెస్ట్ ఆఫ్ హానర్ గా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వస్తున్నారని అన్నారు. నిజామాబాద్ లో పదోతరగతి, ఇంటర్ చదివిన విద్యార్థులు వన్ ఇయర్ డిప్లమా కోర్సులో అడ్మిషన్ తీసుకోవచ్చని అతి తక్కువ ఫీజుతో 100 శాతం ప్లేస్మెంట్ కల్పిస్తూ ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ హెూటల్ మేనేజ్మెంట్ కోర్సు నాలుగు విభాగాలలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, సగటున 1000 ఖాళీలు ఉంటే 500 మంది మాత్రమే ప్రతి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నారని గుర్తు చేశారు. డిప్లమా పూర్తి చేసిన విద్యార్థులకు హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, లాంటి మహానగరాలలో అవకాశాలు మెండుగా ఉన్నాయని, గల్ఫ్, అబ్రాడ్ లాంటి దేశాలలో కూడా ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కోర్సు ఆరు నెలల పాటు ధీరి తరగతులు, ఆరు నెలల పాటు ప్రాక్టికల్ ఉంటుందని 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రేయాన్స్ కళాశాల ఇంచార్జీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసూతి మరణాలు జీరో లక్ష్యంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్సు నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
జిల్లాలో ప్రసూతి మరణాల రేటు (మెటర్నిటీ మోర్టలిటీ రేట్) జీరో శాతంగా ఉండేందుకు లక్ష్యంగా చేసుకొని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మహిళల్లో ప్రెగ్నెన్సీ ముందు లేదా తర్వాత హై రిస్క్ కేసులు ఏమైనా వస్తే జిజిహెచ్ కు తప్పనిసరిగా రెఫర్ చేయాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో ప్రసూతి మరణాల పై సమీక్ష నిర్వహించారు. ఈ త్రైమాసికంలో అక్టోబర్,7, 2023 న ప్రసవానంతరం చనిపోయిన దుప్పల్లి గ్రామ నివాసి బాలింత పల్లేపాగ ప్రత్యూష పి. హెచ్.సి. మదనాపూర్, డిసెంబర్, 16న ప్రసవానంతరం చనిపోయిన బాలింత గుడిసె మనీషా భర్త జి . శ్రీను, తోమాలపల్లి, పెబ్బేరు మండలం ల కేసుల పై సమీక్ష నిర్వహించారు. మరణానికి గల కారణాలు, గైనకాలజిస్ట్, కేస్ షీట్, ఆశ, . ఎ.ఎన్.యం, బాధితుల తరపున బంధువుల వివరణ తీసుకొని పరిశీలించారు. ఎట్టి పరిస్తితుల్లో ప్రసూతి మరణాలు జరగటానికి వీలు లేదని, ముందుగానే ప్రసూతి ప్రణాళిక చేసుకొని మాతా శిశు ప్రాణాలు కాపాడాలని వైద్యులను ఆదేశించారు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల మరణించినట్లు తెలిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్త హీనత, హైరిస్క్ ఉన్న కేసులను ముందే గమనించి తగిన వైద్య చికిత్స, ప్రసూతి ప్రణాళిక ముందే చేసుకోవాలని వైద్యులను ఆదేశించారు. ప్రసవానంతరం 45 రోజుల పాటు కేంద్ర ఆరోగ్యశాఖ నిబంధనల మేరకు 3,7,14,21, 28 42 వ రోజు సంబంధిత వైద్యుడు,లేదా ఎ.ఎన్.యం. తప్పనిసరిగా ఇంటికి వెళ్లి పరీక్షించాలని ఆదేశిస్తూ నిబంధనలు చదివి వినిపించారు. మహిళల్లో ప్రెగ్నెన్సీ ముందు లేదా తర్వాత హైరిస్కు కేసులు ఏమైనా ఉంటే తప్పనిసరిగా జిజిహెచ్ కు రెఫర్ చేయాలని సూచించారు. హైరిస్కు కేసులు, అనిమియా కేసులకు సంబంధించి ఏఎన్ఎంలతో మెడికల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సుఖ ప్రసవం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీకాలు, ఎనీమియాకు సంబంధించి ప్రతి వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఆశాలు, ఏఎన్ఎంలు గృహ సందర్శన చేస్తున్నారా లేదా అనే విషయం పై మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. మహిళలు ప్రెగ్నెన్సీ తర్వాత తీసుకోవాల్సిన గైడెన్స్ తప్పనిసరిగా పాటిస్తున్నారా లేదా ఫాలోఅప్ చేయాలని సూచించారు. స్యామ్, మ్యామ్ పిల్లలు, రక్త హీనత కలిగిన గర్భిణుల నివేదికలు అంగన్వాడీ, అషా



వర్కర్ల నివేదికలు వేరు వేరుగా ఉంటున్నాయని, ఇద్దరి రిపోర్టు ఒకేవిధంగా ఉండేవిధంగా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య అధికారి జయచంద్ర మోహన్, జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర రెడ్డి, గైనకాలజిస్ట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అరుణకుమారి, ఎన్.సి.డి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంచందర్ రావు, డిప్యూటీ డి.యం.అండ్ హెచ్. ఒ.డా. శ్రీనివాసులు, ఇమ్యూనైజేశన్ అధికారిని డా. పరిమళ ఇతర వైద్య అధికారులతో పాటు అందరూ మెడికల్ ఆదిసర్లను జూమ్ యాప్ ద్వారా హాజరు అయ్యారు.

## ఘనంగా మాత రమ భాయ్ అంబేడ్కర్ 126వ జయంతి వేడుకలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 33 వ డివిజన్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ సతీమణి మాత రమ భాయ్ అంబేడ్కర్ 126 వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీధర్ ఆదేశాల మేరకు మాదాసు రాజు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో మాత రమ భాయ్ అంబేడ్కర్ చిత్ర పటానికి పులమాలతో నివాళులు అర్పించి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ మొట్ట మొదటి సారిగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు జాతీయ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ సతీమణి మాత రమా భాయ్ అంబేడ్కర్ 126వ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, మాత రమాబాయి 1898 ఫిబ్రవరి 7న మహారాష్ట్రలోని దబోల్ గ్రామంలో జన్మించారు.తండ్రి బికుడోత్ వాలంకార్, తల్లి రుక్మిణి నిరుపేద కుటుంబంలో జన్మించారు. బాల్యంలోనే వివాహం చేసుకున్నారు. సామాజిక న్యాయ సమానత్వ కోసం పోరాడుతున్నప్పుడు ఆయనకు అండగా నిలిచిన ఆదర్శమూర్తి ఈ జయంతి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి ఏటా భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి నర్సింఘం, ఉపాధ్యక్షులు జిలకర వీరస్వామి 33 వ డివిజన్ భాజపా నాయకులు ముద్దసాని కృష్ణ, ముత్తినేని శ్రీనివాసు, భాజపా నాయకులు పాల్గొన్నారు.

## హరీష్ కుటుంబానికి అండగా ఉంటా..

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
నగరంలోని ఎల్లమ్మగుట్టకు చెందిన హరీష్ ఇటీవల క్యాన్సర్ తో చికిత్స పొందుతూ మరణించడంతో బుధవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పరామర్శించారు. తంగేపల్లి హరీష్ అతి చిన్న వయసులో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను 21వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జి దొంతల రవితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ హరీష్ కొడుకు చదువు పూర్తయ్యే వరకు తానే ఖర్చు భరిస్తానని, వారి కుటుంబాన్ని అందుకుంటానన్నారు. హరీష్ కుంటుంబానికి పూర్తి భరోసా కల్పిస్తా కల్పించారు. పరామర్శించిన వారిలో అధ్యక్షులు మైపాల్, సెక్రెటరీ బొబ్బిలి వినేష్ బిట్టు, మహేష్ ,సదిప్, ఆకుల శీను తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఉత్తర తెలంగాణ మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
ఉత్తర తెలంగాణ మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్ మాట్లాడుతూ. భువనగిరి లోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ఎస్సీ హాస్టల్ లోని ఒకే గదిలో ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగి నేటికీ నాలుగు రోజులు గడుస్తున్నప్పటికి విద్యార్థినిల మృతికి కారణాలను తెలుసుకోకపోవడం విచారకరమన్నారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల ప్రకారం విద్యార్థినిల సూసైడ్ నోట్ పై చాలా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తమ పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం పాఠశాల యాజమాన్యాన్ని నమ్మి హాస్టల్ కు



పంపిస్తే విద్యార్థినిల పట్ల ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం బయట వ్యక్తులు హాస్టల్ కు యదేచ్ఛగా వస్తున్న ప్రిన్సిపాల్, వార్డెన్,ఇతర సిబ్బంది ఉదాసీనంగా చూసిచూడనట్లు వ్యవహరించడం, ముఖ్యంగా భద్రతా వైఫల్యం వలననే ఈ దారుణ ఘటన జరిగినదని భావిస్తున్నామని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాలికల ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి,నిందితులను కఠినంగా శిక్షించాలని, బాలికల కుటుంబాలకు చెరో 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియో చెల్లించాలని కిరణ్ డిమాండ్ చేశారు.

## ధన్‌పాల్‌ను సన్మానించిన పిఎంపిలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా గెలిచిన ధన్ పాల్ సూర్యనారాయణను పిఎంపిలు ఘనంగా సన్మానించి సత్కారించారు. బుదవారం నిజామాబాదు ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారు కెమిస్ట్రీ, డ్రగిస్ట్ బిల్డింగ్ ఎల్లమ్మ గుట్టలో క్యాలండర్, డైరి అవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథిగా హజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ను ఘనంగా సన్మానించించడం జరిగింది అనంతరం నూతన క్యాలెండర్, డైరీ లను వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్బంగా ధన్ పాల్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రాథమిక చికిత్స చేస్తూ ప్రజలు కాపాడే వైద్యులు దేవునితో సమానం అన్నారు. ప్రజలకు నిస్వార్ధంగా వైద్య సేవలు అందించే పి ఎం పి లను కొనియాడారు. ఎల్లవేళలా వారికీ అండగా ఉంటానని అలాగే అసోసియేషన్ భవన నిర్మాణానికి 2 లక్షల ఆర్థిక సహాయం కూడా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షులు పుల్గం మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి పోషాద్రి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, భాస్కర్ శివునూరి,బట్టికిరి ఆనంద్, చింతకాయల రాజేందర్, గట్ల గంగాధర్, రామడుగు భగత్, తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

- టిఎస్ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ రాములు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
విద్యుత్ శాఖ సిబ్బంది 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారి వివరాలు త్వరిత గతిన సేకరించి గృహ జ్యోతి పథకం కింద వివరాలను నమోదు చేయాలని టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ కమర్షియల్ డైరెక్టర్ రాములు సూచించారు. బుధవారం నమోదు ప్రక్రియలో భాగంగా అధికారులు చేపట్టిన నమోదు ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. మొదటగా కల్వకుర్తి లో పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం బాదేపల్లిలో జడ్చర్ల డి ఈ ఈ నవీన్ కుమార్ తో కలిసి నమోదు ప్రక్రియను పరిశీలించారు. మీటర్ రీడింగ్ సమయంలో గృహ జ్యోతి పథకం అమలు కోసం లబ్ధిదారుల రేషన్ కార్డు వివరాలు, ఆధార్ కార్డు వివరాలు, మొబైల్ నెంబర్ వివరాలు సేకరించి రీడింగ్ తీసే సమయంలో నమోదు చేయాలని ఆయన సూచించారు. రెండు వందల యూనిట్లు లోపు వినియోగించే లబ్ధిదారుల వివరాలను తప్పనిసరిగ్గా నమోదు చేయాలని ఆయన తెలిపారు. 200 లోపు యూనిట్ల




వినియోగించే విద్యుత్ వినియోదారులు తమ ఇంటి ముందు ఉన్న మీటర్ దగ్గర రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, మొబైల్ నెంబర్ తదితర వివరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రీడింగ్ సమయంలో తమ సిబ్బంది నమోదు చేస్తారని ఆయన తెలిపారు. అనంతరం నారాయణపేట జిల్లా పరిధిలోని మరికల్ మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. సిబ్బందికి ఆయన తగు సూచనలు చేశారు.

# సీఎంఆర్ రైస్ ఫిబ్రవరి 29 నాటికి అందించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా నుండి కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన బియ్యాన్ని రైస్ మిల్లర్లు ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.బుధవారం ఉదయం ఐ.డి. ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో సి .యం.ఆర్ రైస్ సేకరణ పై అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు తో కలిసి రైస్ మిల్ అసోసియేషన్, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు వరి ధాన్యం ఇచ్చాము కాబట్టి అందుకు సరిపడా బియ్యం కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిందే అని లేని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని మిల్లర్లను హెచ్చరించారు. ఒక్కో మిల్లు వారీగా 2021 నుండి ఇప్పటి వరకు ఇచ్చిన ధాన్యం ఎంత ఎఫ్.సి. ఐ కి ఇప్పటి వరకు ఇచ్చిన ధాన్యం ఎంత అనేది మిల్లువరిగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు చాలా అవకాశాలు ఇచ్చామని ఇక ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని కుండబద్దలు కొట్టారు. ఫిబ్రవరి, 29 నాటికి ఎఫ్.సి. ఐ. కి ఇవ్వాల్సిన మొత్తం బియ్యం ఇవ్వాల్సిందే అని లేని పక్షంలో రెవెన్యూ యాక్టు ప్రకారం రికవరీ చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్.సి . ఐ కి బియ్యం పెండింగ్ రైస్ మిల్లర్లు ఇప్పటికే నమ్మకాన్ని కోల్పోయారని, రబీ సీజన్ లో వారికి ధాన్యం కూడా ఇవ్వనప్పటికి పెండింగ్ ధాన్యం ఇవ్వలేకపోయారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్.సి. ఐ లో ధాన్యం దింపుకోడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అదనపు కలెక్టర్ రెవెన్యూ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ధాన్యం పెండింగ్ ఉన్న మిల్లర్లు ఈ 20 రోజుల్లో ఏ విధంగా బియ్యం ఇవ్వగలరో లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చి వెళ్ళాలని ఆదేశించారు.జిల్లాలోని ప్రతి రైస్ మిల్లు రోజులో రెండు షిఫ్ట్ లు మిల్లింగ్ చేయాలని, ఏ ఒక్క రైస్మిల్ మిల్



ఆడించకుండ ఉండటానికి వీలు లేదని ఆదేశించారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పరమేష్ , రైస్ మిల్లర్లు, డి.టి. లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7 నుండి 14 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా




**జగిత్యాల, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
జిల్లాలో ఫిబ్రవరి 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమంలో భాగంగా ధరూర్ లోని ఎస్సీ వాడలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జగిత్యాల జిల్లాలోని 383 గ్రామ పంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం స్పెషల్ ఆఫీసర్లను, పంచాయతీ సెక్రెటరీ లను నియమించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సహకారం, యూత్ భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్యంపై ఇంటింటికి అవగాహన కల్పిస్తూ, త్రాగునీటి పైన ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించడం, గ్రామ పంచాయతీ, ఆర్ డబ్లుఎస్ అధికారుల సహాయంతో వాటికి సత్వగ పరిష్కార మార్గాలు చూపే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ భూములను గుర్తించి చెట్లు నాటడం జరిగిందని, ఆ చెట్లను ఏ విధంగా కాపాడుకోవాలని, ఈ సంవత్సరం నాటబోయే చెట్ల గ్రీన్ యాక్షన్ ప్లాన్ కోసం నర్సరీని పరిశీలించి లోపం ఉన్నట్లయితే సరిద్దడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం త్రాగునీటి పైన సంబంధించిన అధికారులకే కాకుండా గ్రామ పంచాయతీ అధికారులకు కూడా అధికారం ఇవ్వడం జరిగిందని, ఇంటింటికి నల్ల కనెక్షన్ ఉందా లేదా, అది ఎలా పనిచేస్తుంది, నాణ్యత ఉందా లేదా, క్లోరినేషన్ ఏ విధంగా జరుగుతుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు ట్యాంకులను ప్రతీ నెల 1,11, 21 వ తేదీ శుభ్రం చేయాలని, ఈ పని జరుగుతుందా లేదా అని అధికారులు పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదిన ట్యాంక్ లీకేజీలు ఉన్నాయా, బల్క్ వాటర్ సప్లై ఏ విధంగా జరుగుతుందని, ఇంకా నల్ల కనెక్షన్లు లేని ఇల్లు ఉన్నాయా గుర్తించడం జరుగుతుందని, క్లోరినేషన్ క్రమం తప్పకుండ జరుగుతుందా లేదా వీటన్నింటి పైన ప్రజల్లో అవగాహన కల్పిస్తూ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు , గ్రామ సిబ్బంది, ప్రజల సహకారంతో ప్రతి గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. సూపర్ వైజరీ అధికారులను, మండల స్పెషల్ ఆఫీసర్లను నియమించి ఈ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తామని, రానున్న సమయంలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరాలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, మహిళలు, గ్రామస్తులు, అంగన్ వాడీలు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ ఆఫీసర్‌కు సమ్మె నోటీస్ అందజేత



**జగిత్యాల, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం జగిత్యాల అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం భవన నిర్మాణ జిల్లా కార్యదర్శి రామిల్ల రాంబాబు లు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈనెల 16న కార్మికుల సమ్మెలోఅన్ని రంగాల కార్మికులు పాల్గొలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు కిరణ్, మహేష్ ,దేవదాస్, రమేష్ , రాములు, అతిక్, ధర్మయ్య, సమీర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ తేజస్సు నందలాల్ పవర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, టాయ్ లెట్స్, ఆట వస్తువులు వంటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ, సీడీపీఓ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి టీచర్లు, సూపర్వైజర్లతో అధికారులు ప్రతి వారం రివ్యూ నిర్వహించాలని ఆదేశించారు. ఫిబ్రవరి 7 నుంచి 14వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల పరిశుభ్రత, సందర్శన ఉండేవిధంగా ఒకరోజు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. తాగునీరు, మరుగుదొడ్లు, ఎత్తు బరువు కొలిచే పరికరాలు, ఆట వస్తువులు వంటి సౌకర్యాలు ఎక్కడ తక్కువ ఉన్నాయో తెలుసుకొని నివేదిక ఇవ్వాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. అంగన్వాడీల్లో స్యామ్, మ్యామ్ పిల్లలకు బాలామృతం అందుతోందా లేదా అని ఆరా తీశారు. పిల్లలకు ఇచ్చే గుడ్లు నాణ్యతగా ఉండాలని లేదంటే అంగన్వాడీలు వాటిని అక్కడే తిరిగి పంపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు లేని గుడ్లను తీసుకోరాదని, ఒకవేళ నాణ్యత లేని గుడ్లు సరఫరా చేస్తే ఏజెన్సీలకు బిల్లులు ఆపాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి ఆరోగ్య లక్ష్మీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ప్రతి వారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమధికారి రామ మహేశ్వర్ రెడ్డి, సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్సీ



**జగిత్యాల, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించ తలపెట్టిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన కొద్దిసేపు టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారుల క్రీడలను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వ్యక్తిత్వ వికాసం తోపాటు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఎమ్మెల్సీ వెంట స్థానిక నాయకులు, యువత, క్రీడాకారులు ఉన్నారు.

## 14వ డివిజన్‌లో పర్యటించిన మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
కుల సంఘాలు అత్మగౌరవంతో ఉండేలా సంఘ భవనాలు నిర్మాణం చేస్తున్నట్లు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధి లో భాగంగా బుధవారం రోజు నగరంలోని 14వ డివిజన్‌లో మేయర్ యాదగిరి సునీల్ రావు పర్యటించారు. సప్తగిరి కాలనీ గంగాపరమేశ్వర ఆలయంలో కార్పోరేటర్ దిండిగాల మహేష్ తో కలిసి 21 లక్షల నిధులతో పహారి గోడ నిర్మాణం, షెటర్స్ నిర్మాణం కు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. గంగాపరమేశ్వర స్వామీకి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించి గంగపుత్ర సంఘం సభ్యులు, డివిజన్ ప్రజలతో దిండిగాల మహేష్ ఆద్వర్యంలో ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డివిజన్ సమస్యలతో పాటు సంఘ సమస్యలపై సూదీర్ఘంగా చర్చించారు. సభ్యులు తమ దృష్టికి తెచ్చిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ల సహాకారంతో నగరంలో ఎక్కడ స్థలాలు ఉన్న వారి అత్మగౌరవాన్ని నింపేలా సంఘ భవనాలను నిర్మించి కుల సంఘాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ లలో ఆత్మీయ సమావేశాలు, ఇతర శుభకార్యాలకు ప్రైవేటు ఫంక్షన్ హాల్స్ కు వెల్లకుండ అన్ని రకాల సౌకర్యాలు కల్పించి సంఘ భవనాలను నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. పెద్దలు వినోద్ కుమార్, గంగుల కమలాకర్ ఇద్దరు నాయకులు గత ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తెచ్చి కరీంనగర్ నగరం అభివృద్ధి మా పాలకవర్గానికి సహకరించారని స్పష్టం చేశారు.వారి ఇరువురి సహకారం తో మా పాలకవర్గం నగర అభివృద్ధి కార్యక్రమాలను ఇంకా ముందుకు తీసుకెల్లేలా కృషి చేస్తుందని తెలిపారు. నగరంలో ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీటి సరఫరా, విది దీపాల నిర్వహణ లాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు గుగ్గిల్ల జయశ్రీ శ్రీనివాస్, చాడగొండ బుచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ ఏ. వి రమణ గంగపుత్ర సంఘం సభ్యులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ నోముల శ్రీనివాస్ తండ్రి నోముల రాజమల్లు (75) అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులను బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంకుషాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి, ఐలయ్య,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఈవీఎం ఎఫ్‌ఎల్‌సీ నిర్వహణ

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
జాతీయ ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా ఇంజనీర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి., వెబ్ కాస్టింగ్, ఈవియంలను భద్రపరచడం వెబ్ కాస్టింగ్ గదులను బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎఫ్ఎల్ సి, ఎన్నికల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.ఎఫ్.ఎల్.సి నిర్వహణ, ఈవియంలో గోడౌన్ లో ఈవీయం బ్యాలెట్ యూనిట్ బి యు కంట్రోలింగ్ యూనిట్ సి యు ,వివిపాట్ యంత్రాలను పరిశీలించడం జరిగింది. అలాగే ఈవీఎం గోడన్ లో రానున్న ఎన్నికల కొరకు ఈవీఎం యంత్రాలు, వి వి ప్యాట్ ఎఫ్ ఎల్ సి ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి వేదిర రాజ మల్లయ్య, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాణ ఆగయ్య, బిఎస్పీ ప్రతినిధి గాలి అనిల్ ఎంఐఎం బర్కత్ అలి తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌నగర్ అయ్యప్ప దేవాలయాన్ని సందర్శించిన మేయర్

- ఆలయ సుంధరీకరణ పనులపై ఈవో నిర్వహాకులతో చర్చ



**కరీంనగర్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
నగరంలోని దేవాలయాలు, మసీదులు, చర్చిలలో నగరపాలక సంస్థ ద్వారా చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లోని 33 వ డివిజన్ పరిదిలోని జెడ్పీ క్వాటర్స్ సమీపంలో ఉన్న హరిహర అయ్యప్ప దేవాలయాన్ని బుదవారం రోజు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు. అయ్యప్ప ఆలయంలో మణికంఠ స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి అతిథిగా వచ్చిన మేయర్ యాదగిరి సునీల్ రావు కు అర్చకులు శాలువాతో సత్కరించి వేద మంత్రాలతో ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అయ్యప్ప ఆలయం అధునీకరణ పనులకు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించి అభివృద్ధి పనుల పై ఆలయ ఈవో మరియు అర్చకులు, నిర్వహాకులు, అయ్యప్ప దీక్షా గురు స్వాములతో చర్చించారు. ఆలయ అధునీకరణ అభివృద్ధి పనుల విషయంలో తనవంతు సహకారం నగరపాలక సంస్థ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, నగరంలో వివిధ మతాలకు చెందిన ప్రజలు వచ్చే ఆలయాలు, మసీదులు, చర్చిలల్లో నగరపాలక సంస్థ ద్వారా చాలా అభివృద్ధి పనులు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించామన్నారు. చాలా దేవాలయాలు, మందిరాలు, ప్రార్థన స్థలాల అభివృద్ధి కి నిధులు కేటాయించి మా పాలకవర్గం అభివృద్ధి పనులు చేపట్టిందని గుర్తు చేశారు. భగత్ నగర్ లోని అయ్యప్ప దేవాలయం అధునీకరణ అభివృద్ధి పనుల విషయంలో పూర్తి సహకారం అందిస్తామని... వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైతే నగరపాలక సంస్థ ద్వారా నిధులు కేటాయించి పనులు చేస్తామని తెలిపారు. దాతల సహకారంతో చేసే అభివృద్ధి పనుల్లో పెండింగ్ పనులు ఏమైనా ఉంటే మా దృష్టికి తేవాలని ఈవోను ఆదేశించారు. మా దృష్టికి తెచ్చిన పనులను నగరపాలక సంస్థ ద్వారా అభివృద్ధి చేసి భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని సహమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో, అర్చకులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పూర్తయిన మహిళలకు క్యాన్సర్ అవగాహన నిర్ధారణ పరీక్షలు



**కరీంనగర్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, చల్మేడ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో కరీంనగర్ టీటీడీ కళ్యాణ మండపంలో ఈనెల 4 నుంచి ఈ రోజు 7 వరకు మహిళలకు క్యాన్సపై అవగాహన, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం నాల్గవ రోజు విజయవంతంగా పూర్తి అయింది.కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి పర్యవేక్షణలో నాలుగు రోజుల పాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా , మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి మాట్లాడుతూ,నాలుగు రోజుల పాటు 846 మంది కి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇందులో పాప్సిమియర్ 486, సోనోగ్రఫీ 316, కాల్పోస్కోపి 63, మామోగ్రఫీ 116 పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.నాలుగు రోజుల పాటు నిర్వహించిన మహిళలకు క్యాన్సర్ అవగాహన, క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. ఈ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న వారికి ఈనెల 12 న క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల ఫలితాలకు సంబంధించిన పత్రాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిమ, చల్మేడ వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు.

## మామిడాలపల్లిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**జమ్మికుంట, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
వీణవంక మండలంలోని మామిడాల పల్లి గ్రామంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూధన్ రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమానికి వీణవంక ఎస్సై వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం అయినప్పటికీ ఆదర్శ యూత్ సభ్యులు గ్రామ ప్రజల సౌకర్యం కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ వైద్య శిబిరంలో మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది 200 మంది రోగులకు పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులను అందించారు.. ముఖ్యఅతిథిగా హాజరైన వీణవంక ఎస్సై, ఎంపీడీవో లకు ఆదర్శ యూత్ సభ్యులు శాలువాతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, చింతల శ్యాంసుందర్ రెడ్డి,బండ కిషన్ రెడ్డి,మూల పుల్లారెడ్డి, శ్రీధర్,ధానిష్,మహేష్, అభిషేక్, గణేష్, శ్రీనివాస్,కుమార్,సంతోష్,సురేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**జమ్మికుంట, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాల్క సుమన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను అరెస్ట్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి కాంగ్రెస్ మండల నాయకులు ఎగ్గేటి సదానందం మ్యాకమల్ల అశోక్ పరుశరామారావు ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్..

**జమ్మికుంట, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గ్రంధాలయాన్ని బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. గ్రంధాలయాన్ని సందర్శించి పాఠకులతో ముచ్చటించారు. గ్రంధాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని పాఠకులను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయం పరిసరాలను పరిశీలించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులను పరిశీలించారు. అదేవిధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల శ్రీ సాయి మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల పున: ప్రారంభం కోసం పాఠశాలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు,కమిషనర్ బి శ్రీనివాస్, ఆర్డీవో రాజు, తహసిల్దార్ రజని,డి డబ్ల్యు ఓ సరస్వతి బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

అవని

## క్రమం తప్పకుండా పాస్తా తింటున్నారా..

ప్రస్తుత సమాజంలో చాలా మంది పాస్తాను ఎంతో ఇష్టంగా తింటున్నారు.అలాగే పాస్తా అనే పేరు వినగానే చాలా మందికి నోరూరుతూ ఉంటుంది.చిన్న పిల్లల దగ్గర నుంచి వృద్దుల వరకు పాస్తా తినేందుకు ఎంతో మంది ఇష్టపడుతు ఉంటారు.



ఈ రుచికరమైన పాస్తా మన శరీరానికి హాని చేస్తుందని చాలా మందికి తెలియదు. ఇది నిజమేనా కదా చాలా మంది సందేహిస్తున్నారు. ఎందుకంటే పాస్తాలో కార్బోహైడ్రేట్లు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి.ఇది మన శరీరానికి హానికరం అని నిపుణులు చెబుతున్నారు.ఇప్పుడు పాస్తా తినడం వల్ల మన శరీరానికి కలిగే నష్టాల గురించి తెలుసుకుందాం. ముఖ్యంగా చెప్పాలంటే పాస్తాను దురుమ్ గోధుమనుంచి తయారు చేస్తారు.

ముఖ్యంగా చెప్పాలంటే దురుమ్ అనేది పాస్తా పిండిని తయారు చేయడానికి ఉపయోగించే గోధుమ బయటి పొర అని నిపుణులు చెబుతున్నారు. అలా తయారు



చేసిన పిండికి పాస్తా ఆకారాన్ని ఇవ్వడానికి నీటితో కలుపుతారు.కొన్ని దేశాలలో అయితే దురుమ్ గోధుమలు, గుడ్లు, నీటిని కలిపి తయారు చేస్తారు. మీరు పాస్తా తినాలనుకుంటే ఒక గంట ముందు నీటిలో నానబెట్టాలి. ఎందుకంటే నీటిలో నానబెట్టడం వల్ల స్టార్ట్ చాలా త్వరగా తొలగిపోతుంది. పాస్తాలో కూరగాయలు ఉడికించడం ఎంతో మంచిది. ఇప్పుడు పాస్తా మనకు ఎలాంటి హాని కలిగిస్తుందో తెలుసుకుందాం. పాస్తాలో కొవ్వు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇది తిన్న తర్వాత మన శరీరంలో చక్కెరగా మారుతుంది.

దీని వల్ల అనేక వ్యాధులు వస్తాయి. పాస్తా వల్ల మధుమే హం లాంటి సమస్యలు కూడా వస్తాయి. అలాగే పాస్తా తినడం వల్ల కొవ్వు శాతం పెరిగి ఉబకాయం వస్తుంది. ఇది అధిక రక్తపోటు సమస్యను కూడా కలుస్తుంది. కాబట్టి PCOS సమస్యలు ఉన్న మహిళలు పాస్తాకు దూరంగా ఉండడమే మంచిది అని నిపుణులు చెబుతున్నారు.

## సూపర్ గ్లోయింగ్‌గా మెరవాలంటే...



మళ్లీ పెళ్లిళ్ల సీజన్ స్టార్ట్ అయింది. ఎంతో మంది కొత్త జంటలు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతున్నారు. ఈ పెళ్లిళ్ల సీజన్‌లో బ్యూటీ పార్లర్స్ అసలు ఖాళీగా ఉండవు. మన ఇంట్లో పెళ్లి అయినా, బంధువుల పెళ్లి అయినా ప్రతి ఒక్కరూ అందంగా ఆకర్షణీయంగా కనిపించాలని కోరుకుంటారు. అందులో భాగంగానే బ్యూటీ పార్లర్ కి వెళ్లి ఫేషియల్, బ్లీచ్, టాన్ రిమూవల్, పెడిక్యూర్, మానిక్యూర్ వంటివి చేయించుకుంటూ ఉంటారు. అయితే అందరూ బ్యూటీ పార్లర్ కు వెళ్లలేరు కదా.. అలాంటి వారికి ఇప్పుడు చెప్పబోయే న్యాచురల్ రెమెడీ ఎంతో అద్భుతంగా సహాయపడుతుంది.

ఈ రెమెడీని కనుక ఫాలో అయితే ఫేషియల్ కూడా అక్కర్లేదు. అంత అందంగా, సూపర్ గ్లోయింగ్ గా మీ స్కిన్ మెరుస్తుంది. మరి ఇంతకీ ఆ రెమెడీ ఏంటో తెలుసుకుందాం పదండి. ముందుగా మిక్సీ జార్ తీసుకొని అందులో ఒక చిన్న కప్పు టొమాటో ముక్కలు నాలుగు నుంచి ఐదు క్యారెట్ స్లైసెస్ వేసుకుని కొద్దిగా వాటర్ పోసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఇలా గ్రైండ్ చేసుకున్న మిశ్రమం నుండి జ్యూస్



ను సపరేట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఒక బౌల్ తీసుకొని అందులో వన్ టేబుల్ స్పూన్ ముల్తాని మట్టి, వన్ టేబుల్ స్పూన్ ములేటి పౌడర్, వన్ టేబుల్ స్పూన్ బియ్యం పిండి వేసుకోవాలి.



అలాగే నాలుగు చుక్కలు విటమిన్ ఈ ఆయిల్ సరిపడా టొమాటో క్యారెట్ జ్యూస్ వేసుకొని బాగా మిక్స్ చేసుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి మెడకు మరియు చేతులకు కూడా అప్లై చేసుకుని 15 నిమిషాల పాటు ఆరబెట్టుకోవాలి. ఆపై వాటర్ తో శుభ్రంగా చర్మాన్ని క్లీన్ చేసుకోవాలి. పెళ్లికి పది రోజుల ముందు నుంచి రెగ్యులర్ గా ఈ రెమెడీని కనుక పాటిస్తే మీ చర్మం లో కొత్త మెరుపును గమనిస్తారు. ఈ రెమెడీ చర్మంపై పేరుకుపోయిన మృతకణాలు, మురికిని పూర్తిగా తొలగిస్తుంది. చర్మాన్ని లోతుగా శుభ్రం చేస్తుంది. ఏమైనా మొండి మొటిమలు. మచ్చలు ఉంటే క్రమంగా వాటిని మాయం చేస్తుంది. అలాగే ఈ రెమెడీని పాటించడం వల్ల స్కిన్ సూపర్ సాఫ్ట్ గా మరియు గ్లోయింగ్ గా తయారవుతుంది. ఈ పెళ్లిళ్ల సీజన్లో సహజంగానే అందంగా ఆకర్షణీయంగా మెరిసిపోవాలని భావించే వారికి పర్ఫెక్ట్ రెమెడీ ఇది.

నినాదం మార్కెట్



## మార్కెట్‌లో భారత్ రైస్ ...

కేంద్ర ప్రభుత్వం బియ్యం ధరల తగ్గింపునకు శ్రీకారం చుట్టి, సామాన్య ప్రజలకు ఊరట కలిగించింది.ఫిబ్రవరి 6 మంగళవారం సాయంత్రం 4 గంటలకు భారత్ రైస్‌ను ప్రభుత్వం మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో విక్రయాలను ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. ఈ బియ్యాన్ని కిలో 29 రూపాయలకి విక్రయిస్తారు. భారత్ రైస్ మంగళవారం నుంచి కేంద్రీయ భండార్‌తో సహా అన్ని చైన్ రిటైల్‌లలో అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. కిలో రూ.29కి లభ్యమయ్యే భారత్ రైస్ 5 కిలోలు, 10 కిలోల బస్తాలలో లభించనుంది. త్వరలో ఈ-కామర్స్ సైట్స్‌లో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం తొలుత భారత్ బ్రాండ్ కింద తక్కువ ధరకు గోధుమ పిండి, పప్పులు, ఉల్లిపాయలు, టమోటాల విక్రయాలను ప్రారంభించింది. భారత్ ఆటాను 2023, నవంబరు 6న ప్రభుత్వం మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. ఇది బయటి మార్కెట్‌లో కిలో 35 రూపాయలు ఉండగా, ప్రభుత్వం 27రూపాయల 50 పైసలకే అందిస్తోంది. అదే సమయంలో పప్పులు కిలో 60 రూపాయలకి అందుబాటులోకి వచ్చాయి.

## పేటీఎం, TRF షేర్లు జంప్..




**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన అనుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు..తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. ఐటీ, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో లాభాల స్వీకరణకు మదుపరులు మొగ్గుచూపడమే ఇందుకు కారణం. ఉదయం 72,548.50 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 72,186.09) సెన్సెక్స్ లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 71,938.22 - 72,559.21 పాయింట్ల మధ్య చలించింది. చివరికి 34.09 పాయింట్ల నష్టంతో 72,152 వద్ద ముగిసింది. నిఫ్టీ 1 పాయింట్ లాభపడి 21,930.50 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 82.96గా ఉంది. జపాన్ నిక్కీ మినహా మిగిలిన ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.04 డాలర్లు, ఔన్సు బంగారం ధర 2050.60 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**ఇతర విషయాలు**

టాటా గ్రూప్‌నకు చెందిన టీఆర్ఎఫ్ షేర్లు ఇవాళ 20 శాతం వద్ద అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. టాటా స్టీల్‌లో విలీన ప్రతిపాదనను రద్దు చేసుకున్నట్లు ఆ కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొనడంతో షేర్లు రాణించాయి. ఎన్ఎస్ఈ కంపెనీ షేరు 19.99 శాతం లాభంతో రూ.327.0 వద్ద ముగిసింది.పేటీఎం షేర్లు వరుసగా రెండో రోజూ రాణించాయి. మంగళవారం 3 శాతం మేర రాణించిన కంపెనీ షేరు.. బుధవారం మరో 10 శాతం లాభంతో అప్పర్ సర్క్యూట్‌ను తాకి రూ.496.25 వద్ద మగిసింది. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో పేటీఎం వ్యవస్థాపకుడు, సీఈఓ విజయ్‌శేఖర్ శర్మ భేటీ అవడం ఇందుకు నేపథ్యం.ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంక్ బోర్డు ఫిబ్రవరి 26న భేటీ కానుంది. ఈ భేటీలో ఈక్విటీ షేర్ల విభజనపై (స్ప్లిట్) నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదనకు బోర్డు ఆమోదం లభిస్తే బ్యాంక్‌కు ఇదే తొలి స్టాక్ స్ప్లిట్ అవుతుంది

## ఆ రెండు హెూండా కార్లపై 'లక్ష'ణమైన ఆఫర్లు

సొంత కారు అనేది ప్రతి మధ్య తరగతి ఉద్యోగి కల. ముఖ్యంగా కుటుంబం మొత్తం సరదాగా బయటకు వెళ్లడానికి కారు ఉండాలని కోరుకుంటూ ఉంటారు. సొంత కారు కలను నెరవేర్చుకోవడానికి పొదుపు చేసుకున్న మొత్తంతో పాటు వాహన రుణాలను తీసుకుని కొత్త కారును కొనుగోలు చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో మార్కెట్లో అందుబాటులో ఉన్న కార్లతో పాటు ఏయే కార్లపై అత్యధిక ఆఫర్లు ఇస్తారో? అని ఎదురుచూస్తూ ఉంటారు. కాబట్టి మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకోవడానికి అన్ని కంపెనీలు ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తూ ఉంటాయి. ఈ ఆఫర్లు ప్రతి నెలా మారుతూ ఉంటాయి. తాజాగా ప్రముఖ కారు తయారీ సంస్థ హెూండా ఫిబ్రవరి నెలలో కొన్ని కారు మోడల్స్ కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. ఈ నెలాఖరు వరకు కొనసాగే ఆఫర్లలో హెూండా కారును కొనుగోలు చేయాలనుకునే వారికి లక్షకు పైగా తగ్గింపును అందిస్తుంది. ఈ స్కీమ్‌లో హెూండా సెడాన్‌తో పాటు అమేజ్ కార్లపై ఈ తగ్గింపులను అందిస్తుంది. అయితే గతేడాది ప్రారంభించబడిన ఎలివేట్ ఎస్‌యూవీ సిటీకు సంబంధించిన హైబ్రిడ్ వెర్షన్‌పై ఎలాంటి తగ్గింపులను అందించలేదు. ఈ నేపథ్యంలో ఏయే హెూండా కార్లపై ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయో? ఓ సారి తెలుసుకుందాం.

ఫిబ్రవరిలో రెండు మోడళ్లలో హెూండా సిటీ గరిష్ట తగ్గింపులను పొందుతుంది. హెూండా ఈ నెలలో రూ.1.11 లక్షల వరకు పొదుపుతో సిటీ సెడాన్ను అందిస్తోంది. ఈ ప్రయోజనాలలో రూ.25,000 నగదు తగ్గింపు లేదా గత సంవత్సరం డిసెంబర్ వరకు తయారు చేయబడిన సిటీ సెడాన్ల పై రూ.26,947 విలువైన ఉచిత యాక్సెసరీలు ఉన్నాయి. ఈ మోడల్స్‌పై రూ.15,000 వరకు కార్ ఎక్స్ఛేంజ్ బోనసు కూడా అందుబాటులో ఉంది. అలాగే రూ.4,000 విలువైన కస్టమర్ లాయల్టీ



బోనస్, రూ.6,000 విలువైన కార్ ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.5,000 విలువైన కార్పొరేట్ డిస్కౌంట్, రూ.20,000 విలువైన ప్రత్యేక కార్పొరేట్ డిస్కౌంట్ వంటి ప్రోత్సాహకాలతో హెూండా ఫ్లాట్ డిస్కౌంట్లను కూడా అందిస్తోంది. జనవరి లేదా తర్వాత తయారు చేసిన సిటీ సెడాన్ల కోసం, హెూండా రూ.15,000 వరకు నగదు తగ్గింపు లేదా రూ.16,296 విలువైన ఉచిత యాక్సెసరీలను అందిస్తోంది .అలాగే ఈ కార్లపై రూ.10,000 విలువైన కార్ ఎక్స్ఛేంజ్ బోనస్ కూడా ఉంది.

హెూండా కార్స్ పొడిగించిన వారంటీ ఆఫర్ల కింద ప్రయోజనాలను కూడా అందిస్తోంది. ఈ ఆఫర్లు సెడాన్‌కు సంబంధించిన వీఎక్స్, జెడ్ఎక్స్ వేరియంట్లకు వర్తిస్తాయి. హెూండా నాలుగు, ఐదవ సంవత్సరాలకు పికింగ్ వారంటీ కోసం రూ.13,651 విలువైన ప్రోత్సాహకాలను అందిస్తోంది. ఈ కార్ల తయారీ సంస్థ ఎలిగెంట్ ఎడిషన్ ఆఫ్ సిటీని ఎంచుకునే వారికి రూ.36,500 విలువైన ప్రత్యేక ఎడిషన్ ప్రయోజనాన్ని ప్రకటించింది. హెూండా అమేజ్ సబ్-కాంపాక్ట్ సెడాన్‌ను కొనుగోలు చేసేటప్పుడు కూడా ఎక్కువ సమయం ఆదా చేసుకోవచ్చు. ఈ నెలాఖరు వరకు డిజైర్, టిగోర్ ప్రత్యర్థిపై రూ.92,000 వరకు తగ్గింపును అందిస్తోంది. ఈ ప్రయోజనాల్లో వేరియంట్‌కు అనుగుణంగా రూ.27,000 వరకు ఫ్లాట్ తగ్గింపులు ఉన్నాయి. అలాగే రూ.20,000 విలువైన ప్రత్యేక కార్పొరేట్ తగ్గింపు, రూ.3,000 విలువైన కార్పొరేట్ తగ్గింపు, రూ.4,000 విలువైన కస్టమర్ లాయల్టీ బోనస్‌ను అందిస్తోంది.

హెూండా గత సంవత్సరం తయారు చేసిన అమేజ్ మోడళ్లకు రూ.36,346 వరకు తగ్గింపును అందిస్తోంది. జనవరిలోపు తయారు చేసిన అన్ని మోడల్స్‌కు సంబంధించిన ఎస్ వేరియంట్ రూ.30,000 విలువైన నగదు తగ్గింపు లేదా 3 36,346 విలువైన ఉచిత యాక్సెసరీలను అందిస్తుంది. అలాగే ఉపకరణాల పై రూ.10,000 నగదు తగ్గింపును అందిస్తుంది. ముఖ్యంగా వీఎక్స్ వేరియంట్, ఎలైట్ ఎడిషన్‌పై రూ.20,000 నగదు తగ్గింపు లేదా రూ.24,346 ఉచిత యాక్సెసరీల రూపంలో పొందవచ్చు. ఈ సంవత్సరం తయారు చేసిన అమేజ్‌కు సంబంధించిన ఎస్ వేరియంట్ రూ.20,000 వరకు నగదు తగ్గింపు లేదా రూ.24,346 విలువైన ఉచిత యాక్సెసరీలను పొందుతుంది. సెడాన్‌కు సంబంధించిన అన్ని ఇతర వేరియంట్లు ఉచిత యాక్సెసరీల రూపంలో రూ.10,000 లేదా రూ.12,349 నగదు తగ్గింపును పొందుతాయి. ఈ సంవత్సరం తయారు చేసిన అమేజ్ కోసం హెూండా రూ.10,000 విలువైన కార్ ఎక్స్ఛేంజ్ ప్రయోజనాలను అందిస్తోంది. అమేజ్‌కు సంబంధించిన ఎలైట్ ఎడిషన్‌పై రూ.10,000 విలువైన కార్ ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.30,000 వరకు విలువైన ప్రత్యేక ఎడిషన్ తగ్గింపును పొందుతుంది.

# దొంగలు బాబోయ్ దొంగలు..

- ట్రాన్స్‌ఫార్మర్లే టార్గెట్ రాగి వైరు చోరీ
- ఎలిగేడులో పోలీసులకే సవాల్ విసురుతున్న దొంగలు..
- దొంగలను దొరకపట్టాలంటూ రైతుల వేడుకోలు

**పెద్దపల్లి, ఫిబ్రవరి 7: (నినాదం న్యూస్):** పొలాల్లోని ట్రాన్స్ఫార్మర్లే టార్గెట్ గా దొంగలు రెచ్చిపోతున్నారు. ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులోని రాగి వైర్ ను ఎత్తుకుపోతున్నారు. గత రెండు నెలలుగా ఇదే తంతు కొనసాగుతున్న ఇప్పటివరకు పోలీసులకు దొంగలు దొరకలేదు. తాజాగా మంగళవారం ఎలిగేడు మండలం రాములపల్లి గ్రామ పరిధిలోని 10ఎల్ కెనాల్ పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులోని రాగి వైరు ఎత్తుకెళ్లారు. గత నెల రెండు నెలల నుండి దాదాపు రాములపల్లి గ్రామ పరిధిలో ఐదు ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి అందులోనే రాగి వైరను దొంగలు ఎత్తుకెళ్లారని స్థానిక రైతులు పేర్కొన్నారు. రాగి వైరు ఎత్తుకెళ్లిన ప్రతిసారి సంబంధిత విద్యుత్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు అయిన తర్వాత ఎస్టిమేషన్ వేసి మళ్లీ ట్రాన్స్ఫార్మర్ రావాలంటే సుమారుగా 10 నుండి 20 రోజుల టైం పడుతుండడంతో పొలాలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఇన్నిసార్లు దొంగతనం జరుగుతున్న పోలీసులకు దొంగలు దొరకకుండా సవాల్ విసురుతున్నారు. పోలీసులు దీనిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దొంగలను త్వరగా పట్టుకోలంటూ రైతులు వేడుకుంటున్నారు. పోలీసులు తీగలాగి డొంక కదిలిస్తారో లేదో వేచి చూడాలి.




## మెడికల్ కాలేజీకి నిధులు కేటాయించాలి



**మంథని ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** రేపటినుండి ప్రారంభమయ్యే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మంథని మెడికల్ కాలేజీకి నిధులు కేటాయించాలని జేఏసీ విద్యార్థి సంఘం నాయకులు డిగంబర్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సంద ర్భంగా బుధవారం వారు మాట్లా డుతూ మంథనిలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసినట్లయితే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉంటుందని వారు పేర్కొన్నారు మారుమూల ప్రాంతమైన మంథని ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతానికి మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కృషి చేయాలని ఆయన కోరారు.

## పుట్ట మధుకర్ పరామర్శ



**మంథని ఫిబ్రవరి 7( నినాదం న్యూస్):** ముత్తారం మండలానికి చెందిన బస్ డ్రైవర్ శ్రీనివాసును బుధవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మంథని ఆర్టీసీ డిపోకు చెందిన శ్రీనివాస్ బెజ్జంకి స్టేజ్ వద్ద ప్రమాదం జరగగా ప్రమాదంలో గాయపడిన శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆయన కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజీ నిర్మించాలని ప్రత్యేక అధికారికి వినతి..



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు మండలం బోయపల్లి గ్రామ పంచాయతీలోని సమస్యలను ఆ గ్రామపంచాయతీకినూతనంగా నియమితులైన ప్రత్యేక అధికారి కిరణ్మయి దృష్టికి తీసుకెళ్లినట్లు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఆమెకు బుధవారం ప్రత్యక్షంగా బోయపల్లి గ్రామంలోని ఎస్సి,ఎస్టి కాలనీలో సమస్యలను చూపించారు. డ్రైనేజీ నిర్మాణం లేకపోవడం వలన నీరు నిల్వ ఉండడం వలన ప్రజలు అనా రోగ్యాల బారిన పడుతున్నారని ఈసమస్యను వెంటనే పరిష్క రించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ ప్రత్యేకఅధికారి తెలిపారు.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఎలిగేడు ఎంపీపీ స్రవంతి మోహన్ రావు




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** పల్లెల్లో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలి అని ఎలిగేడు ఎంపీపీ స్రవంతి మోహన్ రావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో ఎంపీపీ తానిపర్తిస్రవంతిమో హన్ రావు,జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి పాల్గొని,గ్రామంలో వీధి వీధిన తిరుగుతూ పారిశుద్ధ పనులపై నిర్లక్ష్యంవహించవద్దని,ప్రత్యేక శ్రద్ధతో పనులు నిర్వహించాలని గ్రామపంచా యతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ అనిల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి గ్రామంలో తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవో బద్రి శ్రీనివా సమూర్తితోపాటు తాహసిల్దార్,ఎం పిఓ, పంచాయ తీరాజ్, విద్యుత్ ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈలు,ఆయా గ్రామాల ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీసిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మంథని సిఐగా బాధ్యతలు చేపట్టిన రాజు గౌడ్

**మంథని ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా రాజు గౌడ్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. అసిఫాబాద్ టౌన్ సిఐగా పనిచేసిన రాజు గౌడ్ సాధారణ బదిలీలలో భాగంగా మంథని సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి మంథని సబ్ ఇన్‌స్పెక్టర్లు సిహెచ్ కిరణ్ కుమార్ రాణి వర్మలు స్థానిక ప్రజలు రాజకీయ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.




## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

మాత శిశులో మహిళలకు మెరుగైన వైద్య సేవలు.. ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ముజమ్మిల్




**పెద్దపల్లి, ఫిబ్రవరి 7: (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటి కాన్పు సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యాధికారులకు సూచించారు. బుధవారం పెద్దపల్లిలోని మాతా శిశు ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మంచి వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన మహిళలు సిజేరియన్ వైపు వెళ్లకుండా మొదటి కాన్పు సాధారణ ప్రసవం అయ్యేలా చేయాల్సిన వ్యాయామాలను వైద్యులు మహిళలకు సూచించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను మరమ్మతు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం




### మాజీ వార్డు సభ్యులు. గడ్డం అనిల్ గౌడ్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 07 (నినాదం న్యూస్):** వాటర్ ప్లాంట్ ను మరమ్మత్తు చేపట్టాలని కోరు తూ ప్రత్యేక అధికారి డేవిడ్ రాజు కు వినతి ప త్రం అందజేశారు. ఈ మేరకు బుధవారం సుల్తా నాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలోని వాట ర్ ప్లాంట్ ఆరు నెల క్రితం చెడి పోగా నేటి వరకు మరమ్మత్తు చేపట్టక త్రాగునీటికి ప్రజలకు ఇబ్బం దులు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ప్రత్యేక అధికారి డేవిడ్ రాజ కు వినతి ప త్రం అందజేసి వేసవి కాలం దృశ్య వాటర్ ప్లాంట్‌ను మరమ్మత్తు చేపట్టి గ్రామ ప్రజలకు తాగునీటికి ఇబ్బంది పడకుండాచూడాలని కోరారు. అనంతరం ప్రత్యేక అధికారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గడ్డం అనిల్ గౌడ్ తుమ్మ లక్ష్మీనారాయ ణ,ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

**పెద్దపల్లి, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** త్యాగానికి ప్రతి రూపమే రమాబాయి అంబేద్కర్ అని పెద్దపల్లి బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 126 వ జయంతి వేడుకలను బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. పెద్దపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్‌కి రమాబాయి చేసిన సేవలను నేతలు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఈరికిల్ల రాజనర్సయ్య ,జిల్లా మహిళా కన్వీనర్ పుల్లురి స్వప్న గౌడ్ ,కార్యదర్శి సిరవేన స్వప్న ముదిరాజ్, నియోజిక వర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గన్న లతోపాటు పెద్దపెల్లి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిరుదు రాజమల్లు మరణం తీరని లోటు: మాజీ సర్పంచ్ అయిల రమేష్

### వాకర్స్ ఆధ్వర్యంలో బిరుదు చిత్రపటానికి నివాళులు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** అందరికీ పెద్దదిక్కుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బి రుదు రాజమల్లు ఆకస్మిక మరణం తీరని లోటని మాజీ సర్పంచ్ రమేష్ అయిల అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల మై దానంలో బిరుదు రాజమల్లు చిత్రపటానికి నివా ళులు అర్పించి వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. రమేష్ ఉద్వేగానికి లోనై బిరుదు రాజమల్లు మరణం పట్ల కంటతడి పెట్టుకున్నా రు, తనకు రాజకీయ భిక్ష పెట్టింది బిరుదు రా జమల్లు అని,బడుగు బలహీన వర్గాల నాయ కునిగా అందరికీ అండగా ఉంటూ ఎంతోమందిని రాజకీయ నాయకు లుగా తయారుచేసి తన దైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాతో పాటు



రాష్ట్రానికి తీరని లోటని అలాంటి మహాగొప్పనాయకుడు మరణించడం చాలా బాధాకరమని స్పష్టం చేశారు. పంచలాంచలుగా ఎదిగిన బిరుదు రాజమల్లు కారోబార్ నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదిగి ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాసించాడని పేర్కొన్నారు. బిరు దు రాజమల్లు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క రు పాటుపడాలని కోరారు. రాజమల్లు మనలో లేకపోవడం దిగ్భ్రాంతి కలిగించిందని అందరికీ పెద్దన్నగా ఉండే బిరుదు రాజమల్లు అనారోగ్యం తో మృతి చెందడం సుల్తానాబాద్ పట్టణం విషాదంలో మునిగిపోయిందని అన్నారు. రాజకీయ రం గంలో అన్ని వర్గాలకు అండగా ఉంటూ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న నాయకుడని నేడు ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్నారంటే బిరుదు రాజమల్లు భిక్షేనని అట్టడుగు బీసీ సామాజిక వర్గానికి చెందిన బిరుదు రాజమల్లు సౌమ్యునిగా పేరుపొంది క్రియాశీల రాజకీయాలలో చెరుగని ముద్ర వేసుకు న్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్,రాజేంద్రప్రసాద్,మల్లేశం, కొలిపాక రవీందర్, శ్రీనివాస్,తిరుపతి,ఎనగందుల ఎల్లయ్య, సామల రాజేంద్ర ప్రసాద్ న్యాతరి శ్రీనివాస్,బూడిద స్వామి,అని ల్,రాజు, వెంకన్న మహేందర్,ప్రవీణ్,పూర్ణచం దర్ రమేష్ శ్రీనివాస్ జాన్వి శ్రీనివాస్,వెంకటేష్, ప్రభాకర్ వేణు ఎలిగేటి రమేష్,బాలసాని శ్రీనివాస్,సతీష్, పిట్టల సంపత్,స్వామి తదితరు లు పాల్గొన్నారు

## అల్ఫోర్స్‌లో క్రీడారంగానికి అధిక ప్రాధాన్యత..

## త్రోబల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి విశ్వనాథ్

### అభినందించిన ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి...



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతమిస్తున్నామని దీంతో గ్రామీణ ప్రాం తాల నుంచి సైతం రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు గాఎదుగుతున్నారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆల్ఫోర్స్ పాఠశాల లో చదువుతున్న పారువెల్లి విశ్వనాథ్ త్రో బాల్ లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. బుధవారం సుల్తానాబాద్ లోని పాఠ శాలలో విశ్వనాథను నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినం దించి జాతీయస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభను కనబరిచి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఇటీవల హైదరాబాద్లో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో విశ్వనాథ్ ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు,ఢిల్లీ లో తొమ్మిది నుంచి 12 వరకు జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కేవలం చదువులకే పరిమితం కాకుండా విద్యార్థులకు నిష్ణాతులైన శిక్షకులచే నిత్యం శిక్షణ ఇవ్వ డంతో ప్రతిభ గల క్రీడాకారులు ఆల్ఫోర్స్ లో ఎదుగుతున్నారని అన్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ తో పా టు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



**మంథని ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందు తుందని ఈఅవకా శాన్ని విద్యార్థులు సద్వినియో గం చేసుకోవాలని మం థని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. బుధవారం మంథని పట్టణంలోనీ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశం అయ్యారు. అయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న తమ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్లో చేరితే చదువుతో పాటు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఉచిత విద్యతో పాటు ఉపకార వేతనాలు, అకాడమీ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న తమ కళాశాలలో చేరి బంగారు భవష్యత్తును బాటలు వేసుకో వాలన్నరు. బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతీ సంవత్సరం ఇంటర్ ప్రభుత్వ కళాశాలలోనే అడ్మిషన్ పొందుతున్నారన్నారు. అదే ఒరవడిని ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయుడు భరత్ రెడ్డి, అధ్యాపకులు శ్రీధర్ రావు, తిరుమల్, తిరుపతి, నగేష్, ఎల్ఆర్‌కేరెడ్డి, శ్రీదేవి, మానస పాల్గోన్నారు.

## భూములకు మార్కెట్లో ఉన్న ధర కట్టాలి

### భూమికి బదులు భూమిని ఇవ్వాలి: ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్




**మంథని ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** పుట్టపాక గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులు తమ భూములకు ప్రవేట్ మార్కెట్లో ఉన్న ధర కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో నేషనల్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మా భూముల నుండి పోతున్న సందర్భంగా ప్రభుత్వ మార్కెట్ రేటు తక్కువగా ఉన్నందున ప్రైవేట్ మార్కెట్ రేటు ప్రకారం ఎకరానికి 30 నుండి 40 లక్షలు ఇప్పించి మమ్మల్ని ఆదుకోగలరని వారు పేర్కొన్నారు. ఇల్లు కోల్పోతున్న వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు భూ సేకరణ సమావేశంలో గ్రామస్తులు భూములు ఇచ్చుటకు ఒప్పుకోకపోయినా ఒప్పుకున్నట్లు అధికారులు పేర్కొన్నారని అది అవాస్తమని వారు తెలిపారు. మాకు ప్రవేట్ మార్కెట్ రేట్ ప్రకారం ఇవ్వనిచో మేము భూములు ఇవ్వమని, నేషనల్ హైవే రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటామని అవసరమైతే ఆత్మహత్యలకు కూడా సిద్ధంగా ఉంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, పుట్టపాక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా యూత్ అధ్యక్షునిగా అనిల్ కుమార్ యాదవ్




**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** కాసిపేట మండల కేంద్రానికి చెందిన ఏల్పుల అనిల్ కుమార్ యాదవ్ మంచిర్యాల జిల్లా భారత యాదవ సమితి జిల్లా యూత్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేష్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్,జిల్లా అధ్యక్షుడు గొర్ర తిరుపతి యాదవ్ లు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా యాదవులు ఏల్పుల అనిల్ కుమార్ ను శాలువా,పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏల్పుల అనిల్ యాదవులకు ప్రభుత్వం వెంటనే ఎస్ఎస్టీ రిజర్వేషన్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. యూత్ అధ్యక్షునిగా తన నియమకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిలా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని సతీష్,ఎలవేని గంగన్న,ముస్కె రవికిరణ్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ

**ఖానాపూర్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** ఖానాపూర్ పట్టణంలో బీరయ్య దేవుని ఉత్సవాలు కుర్మా సంఘం అద్వర్యంలో గత వారం రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవల సందర్భంగా కుర్మా సంఘం దొడ్డి కొమురయ్య విగ్రహన్ని విద్యానగర్‌లో బీరయ్య దేవాలయమునకు వెళ్లే కూడాలి వద్ద ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్ హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణంను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మా సంఘం నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



మౌలిక వసతుల కల్పనతో నియోజకవర్గాన్ని

## ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**సుమారు కోటి రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన: ఎమ్మెల్యే కేపీ. వివేకానంద**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్):** మౌలిక వసతుల కల్పనతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. బుధవారం కొంపల్లి మున్సిపాలిటీలోని కమాన్ నుంచి శివాలయం వరకు 15 లక్షల రూపాయలతో చేపట్టనున్న వీధి దీపాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేయగా, 76 లక్షల రూపాయలతో ఇప్ప టికే నూతనంగా చేపట్టిన బీటీ రోడ్డు, అంగన్ వాడి కేంద్రం నందు 5.00 లక్షల రూపాయలతో చేపట్టిన కిచెన్ షెడ్ ప్రారం భోత్సవానికి ఎమ్మెల్యే స్థానిక ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర శివారు ప్రాంత మున్సిపాలిటీలలో మౌలిక వసతుల కల్పనకు శాయశక్తుల కృషిచేస్తున్నామని, మౌలిక వసతుల కల్పనతో నియోజకవర్గాన్ని ఆదర్శవం తంగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, సీనియర్ నాయకులు బూరుగుబావి హనుమం తరావు, కౌన్సిలర్లు పూజారి వసంత, దప్పు కిరణ్, పాక్స్ డైరెక్టర్లు సిహెచ్ మధు, మల్లేష్, మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి, సీనియర్ నాయకులు చింతల దేవేందర్ యాదవ్, లక్ష్మణ్ గౌడ్, జంధా కుమార్, మహేష్, యాదగిరి, రాజు, రవీందర్ రెడ్డి, షన్ను తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారక ముందే కూల్చివేత

- ఫారెస్ట్,పోలీస్,రెవెన్యూ సంయుక్త ఆపరేషన్..
- ఉమ్మడి సర్వేకు ముందే ఎలా కూల్చరని నిలదీత..
- రాజకీయ కుట్ర అంటున్న బీఆర్ఎస్ నేతలు..

**చల్లారని అవిశ్వాస సెగ..కౌన్సిలర్ ఆస్తుల ధ్వంసం..**







అవిశ్వాసానికి అనుకూలంగా మద్దతు పలికిన కౌన్సిలర్ ఆస్తులు ధ్వంసం

**ఇల్లందు,ఫిబ్రవరి7(నినాదం న్యూస్):** మొన్నటిదాకా ఇల్లందులో చర్చనీయాంశంగా అవిశ్వాస ఘట్టం.. ఎట్టకేలకు హైడ్రామా నడుమ అది వీగింది. అయినా అవిశ్వాస సెగ కొనసాగుతోంది.ఏకంగా బీఆర్ఎస్ కౌన్సిలర్ కొండపల్లి సరితకు సంబంధించిన కోళ్ల ఫారం, మామిడి తోటను ధ్వంసం చేసేంతవరకు వచ్చింది. వివరాల్లోకి వెళితే..గత కొన్ని రోజులుగా ఇల్లందులో జరుగుతున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస కారణానికి పలువురు కౌన్సిలర్లు సిద్ధం కాగా 21వ వార్డ్ కౌన్సిలర్ కొండపల్లి సరిత భర్త గణేష్ తన సతీమణి చైర్మన్ సీటులో కూర్చో బెట్టేందుకు రెండు పర్యాయాలు క్యాంపు రాజకీయాలు చేశారు.దీంతో ఈ నెల ఫిబ్రవరి 5న అధికార బలంతో అవిశ్వాసం వీగడం,ఇది జరిగిన కొన్ని గంటల్లోనే క్యాంపు రాజకీయాలకు శ్రీకారం చుట్టిన వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత కుటుంబ ఆస్తులపై ఎఫెక్ట్ పడింది. మండల పరిధిలోని పోలంపల్లి గ్రామ పరిసర ప్రాంతం 549 సర్వేలో కొండపల్లి సరిత కుటుంబ సభ్యులకు సంబంధించిన కోళ్ల ఫారం,మామిడి తోటను ఆకస్మికంగా తెల్లవారుజామున అధికారులు కూల్చివేశారు. దీంతో మరోమారు కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లు వాతావరణం వేడెక్కింది.

### ఫారెస్ట్,పోలీస్,రెవెన్యూ సంయుక్త ఆపరేషన్

21వ వార్డ్ కౌన్సిలర్ కొండపల్లి సరిత కుటుంబ సభ్యులకు చెందిన మామిడి తోట,కోళ్ల ఫారం కట్టడాలు అటవీశాఖ పరిధిలో నిర్మాణంగా ఉన్నాయని తెలవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఫారెస్ట్,పోలీస్,రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి షెడ్డును కూల్చివేశారు.

### ఉమ్మడి సర్వేకు ముందే ఎలా కూల్చారని నిలదీత..

గత 30 ఏళ్లుగా కౌన్సిలర్ కొండపల్లి సరిత కుటుంబ సభ్యులు 549 సర్వేలో వ్యవసాయం చేసుకుంటూ మామిడి తోట,కోళ్ల ఫారంను కొనసాగిస్తుంటే అవిశ్వాసం వీగిన వెంటనే ఈ భూమంతా అటవీ శాఖ పరిధిలో ఉన్నాయంటూ ఆకస్మికంగా ఆస్తులపై దాడి చేసి ఉమ్మడి సర్వేకు ముందే ఎలా కూల్చారని కుటుంబ సభ్యులు నిలదీశారు. తమ దగ్గర పూర్తి హక్కు పత్రాలు ఉన్న ఇలా దౌర్జన్యంగా కూల్చివేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రాజకీయ కుట్ర అంటున్న బీఆర్ఎస్ నేతలు

కేవలం అవిశ్వాసానికి అనుకూలంగా ఉన్నందుకే ప్రభుత్వం కౌన్సిలర్ల కుటుంబ ఆస్తులపై రాజకీయ కుట్రతో కన్నేసిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్,కౌన్సిలర్లు,నాయకులు ఆరోపించారు. ఎటువంటి నోటీసు లేకుండా కూల్చివే యడం రాజకీయ కక్షనేనని న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హైకోర్టును సైతం ఆశ్రయిస్తామని తెలిపారు.

# అనవసరమైన ఆరోపణలు చేయడం సరికాదు

**చైర్ పర్సన్ జక్కుల శ్వేత**



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్) :** తోటి కౌన్సిలర్ లు పట్ల తాను ఏనాడు కూడా అనవసరమైన వ్యాఖ్యలు చేయలేదని తనపై కొంతమంది తన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ ఛాంబర్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి హాజరై 34వార్డులకు సంబంధించిన వార్డు సమస్యలు,శానిటేషన్ సమస్యల కోసం కౌన్సిలర్ లను అడిగారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికై ఒక సరైన నిర్ణయం తీసుకుని10రోజులలో ప్రతీ వార్డులోని సమస్య ఇవాలని ఆయన అన్నారని ఆమె తెలిపారు. అయితే 20మంది స్వతంత్ర కౌన్సిలర్ లు తన చైర్మన్ పదవిపై అవిశ్వాసం పెట్టారని,దీంతో పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే సహకారంతో తనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో ఓర్వలేకనే ఏదోవిధంగా దళితురాలైన తనను,ఇబ్బందికి గురి చెయాలనే మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో షేక్ అస్మా కౌన్సిలర్ భర్త యూసఫ్ చనిపోయాక వారి కుటుంబానికి ఏదైనా సహాయం చెయ్యాలని కౌన్సిలర్ లు అందరం అనుకో వడం జరిగిందని,మళ్ళీ సహాయం చెయ్యడానికి ఎవరు ముందుకు రాలేదని,పైగా 2020లో నిర్ణయించిన తీర్మానం 4సం వత్సరాల తర్వాత ఇప్పుడు ఆ డబ్బులు చైర్మన్ తీసుకున్నారని నిందలు తన మీద మోపడం సరైంది కాదని,చనిపోయిన వారి డబ్బులు తినే అంత చిల్లర దాని కాదని ఎమ్మెల్యేకు చెప్పడంతో,ఏదోవిధంగా తనను ఇబ్బంది పెట్టాలని కౌన్సిలర్ లను చిల్లర వాళ్ళు అన్నానని నిరసన వ్యక్తం చేయడం తనను ఎంతో బాధించిందని ఆమె అన్నారు. తనను ఎవరు కావాలని ఇబ్బందులు పెడుతున్నారో ప్రతీ ఒకరికి తెలుసని ఆమె అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఏ పార్టీలోకైనా మారే హక్కు ఉందని,తాను ఇష్టపూర్వకంగానే ఎమ్మెల్యే గడ్డం వినోద్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరానని,తన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అక్కసుతో అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తాను గత 2నెలల నుండి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నానని,ఎవరికీ కోవర్ట్ గా పనిచేయడం లేదని,మరోసారి ఇష్టం వచ్చినట్టు తనపై బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తు ఊరుకునే ప్రసక్తే లేదని ఆమె అన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమే కోరారు. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

# ఫాతిమా షేఖ్ సేవలను గుర్తించాలి...

**గురుకుల పాఠశాలకు ఫాతిమా షేఖ్ పేరు పెట్టాలి. సీఎంకు లేఖ రాసిన ఓ సామాన్య పౌరుడు**



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 7(నినాదం న్యూస్)** :భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురా లు ఫాతిమాషేక్ పేరు ను తెలంగాణా మైనారిటీ రెసిడెన్షియల్ బాలిక పాఠశా లలు, కళాశాలలకు పెట్టాలని సుల్తానాబాద్ పట్టనానికి చెందిన మొహమ్మద్ యూసుఫ్ అలీ అనే సామాన్య పౌరు డు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికు లేఖ రాశారు .సావిత్రీ బాయి పూలేతో కలిసి బాలిక విద్యకు కృషి చేసిన మహిళకు చరిత్రలో అంతగా ప్రాముఖ్యత లభించలేదని,పూలే దంపతులు బా లికా విద్యకు కృషి చేస్తుండగా సమాజం అంగీక రించక పోవడంతో వారికి ఉస్మాన్ షేక్,అతని సో దరి ఫాతిమా షేఖ్ ఆశ్రయం కల్పించి పుణే నగ రంలోని ఉస్మాన్ షేక్ నివాసంలో పాఠశాలను నె లకొల్పారని గుర్తు చేశారు. ఫాతిమా షేఖ్ ఆధుని క భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయు రాలిగా చరిత్ర లో నిలిచిపోయారు. కానీ తన సేవలకు తగిన గౌరవం లభించలేదు. ఫాతిమా షేఖ్ గొప్ప తనాన్ని,ఆమె సేవల గురించిన ప్రస్తా వన,ఆమె చరిత్ర, రాబోయే తరాలకు స్ఫూర్తి నింపేలా ఫాతిమా షేఖ్ సేవలను గౌరవిస్తూ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల కు, ఫాతిమా షేఖ్ నామకరణం తో తగిన గౌర వం ఇచ్చినట్లవుతుందని తన లేఖలో మనవి చేశారు. ఈమెయిల్ ద్వారా ముఖ్య మంత్రి కార్యాలయం తో పాటు, మంత్రి శ్రీధర్ బాబు కు పంపిన ఒక సామాన్యుడి లేఖకు ముఖ్య మంత్రి కార్యాలయం ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.



# ఓ స్టార్ ప్రొడ్యూసర్ మోసం చేశాడు

**లబోదిబోమన్న హీరోయిన్ మాల్వీ మల్హోత్రా**

సినిమా ఇండస్ట్రీలో రాణించడం అంతా సులభం కాదు.. చాలా మంది ఎన్నో కష్టాలు ఎదుర్కొని సినిమాల్లో రాణిస్తూ ఉంటారు. కొంతమంది సినిమాలోకి రావడానికి ఇబ్బంది పడితే మరికొంతమంది సినిమాల్లోకి వచ్చిన తర్వాత కొన్ని తమ చుట్టూ జరుగుతున్న సంఘటనలు ఇబ్బంది పడుతుంటారు. తాజాగా తాను కూడా.. ఓ స్టార్ ప్రొడ్యూసర్ కారణంగా ఇబ్బంది పడ్డానని.. ఇంకో మాటలో చెప్పాలంటే మోసపోయానని అంటోంది హీరోయిన్ మాల్వీ మల్హోత్రా.. మాల్వీ మల్హోత్రా! బుల్లితెర నుంచి సినిమాల్లోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ? తనకొచ్చిన సినిమాలు చేసుకుంటూ పోతోంది. యంగ్ హీరో రాజ్ తరుణ్ సరసన తిరగబడరా సామి తెలుగు మూవీలోనూ నటిస్తోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాల్లోనే ఓ బాలీవుడ్‌లో తనకు ఎదురైన ఓ చేదు సంఘటన గురించి చెప్పి..లబోదిబో మంది.

పెళ్లి వేడుకకు సిఎం రేవంత్‌ను

# ఆహ్వానించిన దిల్‌రాజ్



తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు తన కుటుంబంతో ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. దిల్ రాజు, అతని సోదరుడు శిరీష్, కుమార్తె, అల్లుడు, దిల్ రాజు సోదరుని కుమారుడు ఆశిష్ ఈరోజు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వున్నారు. అయితే ఇదేదో దిల్ రాజు పరిశ్రమ తరఫున వెళ్లి కలిసింది కాదు, అతను వ్యక్తిగతంగా తన ఇంట్లో పెళ్లి వేడుకలకు ఆహ్వానించడానికి కలిశారు. దిల్ రాజు సోదరుని కుమారుడు ఆశిష్ వివాహం త్వరలో జరగబోతోంది, అందుకే ఇటు పరిశ్రమలోని, అటు రాజకీయ, వ్యాపార రంగంలో వున్నవారిని దిల్ రాజు కుటుంబంతో సహా వెళ్లి వ్యక్తిగతంగా అందరికీ శుభలేఖలు ఇచ్చి పెళ్ళికి ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు ముఖ్యమంత్రిని కలిసి ఆశిష్ వివాహానికి ఆహ్వానించారని తెలిసింది. కొన్ని రోజుల క్రితం తెలంగాణా మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ని కూడా కలిసి శుభలేఖ అందచేశారు. అంతకు ముందు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ని కూడా కలిసి అహ్వాన పత్రిక అందచేశారు. ఇక పరిశ్రమలో ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, నాగార్జున, వెంకటేష్ ఇలా అందరినీ వ్యక్తిగతంగా వెళ్లి కలిసి పెళ్ళికి పిలిచారు.

# రాజమౌళిపై జేమ్స్ కామెరూన్ ప్రశంసలు



దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంపై ఇంకా ప్రశంసల వర్షం కురుస్తూనే ఉంది. మరీ ముఖ్యంగా ఆస్కార్ అవార్డ్ వేదికపై పలువురు హాలీవుడ్ దిగ్గజాలు ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. వారిలో దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ ఆర్‌ఆర్‌ఆర్ సినిమాను చూసి ఆశ్చర్యపోయినట్లుగా చెప్పుకొచ్చారు. అంతేకాదు, రాజమౌళిని షేక్స్పియర్‌తో పోల్చారు. రాజమౌళి కూడా జేమ్స్ కామెరూన్‌ని కలవడంపై స్పందించారు. 'కలో.. నిజమో అని ఇప్పటికీ నమ్మలేక పోతున్నా.. నేను డైరెక్ట్ చేసిన సినిమాను అంతటి దిగ్గజ దర్శకుడు విశ్లేషించడాన్ని ఎప్పటికీ మర్చిపోలేను' అని రాజమౌళి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇప్పుడు మరోసారి రాజమౌళిపై జేమ్స్ కామెరూన్ ప్రశంసలు కురిపించడంతో.. ఆర్‌ఆర్‌ఆర్ ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. ఆ వివరాలలోకి వెళితే.. తాజాగా 51వ వార్షిక శాటర్న్ అవార్డుల వేడుకను అమెరికాలో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ వేడుకలో జేమ్స్ కామెరూన్.. రాజమౌళి ప్రస్తావన తెచ్చారు. 'ఆర్‌ఆర్‌ఆర్'తో ఇండియన్ దర్శకుడు రాజమౌళి అద్భుతం చేశారు. ఆయనని కలవడం ఎప్పటికీ మరిచిపోలేను. ప్రపంచవేదికపై ఇండియన్ సినిమాను చూడడం హ్యాపీగా అనిపించిందని.. జేమ్స్ కామెరూన్ చెబుతున్న వీడియో ఒకటి సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన భారతీయులందరూ.. మరోసారి రాజమౌళికి థ్యాంక్స్ చెబుతున్నారు. తెలుగు సినిమా స్థాయిని ప్రపంచ పటంపై నిలపడమే కాకుండా.. హాలీవుడ్‌కు చెందిన దిగ్గజ దర్శకులను సైతం మెప్పించిన జక్కన్న అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ కామెంట్స్‌తో రాజమౌళి పేరు మరోసారి టాప్‌లో ట్రెండ్ అవుతోంది.

సినిమా నినాదం

## ఈగిల్మేకింగ్ వీడియో అదుర్స్



హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించేందుకు రెడీగా ఉంటాడు టాలీవుడ్ మాస్ హీరో మాస్ మాహరాజా. ఎప్పటికప్పుడు సరికొత్త కంటెంట్.. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఎంటర్టైన్ కూడా చేస్తుంటారు. ఇక గతేడాది వరుసగా హిట్స్ అందుకున్న రవితేజా.. తాజాగా ఈగిల్ సినిమాతో మన ముందుకు వస్తున్నారు. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈమూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ మూవీపై మరింత హైప్ పెంచేశాయి. ఫిబ్రవరి 9న ఈ మూవీ ఆడియన్స్ ముందుకు రానున్న క్రమంలో.. ఈగిల్ మూవీ నుంచి మేకింగ్ వీడియో రిలీజ్ అయింది. ఆ వీడియో ఇప్పుడు అంతటా హాట్ టాపిక్ అవుతోంది. ఈగిల్ నుంచి రీసెంట్గా రిలీజ్ అయిన మేకింగ్ వీడియో.. సినిమా పై విపరీతంగా అంచనాలను పెంచేదిగా ఉంది. ఇంకా చెప్పాలంటే.. టీజర్, ట్రైలర్ ను మించిపోయి మరింత క్యూరియాసిటిని కలిగిస్తోంది. బ్యాగ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ అదిరిపోయాయి. దీంతో ఈ వీడియో ప్రస్తుతం యూట్యూబ్ లో ట్రెండ్ అవుతోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741